సారాంశ్ గత వారంరోజుల్లో జరిగిన ...

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ

fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

5-7-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 154 పేజీలు: 12 వెల: 6.50


చర్చలూ ఆగలేదు.. యుద్ధమూ ఆపలేదు 9లో

సిఎం కావాలనే కోరిక అలాగే ఉంది: డికె

## ఆగస్టు నుంచి కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు

పేదలకు ఇళ్ల స్థలాలపై రెవెన్యూ, మునిసిపల్, హౌసింగ్ మంత్రులతో సబ్ కమిటీ

2027 డిసెంబర్‌కు రీ సర్వే 2.0

ప్రొటోకాల్ విధుల నుంచి రెవెన్యూ సిబ్బందికి మినహాయింపు

రెవెన్యూ శాఖ రివ్యూలో సిఎం చంద్రబాబు



**విజయవాడ,జూలై4,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ప్రజల సమస్యల పరిష్కారం ప్రధాన లక్ష్యంగా రెవెన్యూ శాఖ అనునిత్యం పనిచేయాలి, శాఖ పరిధిలో తెచ్చే ప్రతి కార్య క్రమం కూడా ఆ దిశగానే ఉండాలని సిఎం చంద్రబాబు నాయడు అన్నారు. రెవెన్యూ శాఖ లో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపితే ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుందని గత ప్రభుత్వం కారణంగా తలెత్తిన సమస్యలను వేగంగా పరిష్కరించి ప్రజలకు సాంత్వన చేకూర్చాలని సిఎం అన్నారు. ఈ విషయంలో గ్రామ స్థాయి ఉద్యోగి నుంచి రాష్ట్ర స్థాయి అధికారి వరకు సాంకేతికతను ఉపయోగించుకుని క్షేత్ర స్థాయిలో ఫలితాలు వచ్చేలా చూడాలని సిఎం సూచించారు. శుక్ర వారం సచివాయంలో రెవెన్యూ శాఖపై సిఎం చంద్రబాబు నాయుడు రెండు గంటల పాటు సమీక్ష చేశారు. భూ సమస్యలు, ప్రజల అర్జీలు, రెవెన్యూ శాఖలో సేవలు సులభతరం చేసేందుకు తీసుకుంటున్న చర్యలతో పాటు వివిధ అంశాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ"అక్టోబర్ నాటికి ప్రతి ఒక్కరికీ శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు అందించాలి. ప్రభుత్వం వచ్చిన తరువాత 43.89 లక్షల మందికి కుల ధ్రువీకరణ ప్రతాల అందేజేశారు. మిగిలిన వారికి కూడా వీటిని అందించాలి. ఒకసారి ధృవీకరణ పత్రం పొందితే, వారి కుటుంబ సభ్యులకు ఆటోమేటిక్ గా ఆ డాటా ఆధారంగా కుల ధృవీకరణ పత్రం వచ్చేలా చూడాలి. ఎస్సీలకు స్మశాన వాటికల స్థలాల కేటాయింపు ప్రక్రియను పూర్తి చేయాలి. 363 హేబిటేషన్స్ కు స్మశాన వాటికలకు స్థలాలు ఇవ్వాలి. దీనికి భూసేకరణ కోసం రూ. 137 కోట్లు అవసరం. వచ్చే రెండు మూడేళ్లలో పూర్తి స్థాయిలో ఈ కార్యక్రమం పూర్తి చేయాలి అన్నారు.

**జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు:** 'జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం గ్రాంట్స్ కింద ఇచ్చే అంశాన్ని పరిశీలించండి. ఈ విషయంలో సుప్రీం కోర్టు తీర్పు ఉండ డంతో ఎలా ముందుకు వెళ్లాలి అనే అంశంలో న్యాయ పరమైన సలహాలు తీసుకోండి. రాష్ట్రంలో ఇల్లు, ఇంటి స్థలంలేని వాళ్లు ఉండకూడదు. రెండేళ్లలో అందరికీ ఇంటి స్థలం ఇవ్వాలి. అలాగే మరో రెండేళ్లలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి. అంటే వచ్చే 4 ఏళ్లలో ప్రతి ఒక్కరికి ఇల్లు అనే లక్ష్యాన్ని చేరుకోవాలి. ఇళ్ల స్థలాలకు ఈ ఏడాది కాలంలో ఇప్పటి వరకు 99,390 మంది అప్లై చేశారు. దీని కోసం 2,051 ఎకరాలు అవసరం. మ్యానిఫెస్టో చెప్పినట్లు పట్టణాల్లో 2 సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్ల కోసం భూ సేకరణ సేకరణ చేసి ఇద్దాం. అర్బన్ లో టిడ్కో ఇళ్లు ఇస్తాం, రూరల్‌లో మూడు సెంట్లతో స్థలాలు ఇద్దాం. దీనిపై క్యాబినెట్ రెవెన్యూ, హౌసింగ్, మునిసి పల్ మంత్రులతో క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేద్దాం' అని సిఎం అన్నారు. రెవెన్యూ శాఖలో ప్రజల అర్జీపై అధికారులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ వచ్చిన తరువాత నిర్వహించిన 17600 రెవెన్యూ సదస్సుల్లో 1.85 లక్షల దరఖాస్తులు ప్రజల నుంచి వస్తే వీటిలో 1,85,049 పరిష్కారం అయ్యాయి. ఇంకా 668 మాత్ర మే పెండింగ్‌లో ఉన్నాయి. అలాగే ఏడాదిలో రెవెన్యూ శాఖలకు సంబంధించి 4,50,603 గ్రీవియన్స్ వచ్చాయి. వీటిలో 3,99,645 పరిష్కారం చూపాం. ఆటో మ్యూటేషన్స్‌లో 1.93 లక్షలు ధరఖాస్తులు వస్తే వాటిలో 1.77 లక్షలు పరిష్కరించాం. ప్రజల అర్జీల పరిష్కారం విషయంలో ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహి స్తున్నాం. అధి కారుల స్థాయిలో పరిష్కరించలేని సమస్యలు, న్యాయ పరమైన చిక్కులు ఉన్న సందర్భాల్లో ప్రజలకు వాటిపై వాస్తవాలు వివరిస్తున్నాం. గత ప్రభుత్వ అక్రమాలకు వేదికగా చేసుకున్న భూముల ఫ్రీ హోల్డ్ వ్యవహారంపై జీవోఎం 10 రకాల సూచనలు చేసింది. దీనిపై ఈ నెల 9వ తేదీన మరో మారు మంత్రుల సబ్ కమిటీ సమావేశం ఉంది అని అధికారులు వివరించారు. >>2



శుక్రవారం మార్కాపురంలో డి.సిఎం పవన్‌ను సన్మానిస్తున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తదితరులు

## ఎన్డీయేలో భాగస్వామ్యం రాష్ట్రానికి వరం

ప్రకాశం జిల్లాలో అతిపెద్ద మంచినీటి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన డి.సిఎం పవన్

తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు

**ఒంగోలు-ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలకు తాగు నీరు కూడా ఇవ్వని వైసీపీ మాత్రం '2029లో మళ్లీ అధికారంలోకి వస్తాం, గొంతులు కోస్తాం, కుత్తుకలు కోస్తాం' అంటూ ఇష్టానుసారం మాట్లాడు తున్నారన్నారని అసలు వాళ్ళు మళ్లీ అధికారంలోకి వస్తే కదా.. మేం రానిస్తే కదా... అంటూ డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యానించారు. వైసీసీ పాలకులు నిజంగా అద్భుతంగా పాలన అందిస్తే వైసీపీ 2024 సార్వత్రిక ఎన్నికల్లో 11 సీట్లకే పరిమితమై ఉండేది కాదని చెప్పారు. అధికారం >>2

## పెద్దిరెడ్డి భూ ఆక్రమణలపై తాజాగా విచారణ



దేవాదాయ అధికారులకు హైకోర్టు ఆదేశం

**విజయవాడ,జూలై4,ప్రభాతవార్తప్రతినిధి:** బుగ్గ మఠానికి చెందిన 3.88 ఎకరాల భూమిని ఆక్ర మించిన వ్యవహారంలో మాజీ మంత్రి, వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పై తాజాగా విచారణ జరపాలని దేవాదాయశాఖ అధికారులను హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది. బుగ్గమఠానికి చెందిన 3.88 ఎకరా భూమిని ఖాళీ చేయాలని, అందులో నిర్మాణాలను తొలగిం చాలంటూ మఠం ఈవో/అసిస్టెంట్ కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వులపై అభ్యంతరం ఉంటే దేవా దాయ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించాలని ఇటీవల హైకోర్టు సింగిల్ జడ్జి గతంలో ఉత్తర్వులిచ్చారు. ఈ ఉత్తర్వులను సవాలుచేస్తూ పెద్దిరెడ్డి ధర్మా సనం ముందు అప్పీల్ వేశారు. ఆయన తరఫున సీనియర్ న్యాయవాది సీవీ మోహన్‌రెడ్డి వాద నలు వినిపించారు. తమ వాదనలు వినకుండా, కోరిన దస్త్రాలు ఇవ్వకుండా మఠం ఈవో ఉత్తర్వులిచ్చారన్నారు. వాటిని రద్దు చేయాలని కోరారు. రాష్ట్రప్రభుత్వం, మఠం తరఫున ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మఠం భూములను ఆక్రమించారన్నారు. 3.88 ఎకరాల విషయంలో ఆయన వద్ద ఎలాంటి దస్త్రాలు లేవన్నారు. మఠం వద్ద ఉన్న దస్త్రాలను మీరే ఇవ్వండి అంటూ వ్యవహారాన్ని సంక్లిష్టం చేస్తున్నారన్నారు. అధికారులపై నిరాధార ఆరోపణలు చేస్తున్నా రన్నారు. దస్త్రాలు ఇచ్చేందుకు అభ్యంతరం లేదన్నారు. తిరుపతి పట్టణం, ఎంఆర్ పల్లి పరిధి సర్వే నంబరు 261/1లో 1.50 ఎకరాలు, 261/2లో 2.38 ఎకరాల(మొత్తం 3.88)కు సం బంధించిన దస్త్రాలను వారం రోజుల్లో పెద్దిరెడ్డికి ఇవ్వాలని, తర్వాత వివరణ తీసుకోని మొత్తం నాలుగు వారాల్లో విచారణ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేసింది.

అందుకు ముందు విచారణ జరిపిన మఠం ఈవో/అసిస్టెంట్ కమిషనర్‌తో కాకుండా మరో అధికారితో విచారణ జరిపించాలని పెద్దిరెడ్డి తరఫు సీనియర్ న్యాయవాది అభ్యర్థిస్తున్న నేప థ్యంలో మరో అధికారితో విచారణ జరిపించాలని ఆదేశించింది. 3.88 ఎకరాలను ఖాళీచేయా లంటూ మఠం ఈవో ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసింది. తాజాగా విచారణ జరిపాక ప్రతికూల ప్రభావం చూపేలా ఉత్తర్వులుంటే వాటిపై పెద్దిరెడ్డి అప్పీల్ వేసుకోవడానికి >>2



విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

## కలుషితాహారంతో విద్యార్థులకు అస్వస్థత

పాఠశాలలో 265 మంది విద్యార్థులు

ప్రభుత్వాసుపత్రిలో చికిత్స

**గోరంట్ల (సోమందేపల్లి), జులై 4 ప్రభాతవార్త:** సోమందేపల్లి మండలంలోని పాపిరెడ్డిపల్లి గ్రామం వద్ద వున్న కెజిబివి పాఠశాలలో కలుషిత ఆహారం తిని విద్యార్థులు అస్వస్థ తకు గురయ్యారు. కెజిబివి పాఠశాలలో 265 మంది విద్యార్థులు చదువుతున్నారు. గురువారం మధ్యాహ్నం విద్యార్థులు భోజనం చేసిన తర్వాత ఐరన్ టాబ్లెట్లు వేసుకున్నారని, సాయంత్రం పలువురు విద్యార్థులు వాంతులు చేసుకోవడంతో అస్వస్థతకు గురయ్యారని మరికొందరు విద్యార్థులు జ్వరంతో బాధపడుతూ ఉండడంతో పరిస్థితి గమనించిన >>2

## 10న పండుగలా మెగా పిటిఎం

**విజయవాడ.జూలై4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 10వతేదీన ప్రభుత్వ పాఠ శాలలు, జూనియర్ కళాశాలల్లో నిర్వహించే మెగా పిటిఎం కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో పాఠశాల విద్య, సమగ్ర శిక్ష, ఉన్నత విద్యాశాఖల ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యా యులందరినీ మెగా పిటిఎంలో భాగస్వాములను చేయాలని అన్నారు. ప్రతి విద్యార్థికి పర్యావ రణంపై అవగాహన కల్పిస్తూ పాఠశాలల్లో ఎకో క్లబ్‌లను ఏర్పాటు చేసి, మొక్కల పెంపకంపై విద్యార్థులను చైతన్యపర్చి, పరిరక్షించేలా ప్రతి విద్యార్థికి గ్రీన్ పాస్ పోర్టు అందించాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని హైస్కూళ్లలో ఇంటర్నెట్, కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి. రాష్ట్రానికి మంజూరైన 125 ఆటిజం సెంటర్ల ఏర్పాటు, భవిత సెంటర్ల మరమ్మతులకు చర్యలు తీసుకోండి. అగస్త్య ఫౌండేషన్ భాగస్వామ్యంతో రాష్ట్రవ్యాప్తంగా నిర్మించిన 5 అధునాతన రీజనల్ సైన్స్ సెంట ర్లను విద్యార్థులకు ఉపకరించేలా హబ్ అండ్ స్పోక్ మోడల్ లో నిర్వహించండి. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు కెరీర్ కౌన్సిలింగ్, ఒకేషనల్ విద్య, వ్యక్తిగత భద్రతపై శిక్షణా కార్యక్రమాల నిర్వహణకు చర్యలు చేపట్టండి.

**విద్యాప్రమాణాల మెరుగుదలకు కృషిచేయండి:** గిరిజన ప్రాంతాల్లోని మారుమూల స్కూళ్లకు మొబైల్ నెట్ వర్క్ ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. గిరి జన ప్రాంతాల్లోని విద్యార్థులు స్కూళ్లకు చేరుకునే క్రమంలో ఎదురవుతున్న ఇబ్బందులను అధ్య యనం చేసి, అవసరమైన చోట నూతన భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి. ప్రభుత్వ పాఠశాలల్లో 1నుంచి 10వతరగతి వరకు అడ్మిషన్ల పురోగతిపై మంత్రి సమీక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగు దలకు కేంద్రం విడుదల చేసిన పరాక్ రాష్టీయ సర్వేక్షన్ -2024 (నాస్) లోని అంశాలను పరిశీ లించి, రాష్ట్రంలో విద్యాప్రమాణాల మెరుగుదలకు నిర్మాణాత్మక చర్యలు చేపట్టండి. వైసిపికి చెందిన వారు 32 కేసులు వేసినప్పటికీ వాటన్నింటినీ అధిగమించి విజయవంతంగా మెగా డిఎస్సీని నిర్వహించిన తీరుపై మంత్రి సమీక్షించారు. ఆగస్టునాటికి ఎంపికైన టీచర్లకు నియామక ఉత్తర్వులు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశిం చారు. హైస్కూలు ప్లస్ స్కూళ్లలో అధ్యాపకుల నియామకంపై చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ సూచించారు.

డిగ్రీ విద్యార్థుల సబ్జెక్టుల ఎంపికకు సంబంధించి ఉన్నత విద్యామండలి ప్రతిపాదనలు, దేశంలోని ప్రముఖ ప్రభుత్వ, ప్రైవేటు విశ్వవిద్యాలయాల క్రెడిట్ ఫ్రేమ్ వర్క్ ను సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం విద్యార్థులపై భారం తగ్గేవిధంగా యుజిసి నిబంధనలకు అనుగుణంగా ఉండాలని సూచించారు. డిగ్రీ అడ్మిషన్లపై మంత్రి సమీక్షిస్తూ విద్యార్థులతోపాటు కళాశాలలకు కూడా ఆన్ లైన్, ఆఫ్ లైన్ దరఖాస్తులకు అవకాశం కల్పించాలని సూచించారు. కళాశాలలు భర్తీచేసే సందర్భంలో విద్యార్థుల అంగీకారాన్ని ఆధార్ అథెం టికేషన్‌తో అనుసంధానించాలని సూచిం >>2



శుక్రవారం ఉన్నత, పాఠశాల విద్య ఉన్నతాధికారులతో సమీక్షిస్తున్న మంత్రి లోకేష్

డిగ్రీ విద్యార్థులపై భారం తగ్గేలా సబ్జెక్టుల ఎంపిక

కొత్త వర్సిటీల ఏర్పాటుకు చర్యలు


గిరిజన ప్రాంతాల్లో స్కూలు భవనాలు: మంత్రి లోకేష్



## తొక్కిసలాట ఘటనపై నేడే నివేదిక

క్యూలైన్ల క్రమబద్ధీకరణపై సూచనలు

**తిరుపతి,జూలై 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో ఈ ఏడాది జనవరిలో తిరుమలేశుని దర్శనాల టోకెన్లకోసం జరిగిన తొక్కిసలాట ఘటనపై న్యాయ విచారణ కమిషన్ ఛైర్మన్,విశ్రాంత న్యాయమూర్తి జస్టీస్ సత్య నారాయణమూర్తి నివేదించనున్న 200పేజీల రిపోర్టు కీలకంగా మార నుంది. ఈ రిపోర్టులో జనవరి 8వతేదీ తిరుపతిలోని పలు చోట్ల భారీగా భక్తులు చేరుకున్నా క్యూలైన్ల నిర్వహణ, భక్తుల రద్దీ నియం త్రణ, సౌకర్యాలు లేమి, భద్రత వైఫల్యాలు, అదికారుల నిర్లక్ష్యం వంటి కీలక అంశాలను పొందుపరిచినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో గత నాలుగునెలలుగా క్షేత్రస్థాయిలో పర్యటించి, పలువురు బాధితులైన సాక్షులను, విదుల్లో నిమగ్నమైన కీలక అధికారులను పిలిపించుకుని సమాచారం రాబట్టారు. ఈ మొత్తం సాక్ష్యాలను నిదేదిక రూపంలో, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన అంశాలు, రద్దీ నియంత్రణ పై సూచనలు చేయడం ఉందనేది సమాచారం. జనవరి 10నుండి 19వరకు తిరుమల ఆలయంలో పవిత్రమైన వైకుంఠ ద్వారదర్శనాలకు రమ్మని పిలవడం, తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో టోకెన్ల జారీకి ముందు తగిన జాగ్రత్తలు, ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించలేకపోవ డమే తొక్కిసలాటకు కారణమని పలువురు బాధితులు ఇచ్చిన సమా చారం. ఆధారాలను జస్టీస్ సత్యనారాయణమూర్తి నమోదు చేశారు. అంతేగాక ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం కారణమని పేర్కొన్నట్లు విశ్వసనీయ సమాచారం. టిటిడి, పోలీసు ,రెవన్యూ జిల్లా యంత్రాం గం అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ ఘటన జరిగిందని, ఆరుగురు మృతిచెందారని బాధితకుటుంబాలకు చెందిన >>2

# పట్టాదారు పాస్ పుస్తకాలు

>> జీవోఎం ఇచ్చిన 10 సూచనల్లో 8 సూచనలకు సిఎం కూడా అంగీకారం తెలిపారు. దీనిపై మంత్రుల కమిటీలో మరింత చర్చించి ప్రభుత్వం ముందుకు వెళ్లనుంది. అక్టోబర్ నాటికి ఫ్రీ హోల్డ్ అంశానికి పూర్తి పరిష్కారం చూపాలని, అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సిఎం అధికారులకు స్పష్టం చేశారు.

**సర్వే రాళ్లపై బొమ్మల తొలగింపు పూర్తి :** ముఖ్యమంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జగన్ సర్వే రాళ్లపై తన బొమ్మలు ముద్రించుకున్నాడు. వీటికి సంబంధించి 77.9 లక్షల సర్వే రాళ్లపై పేర్లు, బొమ్మల తొలగింపు పూర్తి చేశారు. అలాగే సర్వే పూర్తయిన భూ యజమానులకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను ఆగస్టు నాటికి అందచేయండి. ముద్రణ పూర్తి చేసి 21.86 లక్షల మందికి తొలివిడతగా పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వండి. ప్రతి పట్టా దారు పాసు పుస్తకంపై క్యూఆర్ కోడ్ తో పాటు ఆధార్ కార్డు ఆధారంగా ప్రతి భూ యజమాని తమ భూమి వివరాలు వ్యక్తి గతంగా తెలుసుకునే వెసులుబాటు కల్పించాలి. ఆధార్ కార్డు తో సమగ్ర భూ వివరాలు రావాలి. తమ భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో తెలియాలి. అదే విధంగా ప్రభుత్వం తెచ్చిన కొత్త జీవోలు, పాలసీలకు అనుసరించి....అన్ని ఉత్తర్వులతో కలిపి కొత్త రెవెన్యూ మాన్యువల్ ఆగస్టు నాటికి తేవాలి. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ధరఖాస్తుల పరిష్కారంపై ప్రైవేటు టీంతో ఆడిటింగ్ చేయాలి. అప్పుడు సమస్యల పరిష్కారం పై ఒక అంచనా వస్తుంది. అలాగే ప్రజలు అనధికారికంగా ఉంటున్న అభ్యంతరం లేని ప్రాంతాల్లో రెగ్యులరైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలి. ప్రతి నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలి. డిసెంబర్ లోపు ఈ తరహా అన్ని ధరఖాస్తులు పరిశీలించి రెగ్యులరైజేషన్ పూర్తి చేయాలి. వాట్సాప్ గవర్నెన్స్ లో 56 సర్వీసులు ఉన్నాయి. వాడుకలో లేని సర్వీసులను తొలగించాలి. మన మిత్రలో 9 లక్షల మంది సర్వీసులు కోసం రిక్వెస్టులు పెట్టారు. అయితే సర్వీసులు పొందిన వారు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారా లేదా అనేది కూడా చూడాలని అన్నారు. రెవెన్యూ అధికారులపై తీవ్రమైన పని ఒత్తిడి ఉంటుందని..దీని కారణంగా కూడా సేవల విషయంలో పూర్తి స్థాయి ఫలితాలు రావడం లేదని అధికారులు తెలిపారు. జిల్లాలకు, తమ ప్రాంతానికి ఏ మంత్రి వచ్చినా, మరే అధికారి వచ్చినా ప్రోటోకాల్ విధులు తాసీల్దార్లు, ఇతర రెవెన్యూ అధికారులు చూస్తున్నారని.. దీని కారణంగా వారి అసలు పని మరుగున పడుతుందని సిఎం దృష్టికి తెచ్చారు. దీనిపై సిఎం మాట్లాడుతూ రెవెన్యూ అధికారులకు ప్రోటోకాల్ డ్యూటీల నుంచి మినహాయింపు ఇవ్వాలని చెప్పారు. జిల్లాల్లో కూడా జిఎడి తరుపున ప్రోటోకాల్ నిర్వహణ బాధ్యతలు చేపట్టాలని అన్నారు. దీని కోసం జిల్లా స్థాయిలో అవసరమైన విధంగా ప్రోటోకాల్ విభాగాన్ని ఏర్పాటు చేసుకోవాలని సిఎం సూచించారు.

**భూ వివరాలు కనిపించేలా పోర్టల్:** రెవెన్యూ శాఖ తీసుకువస్తున్న కొత్త పోర్టల్ గురించి రివ్యూ లో అధికారులు సిఎంకు వివరించారు. రాష్ట్ర పరిధిలో ఏరకమైన ల్యాండ్ ను అయినా ఆ పోర్టల్ ద్వారా ఫిజికల్ గా చూడవచ్చు. పోర్టల్ లో సదరు ల్యాండ్ ను మార్క్ చేయగానే ఆ ల్యాండ్ యజమాని నుంచి సమస్త వివరాలు అక్కడ కనిపిస్తాయి. హద్దులతో సహా ఆ ల్యాండ్ వివరాలు తెలుసుకోవచ్చు.

ఆ ప్రాంతంలో ఉన్న అడవులు, ప్రభుత్వ భూములు, రోడ్లు, నీటి ప్రాంతాలు, చెరువులు, ఆక్రమణల్లో ఉన్న స్థలాలు, వివాదాల్లో ఉన్న స్థలాల వివరాలు కూడా స్క్రీన్ మీద కనిపిస్తాయి. ఎవరైనా భూమి అమ్మాలన్నా కొనాలన్నా కూడా పక్కాగా ల్యాండ్ ఎవరి పేరుతో ఉందో చూడా చూడవచ్చు అని అధికారులు సూచించారు. ఇతర శాఖలతో కూడా సమన్వయం చేసుకుని ఈ పోర్టల్ ను సమగ్రంగా తీసుకురావాలని సిఎం సూచించారు. దీనికి ఆలోచించి మంచి పేరు పెట్టాలని అధికారులకు సిఎం సూచించారు. గతంతో పోల్చుకుంటే రెవెన్యూ శాఖ పనితీరు కొంత గాడిన పడిందని సిఎం పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో, పూర్తి స్థాయి సంతృప్తి సాధించడంలో మరింత ఎఫెక్టివ్‌గా పనిచేయాలని సూచించారు. సమీక్షలో మంత్రి అనగాని సత్య ప్రసాద్, సిసిఎల్ జి. జయలక్ష్మితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కుమారులు అకీరానందన్, మార్క్ శంకర్‌తో పవన్ కల్యాణ్



**విజయవాడ, జులై 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తన కుమారులతో ఉన్న ఫోటో వైరల్‌గా మారింది. పెద్దకుమారుడు అకీరా నందన్ చిన్న కుమారుడు మార్క్‌శంకర్‌లతో కలిసి శుక్రవారం ఆయన మంగళగిరిలోని తన నివాసానికి చేరుకున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోను అభిమానులు షేర్ చేస్తున్నారు. తండ్రీ తనయులు అనే క్యా ప్షన్‌తో ఫ్యాన్స్ దీన్ని పంచుకుంటున్నారు. మంగళగిరి చేరుకున్న పవన్ అధికారులతో పార్టీ ప్రతినిధులతో కలిసి ముఖ్యమైన విషయాలపై చర్చించారు.

# ఎన్డీయేలో భాగస్వామ్యం రాష్ట్రానికి వరం

>> లేనప్పుడే వైసీపీ గూండాగిరి, రౌడీయిజాన్ని ఎదుర్కొని పోరాటం చేసిన వాళ్లమని. ఇప్పుడు వైసీపీ నాయకుల తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదన్నారు. కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు ప్రభుత్వం కాదు తప్పులు చేసే వారిని శిక్షించే ప్రభుత్వం అని డిప్యూటీ సిఎం స్పష్టం చేశారు.

శుక్రవారం మార్కాపురం నియోజకవర్గం నరసింహాపురంలో జల్ జీవన్ మిషన్ కింద రూ.1290 కోట్లతో చేపట్టిన అమృతధార తాగు నీటి పథకానికి డిప్యూటీ సిఎం శంకుస్థాపన చేశారు. ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతానికి తాగు నీరు అందించే ప్రాజెక్టు ఇది. 1290 కోట్ల రూపాయలతో 18 మండలాలకు 500 నాలపై గ్రామాలకు త్రాగునీరు అందించే త్రాగునీటి పథకానికి సభాస్థలి పైన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి సభలో ఆయన మాట్లాడారు. ముందు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి అంజలి ఘటించారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా అంటే గుర్తుకొచ్చేది ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా ఉద్యమంలో పాల్గొని కాల్చుకోండి అని ధైర్యంగా గుండెలు చూపించిన ధీశాలి, ధైర్యం లేని సమాజంలో ధైర్యాన్ని నింపారన్నారు. అలాంటి మహానుభావులు పుట్టిన నేలఇది. ఇలాంటి నేల చాలా నిర్లక్ష్యానికి గురయిందని ఇక్కడ యువతలో ఆవేదన ఉంది. దశాబ్దాలుగా వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కాలేదని, చుక్క తాగునీరు లేక ఊళ్లకు ఊళ్లు ఖాళీ అయిపోయాయని, ఉపాధి కోసం లక్షలాది మంది వలసలు వెళ్లిపోవల్సి వస్తుందని యువత ఆవేదన చెందుతున్నారు. మీ ఆవేదన అర్థం చేసుకున్నాం కనుకే ప్రకాశం జిల్లాలో స్వాతంత్రం వచ్చిన తరువాత అతి భారీ మంచినీటి ప్రాజెక్టు రూ. 1290 కోట్లతో జల్ జీవన్ పనులు ప్రారంభిస్తున్నామని. ఇది కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. పశు సంపదకు కూడా నీరు లేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. వాటికి కూడా పంచాయతీరాజ్ శాఖ ద్వారా గ్రామాల్లో నీటి తొట్టెలు నిర్మించే కార్యక్రమం చేపట్టామని తెలిపారు.

**వైకాపా దెబ్బకు నిలిచిపోయిన జల్‌జీవన్ మిషన్:** జల్ జీవన్ మిషన్ పథకం గౌరవ ప్రధా నరేంద్ర మోడీ కలల ప్రాజెక్ట్. దేశంలో ప్రతి ఒక్కరి గొంతు తడపాలన్నదే ఆయన ఆకాంక్ష అన్నారు. ఈ పథకం కింద గత ప్రభుత్వానికి 2019 24 మధ్య రూ. 26 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తే... కేవలం రూ. 4 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. కనీసం మ్యాచింగ్ గ్రాంట్ కూడా ఇవ్వలేదు. ఖర్చు చేసిన సొమ్ముతో ఏ ఒక్కరి దాహం తీర్చలేదు. కేవలం పైపులు వేసి చేతులు దులుపుకొన్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జల్ జీవన్ మిషన్ మీద పథకం మీద సమీక్షించినప్పుడు పథకం గడువు తీరిపోతుందని, కేంద్రం కూడా పథకం అమలు తీరుపై అసంతృప్తిగా ఉందని తెలిసిందని, అద్భుతమైన ఈ పథకం ఉపయోగించుకుంటే రాష్ట్రంలో తాగునీటి కొరత లేకుండా చూడవచ్చనే అభిప్రాయంతో జలజీవన్ మిషన్ పథకం గురించి కేంద్ర జలశక్తి మంత్రి శ్రీ సీఆర్ పాటిల్ గారితో పలుమార్లు నేను, ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించామనానరు. . ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసి కూడా విన్నవించామన్నారు. జల్ జీవన్ మిషన్ పథకానికి రాష్ట్రంలో రూ. 84 వేల కోట్లు అవసరం అవుతుందని, పథకం గడువు పెంచాలని విన్నవించామని పేర్కొన్నారు.

**కూటమి ప్రభుత్వం అంటే పిడికిలికి ఉన్న శక్తి:** ఇంట్లో తల్లిదండ్రులు తిట్టుకొని నిద్రలేస్తే పిల్లలు కొట్టుకొని నిద్రలేస్తారు.అంటూ అంటుంటారని, అయితే కూటమిలోని మూడు పార్టీల నాయకులు నిరంతరం సమన్వయంగా పని చేయాల్సి న అవసరం ఉందన్నారు. వైసీపీ మన మధ్య ఎల్లప్పుడు ఏదో ఒక ఘర్షణ నింపాలని చూస్తోందని, చిన్న విషయాలను పెద్దవి చేసి చూడకండన్నారు. పంచాయతీ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిరంతరం ఒకరిని ఒకరు గౌరవించుకోవాలని ఒకరి అభిప్రాయాలకు ఒకరు విలువ ఇవ్వాలన్నారు. మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ నాయకులు తెలుగుదేశం ప్రభుత్వం పై బురద జల్లుతున్నారని కానీ గత పాలకులు పథకాలకు రెండు లక్షల పదివేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని మిగతా 7 లక్షల 60 వేల కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్లాయి? అంటూ ప్రశ్నించారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, డాక్టర్ డోలా బాలవీరాంజనేయస్వామి, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ప్రకాశం జిల్లాకి చెందిన శాసన సభ్యులు,కందుల నారాయణరెడ్డి,బి.ఎన్. విజయ్ కుమార్, దామచర్ల జనార్ధనరావు, ముత్తుమల అశోక్ రెడ్డి, డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి , ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ , మాల వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ డా.పెదపూడి విజయ్ కుమార్, ఏపీ అగ్రి మిషన్ ఛైర్మన్ మారెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, జనసేన పార్టీ జిల్లా ఇంఛార్జ్ షేక్ రియాజ్, మార్కాపురం జనసేన ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణతేజ , జిల్లా ఉన్నతాధికారులు, మార్కాపురం ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

# 140 మీటర్ల వెడల్పుతో ఒఆర్ఆర్

### కేంద్ర ప్రభుత్వం ఆమోదం, అమరావతి అభివృద్ధికి కీలకం

**విజయవాడ,జూలై4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ ప్రణాళికలకు అనుగుణంగానే అమరావతి రూపురేఖలు మారనున్నాయి.నగరాన్ని అత్యంత సుందరంగా,అన్ని ప్రాంతాలనుంచి రహదారులు అనుసంధానం చేయాలన్న ప్రభుత్వం లక్ష్యం నెరవేరనున్నది.అమరావతి ఔటర్ రింగ్ రోడ్డును 140 మీటర్ల వెడల్పుతో చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. గతంలో 70 మీటర్ల వెడల్పుతో 189 కి.మీ. ఓఆర్ఆర్ నిర్మాణానికి అంగీకారం తెలపగా, ఇది సరిపోదంటూ సీఎం చంద్రబాబు నాయుడు కేంద్రంపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తెచ్చారు. దేశంలోనే మోడల్ నగరంగా అమరావతిని నిర్మిస్తుండటం, 50 ఏళ్లలో ఓఆర్ఆర్‌పై పెరుగుతున్న ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకుని ఓఆర్ఆర్ ను 150 మీటర్ల వెడల్పుతో నిర్మించాలని చంద్రబాబు పట్టుబట్టారు. దీనితో కేంద్రం 140 మీటర్ల వెడల్పుకు అంగీకరించింది. మార్చి 5న ఢిల్లీలో జరిగిన సమావేశంలో సీఎం చంద్రబాబు, కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ ఓఆర్ఆర్‌తో పాటు రాష్ట్రంలోని అనేక జాతీయ రహదారుల ప్రాజెక్టులపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వీటిని మినిట్స్ రూపంలో పేర్కొంటూ అధికారికంగా వివరాలను ఇక్కడి అధికారులకు వచ్చాయి.

**భూసేకరణకు రాష్ట్రం రూ.1000 కోట్లు :** ఓఆర్ఆర్‌కు 70 మీటర్ల వెడల్పు చాలంటూ కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ(మోర్త్)



ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ గత డిసెంబరులో నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు అదనంగా 70 మీటర్ల వెడల్పునకు అవసరమయ్యే భూసేకరణ వ్యయంలో రూ.1,000 కోట్లు రాష్ట్రం వెచ్చించేందుకు చంద్రబాబు అంగీకరించారు. చంద్రబాబు, గడ్కరీల నడుమ సమావేశం మార్చిలో జరిగినప్పటికీ, అందులో తీసుకున్న నిర్ణయాల వివరాలు అధికారికంగా విడుదల కాకపోవడంతో కొంత అస్పష్టత నెలకొంది. దీంతో ఇక్కడి ఎన్‌హెచ్ఏఐ అధికారులు, 70 మీటర్ల వెడల్పుతోనే ఓఆర్ఆర్‌కు 5 జిల్లాల్లో భూసే కరణను ఇటీవల ప్రారంభించారు.ఇ క ఇప్పుడు 140 మీటర్ల వెడల్పుతో ప్రాజెక్టు ఖరారు చేస్తూ నిర్ణయం రావడంతో దానికి తదనుగుణంగా చర్యలు చేపట్టనున్నారు.

# ముగిసిన చెవిరెడ్డి పోలీసు కస్టడీ

### మరో కేసు నమోదు చేసే దిశలో సిట్

**విజయవాడ, జులై 4 ప్రభాతవార్త ప్రతినిధి:** చెవిరెడ్డి మూడు రోజుల పోలీసు కస్టడీ ముగిసింది.మూడు రోజుల పాటు రిమాండ్ నుంచి సిట్ కస్టడీకి వెళ్ళి,తిరిగి వచ్చే సమయంలో తీవ్ర అసహనంతో అధికారులపైన సిబ్బంది పడ్డారు.ఈ అంశం కీలకంగా ఆయనపై విధి నిర్వహణకు అడ్డంకి కలిగించారనే అభియోగంపై మరో నమోదు చేసే దిశలో సిట్ ఆలోచిస్తున్నారు. చెవిరెడ్డి సిట్ విచారణలోకి వెళ్ళిన సందర్భంలో సిట్‌లో ఎవరెవరు పని చేస్తున్నారో మీ చరిత్రలేంటో నాకు అన్నీ తెలుసు. మీ అందరి అంతు తేలుస్తా అంటూ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి సిట్ అధికారులను బెదిరించినట్లు సిట్ అధికారుల అభియోగం త్వరలోనే జైలు నుంచి బయటకొస్తా. సిట్ కార్యాలయం ఎదుటే అద్దెకు ఇల్లు తీసుకుంటా. ఇక్కడే ఉండి మీ లెక్కలు చూస్తా అంటూ హెచ్చరించినట్లు తెలిసింది. దర్యాప్తు బృందాలు మూడు రోజుల్లో 200 కు పైగా ప్రశ్నలు అడగ్గా ఆయన ఏ ఒక్కదానికీ సరైన సమాధానమివ్వలేదు. పైగా దర్యాప్తు అధికారులను బెదిరించి హెచ్చరించినట్లుగా సమాచారం. విచారణకు సహకరించకుండా పెద్దపెద్దగా కేకలు వేసినట్లు దర్యాప్తు అధికారులను శాపనార్థాలు పెట్టినట్లు తెలిసింది.

ఆయన దురుసు ప్రవర్తనంతా సీసీ కెమెరాల్లో రికార్డైంది.ఈ ఫుటేజ్‌ను న్యాయస్థానానికి సమర్పించనున్నారు. సిట్‌అధికారులు ఎంతఒపిగ్గా ప్రశ్నించినా మీరడిగిన దానికి నేను సమాధానం చెప్పను నేను చెప్పేదే మీరు రాసుకోండి అంటూ చెవిరెడ్డి రంకెలు వేశారు.



శుక్రవారం అమరవీరుడు అల్లూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిఎం చంద్రబాబు

## మహనీయుల సేవలను స్మరించుకుందాం: సిఎం చంద్రబాబు

### అల్లూరి, పింగళి, వివేకానంద, మాజీ సిఎం రోశయ్యకు సిఎం నివాళి

**విజయవాడ,జూలై4,ప్రభాతవార్తప్రతినిధి:** మన్యం ప్రజల మాన,ప్రాణ రక్షణ కోసం తెల్లదొరలను ఎదిరించి తన ప్రాణాలనే అర్పించిన త్యాగ మూర్తి, భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని విప్లవం వైపు నడిపించే స్ఫూర్తిని అందించిన తెలుగు వీరుడు అల్లూరి సీతారామరాజు అని ఏపీ సీఎం చంద్రబాబు కొనియాడారు. ఆయన జయంతి సందర్భంగా ఆ వీరుని దేశభక్తిని,ప్రజా పోరాటాన్ని స్మరించుకుందామని చెప్పారు.ఆయన చిత్రపటానికి సీఎం చంద్రబాబు నాయుడు నివాళులర్పించారు. మన్యం ప్రజల మాన,ప్రాణ రక్షణ కోసం తెల్లదొరలను ఎదిరించి తన ప్రాణాలనే అర్పించిన త్యాగమూర్తి అని కొని యాడారు. ఆయన 125వ జయంతి సం దర్భంగా ఆ వీరుని దేశభక్తిని,ప్రజా పోరాటాన్ని స్మరించుకుందామని చెప్పారు.జీవితంలో ప్రతి నిముషాన్ని సద్వినియోగం చేసుకుంటే ఏదైనా సాధించగలమని వివేకానంద చరిత్ర చెబుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కేవలం తన మూడు పదుల జీవితకాలం లోనే భారతీయ సంస్కృతిని,ఆధ్యాత్మిక విశిష్టతను ప్రపం చవ్యాప్తం చేయడంతో పాటు యువతను కార్యశూరులుగా తయారుచేసే స్ఫూర్తిదాయక భోధనలను అందించిన స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా ఆయన స్మృతికి నివాళులర్పిస్తున్నట్లు చెప్పారు. దేశ ఆత్మ గౌరవ ప్రతీక అయిన జాతీయ పతాకాన్ని రూపొందించిన ర పింగళి వెంకయ్య వర్థంతి సందర్భంగా ఆ మహానుభావుని నిస్వార్థ దేశసేవను స్మరించుకుందామని పిలుపునిచ్చారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత కొణిజేటి రోశయ్యకు చంద్రబాబు నివాళిని అర్పించారు.రాజకీయ చతురత తెలిసిన రాజకీయనేత కె.రోశయ్య అని చంద్రబాబు శ్లాఘించారు. విలువలకు లోబడి రోశయ్య పని చేసారన్నారు.ఆయన తమిళనాడు గవర్నర్‌గాను రాణించారని ప్రశంసించారు.

# 10న పండుగలా మెగా పిటిఎం

>> చారు. నిర్ణీత కటాఫ్ తేదీ తర్వాత ప్రతిభ ఆధారంగా కన్వీనర్ కోటా సీట్లు కేటాయించాలని అన్నారు. 202425 సంవత్సరానికి సంబంధించి ఫీజు రీఎంబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు.

**ఆర్‌జెయుకెటిల్లో కంప్యూటర్ ల్యాబ్‌లకు చర్యలు:** రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలను ఒకే గొడుగు కిందకు తెచ్చే యూనిఫైడ్ యాక్ట్, ప్రైవేట్ యూనివర్సిటీల్లో జాయింట్ సర్టిఫికేషన్ విధివిధానాలపై చర్చించారు. నిర్ణీత క్యాలెండర్ ప్రకారం అన్ని సెట్ లను పూర్తిచేసి, సకాలంలో అడ్మిషన్లు పూర్తిచేయాలని అన్నారు. ఆర్ జెయు కెటిల్లో అధునాతన కంప్యూటర్ ల్యాబ్ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో నూతన యూనివర్సిటీల పురోగతిపై మంత్రి సమీక్షించారు. రాష్ట్రంలో వర్సిటీల ఏర్పాటుకు ముందుకువచ్చిన యాజమాన్యాలతో మాట్లాడాలని, యూనివర్సిటీల ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, ఉన్నత విద్యాశాఖ డైరక్టర్ నారాయణ్ భరత్ గుప్త, పాఠశాల విద్య కమిషనర్ విజయరామరాజు, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ మధుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డి భూ ఆక్రమణలపై తాజాగా విచారణ

>> వెసులుబాటు ఇచ్చింది. ఆ ఉత్తర్వుల ఆధారంగా మూడు వారాలపాటు చర్యలు తీసుకోవద్దని అధికారులను ఆదేశించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఈమేరకు ఉత్తర్వులిచ్చింది.

## తొక్కిసలాట ఘటనపై నేడే నివేదిక

>> ప్రత్యక్షసాక్షులు కమిషన్‌కు తమ వాంగ్మూలం ఇచ్చారు. 50మందివరకు తీవ్ర క్షతగాత్రులవడం విదితమే. జడ్జి విచారణ చేయడంతో బాధితులు దీనివెనుక అధికారుల నిర్లక్ష్యమే కారణమని తేల్చారు. అక్కడ పోలీసులు సరిగా పట్టించుకుని భద్రత కల్పించలేకపోవడంతో విశాఖకు చెందిన శాంతి మృతి చెందిందని వెంకటేశ్ ఇప్పటికే కమిషన్ దృష్టికి తీసుకువెళ్ళారు. పాలకొల్లుకు చెందిన ధనకుమార్ అనే ప్రత్యక్షసాక్షి తిరుపతి ఘటనపై కొన్ని విషయాలు వెల్లడించారు. పూర్తిగా పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా తొక్కిసలాట కారణమన్నారు. భారీగా వచ్చిన భక్తులకు భద్రత కల్పించలేకపోవడం ఏమిటనే అంశంపై కమిషన్ ఇప్పుడు నివేదిక ఇవ్వనుంది. ఈ నివేదిక ఆధారంగా ఆ రోజు విధుల్లో ఉన్న కొందరు సిఐలు, ఎస్ఐలపై చర్యలు తీసుకునే అవకాశం ఉందనేది సంచలనంగా మారింది. భక్తుల భద్రతలో, రద్దీని నియంత్రించడంలో టిటిడి అధికారులు, బందోబస్తుకు వచ్చిన పోలీసులు, రెవెన్యూ విభాగం కూడా పూర్తిగా విఫలమైందనేది ప్రధాన ఆరోపణ.



శుక్రవారం ట్రినిడాడ్-టొబాగో గౌరవ పురస్కారం అందుకుంటున్న ప్రధాని మోడీ

## ప్రధానిమోడీకి ట్రినిడాడ్ టొబాగో అత్యున్నత పురస్కారం

**పోర్టాఫ్ స్పెయిన్, జులై 4:** ఐదుదేశాలపర్యటనలోభాగంగా ట్రినిడాడ్ టుబాగో దేశ పర్యటనలో ఉన్న ప్రధానిమోడీకి ఆదేశ అత్యున్నత పురస్కారంతో గౌరవించింది. ప్రధానిమోడీ కి 'ఆర్డర్ ఆఫ్‌ది రిపబ్లిక్ ఆఫ్‌ట్రినిడాడ్ అండ్ టొబాగో' పురస్కారం లభించింది. కారికోమ్ భాగస్వామి మాత్రమేకాకుండా ట్రినిడాడ్ టొబాగో భారత్‌తో దశాబ్దాల తరబడి సంస్కృతి సాంప్రదాయాలను పంచుకుంటున్నదని, 140 కోట్లమంది భారతీయుల తరపున తనకు ఈ దేశం అత్యున్నత పురస్కారం ఇవ్వడం తనకు లభించిన అరుదైన గౌరవమని ప్రధానిమోడీ అన్నారు. ట్రినిడాడ్‌టొబాగో ప్రధాని కమ్లా పెర్సాద్ బిస్సెసర్, అధ్యక్షుడు కంగాలూల చేతులమీదుగా ఈపురస్కారం అందుకున్నారు. గ్లోబల్ సౌత్ అభ్యున్నతికి ఆదేశాలమధ్య సంబంధాలను మరింతపెంపొందించడంలో భారత ప్రధాని మోడీచేసిన అవిరళ కృషికి నిదర్శనంగా ఈ పురస్కారం ప్రధానంచేస్తున్నట్లు ట్రినిడాడ్‌ప్రధాని కమ్లా పెర్సాద్ పేర్కొన్నారు.

## ట్రినిడాడ్ టొబాగో ప్రధానికి మోడీ స్పెషల్ గిఫ్ట్!

**పోర్ట్‌ఆఫ్‌స్పెయిన్, జులై 4:** భారత ప్రధాని నరేంద్ర మోడీ, కరేబియన్ దేశమైన ట్రినిడాడ్ అండ్ టొబాగోతో మన దేశానికి ఉన్న బలమైన సాంస్కృతిక, ఆధ్యాత్మిక బంధాలను చాటిచెప్పారు. తన పర్యటనలో భాగంగా ఆ దేశ ప్రధాని కమలా ప్రసాద్ బిస్సేస్సర్ కు అయోధ్య రామ మందిర నమూనాను ప్రత్యేక కానుకగా అందజేశారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ట్రినిడాడ్ వెళ్లిన ప్రధాని మోదీ గౌరవార్థం ప్రధాని కమలా ప్రసాద్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మోదీ, అయోధ్య రామాలయ నమూనాతో పాటు పవిత్ర సరయూ నదీ జలాన్ని, ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహాకుంభమేళా తీర్థాన్ని కూడా వారికి బహూకరించారు.

## విద్యార్థులకు అస్వస్థత

>> కెజిబివి ప్రత్యేక అధికారి అనిత వారిని హుటాహుటిన ప్రభుత్వాసుపత్రులకు తీసుకెళ్లి చికిత్సలు చేయించారు. అయితే తిరిగి వచ్చిన విద్యార్థులు రాత్రి మరోసారి వాంతులు చేసుకోవడంతో విషయాన్ని మండల వైద్యాధికారి ఓంకార్‌కు సమాచారం ఇవ్వడంతో ఆయన హుటాహుటిన సిబ్బందితో కలిసి వాంతులు చేసుకొన్న 19మంది, జ్వరంతో బాధపడుతున్న 14 మంది విద్యార్థినిలను పరీక్షించి చికిత్సలు నిర్వహించారు. పరిస్థితి గమనించిన మండల విద్యాధికారి ఆంజనేయులునాయక్ ఉన్నతాధికారులకు సమాచారమిచ్చారు. దీంతో వెంటనే పెనుకొండ ఆర్డీఓ ఆనంద్‌కుమార్ జిల్లా ఉపవైద్యాధికారి మంజువాణిలు అక్కడికి చేరుకుని అస్వస్థతకు గల కారణాలను ప్రత్యేక అధికారి అనితను అడిగి తెలుసుకున్నారు. ఈ విషయం విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియడంతో వారు హుటాహుటిన పాఠశాల వద్దకు చేరుకొని ఆందోళన చెందారు. అయితే లోపల విద్యార్థులకు వైద్య పరీక్షలు జరుగుతున్నాయని లోనికి వెళితే ఇన్ఫెక్షన్ అయ్యే అవకాశం వుందని చెప్పి వారిని అక్కడే వుంచడంతో వారు చాలా సేపు ఆందోళన చెందారు.

**విద్యార్థులను పరామర్శించిన వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ :** విషయం తెలుసుకున్న సత్యసాయి జిల్లా వైసిపి అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గం సమన్వయ కర్త ఉషశ్రీచరణ్ అక్కడకు చేరుకుని విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థినులు నీరసంగా వుండడంతో వైద్యాధికారి ఓంకార్‌ను పిలిచి వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు అందించాలని చెప్పడంతో ఇప్పటికే వైద్య పరీక్షలు చేశామని ఒక గంట తరువాత వారి పరిస్థితి అలాగా వుంటే తప్పక తరలిస్తామని చెప్పారు. అయితే విద్యార్థుల పరిస్థితి చూసిన ఉషశ్రీచరణ్ మాత్రం వెంటనే వారికి మంచి వైద్యం అందించాలని అక్కడే వున్న జిల్లా వైద్యాధికారికి చెప్పారు. ఇదే విషయంపై మాట్లాడుతుండగా అక్కడకు వచ్చిన పెనుకొండ సిఐ రాఘవన్ అందరూ బయటకు వెళ్లాలని, పిల్లలకు ఇబ్బంది లేకుండా దయచేసి సహకరించాలని కోరారు. మంత్రి వస్తున్నారని బయటకు వెళ్లాలని ఉషశ్రీచరణ్‌కు తెలిపారు. వైద్యులు అవసరమైతే విద్యార్థులను తప్పక ఆసుపత్రికి పంపిస్తారని మీరు బయటకు వెళ్లాలని చెప్పడంతో ఆగ్రహం చెందిన ఉషశ్రీచరణ్ మండల వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి పాఠశాల ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. మంత్రి వచ్చేంతవరకు విద్యార్థులను ఆసుపత్రికి పంపమని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పాఠశాలలో రాజకీయాలు అవసరం లేదని ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతసేపైన ఆమె కదలకపోవడంతో ఆసుపత్రికి తరలించడానికి వచ్చిన అంబులెన్స్‌కు దారి వదలకపోవడంతో అక్కడే వున్న కొందరు టిడిపి నాయకులు వైసిపి నాయకులతో వాదోపవాదానికి దిగారు. ఇక్కడ ఆందోళన చేయాల్సిన అవసరం లేదని టిడిపి నాయకులు చెప్పడంతో ఇద్దరి మధ్య మాటల యుద్ధం జరిగింది. దీంతో విషయం చేయి దాటిపోతుందని భావించిన పోలీసులు వెంటనే అక్కడ నుండి ఉషశ్రీచరణ్‌తో పాటు వైసిపి నాయకులను పంపించి వేశారు.

### వారం - వర్జ్యం

తేది : 05-07-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
దశమి సా.6.59
స్వాతి రా.7.50
వర్జ్యం రా.2.06-3.53
దు.తె.5.40-7.20
శుభసమయం:ఉ.7.50-8.30,సా.6.30-7.00
రాహుకాలం - ఉ.9.00-10.30

### వారాఫలం

**మేషం:** బంధువుల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆనందం కలిగిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**వృషభం:** వివాహయత్నాలు ఫలిస్తాయి. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. వస్తు,వస్త్రాలాభాలు.

**మిథునం:** అనుకోని అవకాశాలు లభిస్తాయి.వాటిని సద్వినియోగం చేసుకోండి. పోటీపరీక్షలలో అనుకూలంగా వుండును.

**కర్కాటకం:** అందరిని మాటలతో ఆకట్టుకొని ముందుకు సాగుతారు. పారిశ్రామిక రంగాల వారికి విజయ వంతమైన కాలం.

**సింహం:** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఉద్యోగులు ఆశ్చర్యకరంగా ఇంక్రిమెంట్లు పొందుతారు.

**కన్య :** సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**తుల :** ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. శత్రువులను సైతం మిత్రులుగా మార్చుకుంటారు.

**వృశ్చికం:** సంగీత సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ఇంటా బయటా ప్రోత్సాహం లభిస్తుంది.

**ధనుస్సు:** క్రయ విక్రయాలలో ప్రోత్సాహం పొందుతారు. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**మకరం:** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం:** జీవిత భాగస్వామి నుండి ఆస్తి లాభం పొందుతారు. ఉద్యోగులకు బాధ్యతలు పెరిగిన సమర్థ వంతంగా నిర్వహిస్తారు.

**మీనం :** శ్రమ ఫలించే సమయం. సంతానం ఉద్యోగయత్నాలు ఫలిస్తాయి. పట్టుదలతో ముందుకు సాగుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్





**అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన డిజిపి హరీష్ కుమార్ గుప్తా**

**విజయవాడ, జూన్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు, విప్లవజ్యోతి అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ పోలీసు రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన డీజీపీ హరీష్ కుమార్ గుప్తా.రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి, భారత దేశ స్వాతంత్ర్య ఉద్యమాన్ని విప్లవపథం వైపు నడిపి, భరతమాత దాస్యశృంఖలాలను తెంచడానికి సాగిన సమరంలో ప్రాణత్యాగం చేసిన అసమానశూరుడు అల్లూరి సీతారామరాజు అని డీజీపీ కొనియాడారు. ఆ మహనీయుని వ్యక్తిత్వం, నాయకత్వ లక్షణాలు నేటి యువతకి స్ఫూర్తిగా నిలుస్తాయని, భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో అజరామరంగా నిలిచిపోతుందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పేర్కొంటూ ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులర్పించారు.

# టిడిపిలో భగ్గుమన్న వర్గ విభేదాలు!



సామరస్యంగా సర్దిచెపుతున్న డిఎస్పీ రామాంజి నాయక్

**ఆత్మకూరు,జూలై04,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సుపరిపాలన తొలిఅడుగు అంటూ అసెంబ్లీ స్థానాలలో ఎంఎల్ఏలు జోరుగా ఇంటింటికి తిరుగుతూ ప్రతి రోజు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఆదేశాలను పాటించే విదంగా పరిపాలన కొనసాగుతుంది. ఒక్కసారిగా శ్రీశైలం నియోజకవర్గంలో వర్గ విబేదాలు తెలుగు తమ్ముల మద్య భగ్గుమన్నాయి. స్థానిక ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే సుపరిపాలన తొలిఅడుగు అంటూ ఆత్మకూరు పట్టణంలో ప్రచారం చేయడంతో తెలుగు తమ్ములు ఒక్కసారి అగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలోని మాజీ న్యాయశాఖ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి నివాసంలో నంద్యాల పార్లమెంట్ ఎంపి బైరెడ్డి శబరి రావడంతో ఇక్కడ వర్గా విబేదాలు మరోసారి భగ్గుమన్నాయి. అసలకు ఎందుకు ఈ వర్గా విబేదాలు వచ్చాయి అనే విషయాలు పూర్తి తెలుసుకుందాం. పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో వికలాంగులకు సైకిల్ పంపిణి కార్యక్రమానికి నంద్యాల ఎంపి బైరెడ్డి శబరి హాజరుకానున్నారు. ఈ విషయాని గమనించిన మాజీ న్యాయశాఖ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, స్థానిక ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ఇద్దరు కలసి మరో కొత్త రాజకీయం చేయాలనే ఆలోచన ఉండడంతో పట్టణంలో సుపరిపాలన తొలిఅడుగు అనే కార్యక్రమం ఇంటింటికి తిరిగి బైరెడ్డ శబరి ప్రచారం చేసిన విషయం గమనించిన ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి వర్గీయులు అక్కడికి వెళ్లి

**ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డికి ఎలాంటి సమాచారం ఇవ్వలేదు**

**సుపరిపాలన తొలిఅడుగు ఇంటింటికి ప్రచారం**

**ఎంపి బైరెడ్డి శబరిని అడ్డుకున్న బుడ్డా రాజశేఖరరెడ్డి వర్గీయులు**

**మాజీ న్యాయశాఖ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి నివాసంలో బైరెడ్డి శబరి**

**ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ రాకతో సద్దుమణిగిన సమస్య**

**పార్టీలో ఎలాంటి వర్గవిబేదాలు లేవని మీడియా సమక్షంలో తెలిపిన ఎంపి**

మా ఎంఎల్ఏ లేకుండా ఎలా ప్రచారం చేస్తారని ప్రశ్నించారు. వెంటనే బైరెడ్డి శబరి అక్కడి నుంచి వెళ్లిపోయింది. తర్వాత మాజీ న్యాయశాఖ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి తన నివాసంలోకి ఎందుకు రానివ్వడం జరిగిందని టిడిపి నాయకులు ప్రశ్నించారు. దానికి సరైన సమాదానం చెప్పకపోవడంతో టిడిపి వర్గీయుల మద్య ఒక్కసారిగా విబేదాలు భగ్గుమన్నాయి. మాజీ న్యాయశాఖ మంత్రి ఎన్నికల ముందు నుంచి ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి వ్యతిరేకంగానే తన అనుచర వర్గంతో కక్షసాధింపు రాజకీయాలు కొనసాగిస్తునే ఉన్నారు. ఎన్నికలు ముగిసన తర్వాత మళ్లీ తన నివాసం కోసం రావడం బైరెడ్డి శబరితో రాజకీయాలు చేస్తున్నారనే అనుమానాలు రేకేతించి ప్రశాంతంగా ఉన్న ఆత్మకూరు పట్టణంలో వర్గా విబేదాలతో చిచ్చు రేపారు. ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్, అర్బన్ సిఐ రాము, రూరల్ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి అక్కడికి చేరుకోని తెలుగు తమ్ములను అక్కడి నుంచి తరమి పంపడంతో పట్టణంలో ప్రశాంతమైన వాతవరణం నెలకొంది.

తెలుగుదేశం పార్టీలో ఎలాంటి వర్గవిబేదాలు లేవు... ఎంపి బైరెడ్డి శబరి

తెలుగుదేశం పార్టీలో అందరం కలసికట్టుగా ఉన్నామని ఎలాంటి వర్గ విబేదాలు లేకుండా ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాలను పాటిస్తూ సుపరిపాలన తొలిఅడుగు అనే కార్యక్రమం స్వాగతించే విదంగా పరిపాలన కొనసాగిస్తామని నంద్యాల పార్లమెంట్ ఎంపి బైరెడ్డి శబరి శుక్రవారం ఆత్మకూరు పట్టణంలో మీడియా సమక్షంలో తెలిపారు.

# తిరుమల సమాచారం

## రేపు అలిపిరి గోశాలలో 12గంటలు అఖండ విష్ణుసహస్రనామ పారాయణం



**తిరుమల,జూలై 4ప్రభాతవార్తప్రతినిధి:** ఆషాడ శుద్ధ ఏకాదశి తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా తిరుపతి అలిపిరిలోని గోశాలలో ఆదివారం ఉదయం 12గంటలు పాటు నిరవధింకంగా అఖండ విష్ణుసహస్రనామాపారాయణం జరుగుతుంది. సర్వ జనసంరక్షణకు, ప్రపంచ మానవాళి ఆయురారోగ్యాలకు తిరుపతి పారాయణభక్త బృందాల సంయుక్త నిర్వహణలో మొదటిసారి తిరుపతిలో 12గంటలు విష్ణుసహస్రనామ అఖండ పారాయణంకు అందరూ ఆహ్వానితులేనని హనుమత్సేవాసమితి తెలిపింది. విష్ణుభగవానుడు యోగనిద్రలో సృష్టి రచనకు ఉపక్రమించిన శుభదినం కావడంతో విష్ణుసహస్రనామ స్తోత్ర సామూహిక పారాయణం మొదలగు సత్కర్మలు అత్యంత శుభఫలితాలనిస్తుందని తెలిపారు. ఆదివారం ఉదయం 6గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు ఈ అఖండపారాయణంలో తిరుపతి వాసులు, భక్తులు పాల్గొనవచ్చని తెలిపారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ శుభాలు - శ్రీవారి సేవలో ప్రముఖులు



**తిరుమల,జూలై 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుబాలు కలగాలని, అంతా మంచి జరగాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్‌లో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్‌కుమార్ కుటుంబం, రాష్ట్రమంత్రి సవిత కుటుంబం, మాజీ కేంద్రమంత్రి సర్వేసత్యనారాయణ, బిఆర్ఎస్ ఎంఎల్ఎ కాలేరువెంకటేశ్, చమ్మక్‌చంద్ర వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# కృత్రిమమేధ(ఎఐ) సహకారంతో భూ వివాదాలు, సమస్యలకు పరిష్కారం

## మంత్రి అనగాని సత్య ప్రసాద్



మీడియా సమావేశంలో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్,రెవిన్యూ శాఖ స్పెషల్ సి.ఎస్. సిసిఎల్ఏ జి.జయలక్ష్మి అదనపు సిసిఎల్ఏ ప్రభారకర రెడ్డి

**విజయవాడ, జూలై 4,ప్రభాతవార్తప్రతినిధి:** అత్యాధునిక సాంకేతికత, కృత్రిమ మేథ సహకారంలో ఆధార్, సర్వే నంబర్లను లింక్ చేయడం ద్వారా భూ వివాదాలు, సమస్యలను శాశ్వత పరిష్కరించే దిశగా పటిష్టమైన చర్యలను ప్రభుత్వం చేపడుతున్నట్లు రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. శుక్రవారంరాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఎక్కడ కూడా మోస పూరితమైన రిజిస్ట్రేషన్లు, ఎంట్రీలకు ఏమాత్రం అవకాశం లేకుండా సర్వే, రిజిస్ట్రేషన్ మరియు రెవిన్యూ శాఖలను బ్లాక్ చైన్ టెక్నాలజీ ద్వారా ఇంటిగ్రేట్ చేయడం జరుగుతుందన్నారు. రెవిన్యూ శాఖకు చెందిన పది కీలక అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పలు ఆదేశాలను జారీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు, అటవీ మరియు నీటి వనరుల భూములకు పలు రకాల రంగులను నిర్ధేశిస్తూ వాటన్నింటినీ మ్యాపింగ్ చేసే అద్బుత కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టబోతుందని మంత్రి తెలిపారు. 200 నుండి 250 ఎకరాల భూమిని ఒక బ్లాక్ గా నిర్ధేశిస్తూ భూముల రీ సర్వే కార్యక్రమం ఎంతో పారదర్శకంగాను, విజయవంతంగా జరుగుచున్నదన్నారు. అన్ని భూ సమస్యలను పరిష్కరిస్తూ 2027 డిశంబరు నాటికి ఈ రీ సర్వే కార్యక్రమాన్ని పూర్తి చేయడమే కాకుండా అద్బుత మైన రెవిన్యూ వ్యవస్థను రాష్ట్రంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో దాదాపు 1.85 లక్షల దరఖాస్తులురాగా, వాటిలో ఇప్పటికి కేవలం 687 మాత్రమే పెండింగ్ లో ఉన్నట్లు తెలిపారు. గత ఏడాది కాలంలో ప్రభుత్వానికి అందిన 4.63 లక్షల గ్రీవెన్సుల్లో ఇప్పటి వరకూ 3.99 లక్షల గ్రీవెన్సులను పరిష్కరించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో క్రమబద్దీకరణ చేయని ఇల్లు ఉండకూడదు అనే లక్ష్యంతో అభ్యంతరం లేని నివాస యూనిట్లను జి.ఓ.నెం.30 ద్వారా ఉచితంగా క్రమ బద్దీకరించడం జరిగిందని, ప్రస్తుతం నిర్వహిస్తున్న సుపరిపాలనతొలిఅడుగు కార్యక్రమంలో కూడా ఇందుకు సంబందించి అందే దరఖాస్తులను కూడా పరిగణలోకి తీసుకుని ఇళ్లను క్రమబద్దీకరిస్తామన్నారు.

నాలా రద్దు అంశంపై మంత్రుల మంత్రివర్గ ఉప సంఘం ఇప్పటికే దాదాపు మూడు సార్లు సమావేశమై సుదీర్ఘంగా చర్చించడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ అంశానికి సంబందించి పంచాయితీరాజ్, పట్టణాభివృద్ది మరియు రెవిన్యూ శాఖలు సమన్నయంతో పనిచేయాల్సిన అంశంపై అద్యయనం చేయాల్సి ఉందన్నారు. వచ్చే క్యాబినెట్ లో ఈ అంశంపై ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు.

అన్ని రకాల భూముల కన్వర్షన్ కు నాలుగు శాతం ప్లాట్ రేటును ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరిగిందన్నారు.

## ఎన్.ఎస్.ఎస్. అధికారిగా డా.మద్దినేని సుధాకర్

**విజయవాడ, జూలై 4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్.ఎస్.ఎస్. అధికారిగా డా.మద్దినేని సుధాకర్ నియమితులయ్యారు.



ఆర్.వి.ఆర్. జె.సి. ఇంజనీరింగ్ కళాశాల, గుంటూరులో గత 30 సంవత్సరములుగా మేథమెటిక్స్ విభాగంలో ఆచార్యునిగా సేవలందించారు గత 23 సంవత్సరాల నుండి కళాశాల ఎన్.ఎస్.ఎస్. అధికారిగా, జిల్లా అధికారిగా ఎన్.ఎస్.ఎస్. ద్వారా విశిష్ట సేవలు అందించారు. ఎన్.ఎస్.ఎస్. ద్వారా చేసిన సేవలకు గుర్తింపుగా జిల్లా, రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు, పురస్కారాలు అందుకోవడంతో పాటు యూనివర్సిటీ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఎన్.ఎస్.ఎస్. అధికారిగా, జాతీయ స్థాయిలో "నేషనల్ బెస్టు ఇందిరా గాంధి ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్" గా భారత రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ గారి నుండి అందుకున్నారు. వీరు అంతర్జాతీయ స్థాయిలో గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డు రికార్డు ను కూడా సాధించారు. వీరి విద్యాభ్యాసం జె.కె.సి. కళాశాల, ఐఐటి బోంబే మరియు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో పూర్తి చేశారు.

## ప్రపంచ పోలీస్ క్రీడల్లో టిటిడి విజిలెన్స్ అధికారులకు కాంస్య, స్వర్ణ పతకాలు

- ఇది అద్భుత విజయమన్న టిటిడి



**తిరుమల,జూలై 4ప్రభాతవార్తప్రతినిధి:** అమెరికా బర్మింగ్‌హామ్ నగరంలో జరిగిన ప్రపంచ పోలీస్, ఫైర్ గేమ్స్-2025 పోటీల్లో టిటిడి సెక్యూరిటీ విజిలెన్స్ విభాగం అధికారులు కాంస్య,స్వర్ణ పతకాలు అందుకున్నారు. ఈ అద్భుత విజయాలు సాధించి జాతీయ మువ్వెన్నల పతాకాన్ని అమెరికాలోనూ రెపరెపలాడించారు. ఇద్దరు విజిలెన్స్ సెక్యూరిటీ విభాగం అధికారులు వివిఎస్ఓ (వింగ్)నెట్టెం తులసీవెంకట రామ్‌కుమార్, వివిఎస్ఓ అల్లంసురేంద్ర సింగిల్ టెన్నీస్ పోటీల్లో అద్భుతంగా ఆడి సత్తా చాటారు.

## గన్నవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చోరీ

**విజయవాడ,జూలై4,ప్రభాతవార్తప్రతినిధి:** సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చోరీ జరిగింది. వందల రూపాయలు విలువ చేసే స్టాంపు పేపర్లతో పాటుగా విలువైన ఇతర సామాగ్రిని దొంగలించారు. ఈ ఘటన కృష్ణా జిల్లా గన్నవరంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. గన్నవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈ చోరీ జరిగింది. శుక్రవారం ఉదయం కార్యాలయం తెరిచేందుకు సిబ్బంది రాగా, అప్పటికే ప్రధాన ద్వారం గడి, బయటి గదిలోని బీరువా పగులగొట్టి కనిపించాయి. రూ. వంద విలువైన స్టాంపు పేపర్ల కట్టతోపాటు, సాధారణ స్టాంపులు, ఇతర సామగ్రి చోరీకి గురైనట్లు గుర్తించారు. ఎలాంటి ఆధారాలు దొరికేందుకు వీలు లేకుండా, వేలి ముద్రలు పడకుండా వేసుకున్న గ్లోజులను సైతం నిందితులు అక్కడే పడేసి వెళ్లారు. 13,56,300 రూపాయల విలువైన స్టాంపు పేపర్లు చోరీ అయినట్లు జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసర్ గోపాలకృష్ణమూర్తి తెలిపారు. పోలీసులు క్లూస్ టీమ్ సాయంతో దర్యాప్తు చేస్తున్నారు.

## మెగా డిఎస్సీ ప్రాథమిక 'కీ' విడుదల

**విజయవాడ,జూలై 4,ప్రభాతవార్తప్రతినిధి:** మెగా డిఎస్సీ పరీక్షలకు సంబంధించిన ప్రాథమిక 'కీ' రెస్పాన్స్ షీట్లను నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు కన్వీనర్ వెంకట కృష్ణారెడ్డి తెలిపారు.జూన్ 6 నుంచి జూన్ 28 వరకు నిర్వహజంచిన పరీక్షలకు సైంబంధించిన 'కీ'ని విడుదల చేసామని,ఇందులో పీజీటీ కామర్స్,ఆంగ్లం,హిందీ,భౌతికశాస్రం,సంస్కృతం, సాంఘిక శాస్త్రం,తెలుగు,సూ్కలు అసిస్టెంట్‌ల విభాగంలో ఆంగ్లం,భౌతికశాస్త్రం పరీక్షలక 'కీ'లు ఉన్నాయని వెల్లడించారు. అలాగే ఎస్జీటీ జనరల్,స్పెషల్ పోస్టులు,టీజీటీలో ఆంగ్లం, హిందీ,భౌతికశాస్త్రం,తెలుగు,ఆంగ్ల భాష ప్రావీణ్య పరీక్ష,స్పెషల్ పీఈటీ,జనరల్ పీఈటీకి సంబంధించిన అన్ని మాధ్యమాల ప్రాథమిక 'కీ'రెస్పాన్స్ షీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు.

# మనిషి ప్రాణం ఖరీదు రూ. 3 లక్షలా?

## వైద్యం వికటించి వ్యక్తి మృతి - ఆస్పత్రి వద్ద బంధువుల ఆందోళన మౌలిక సదుపాయాలు లేకున్నా చికిత్సలు

పులివెందుల,జూలై 4, ప్రభాత వార్త: మనిషి ప్రాణాన్ని డబ్బుతో ఒక ప్రైవేట్ ఆసుపత్రి డాక్టర్ లెక్క కట్టిన సంఘటన పులివెందులలో చోటు చూసుకుంది. వివరాలలోకి వెళితే పులివెందుల పట్టణంలో శుక్రవారం వైద్యం వికటించి వ్యక్తి మృతి చెందాడంతో బంధువులు ఆందోళన చేయడంతో ప్రాణానికి మూడు లక్షలు ఇచ్చి పెద్ద మనుషులు పంచాయతీ చేసారు.రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై ప్రైవేట్ ఆసుపత్రికి వస్తే మౌలిక సదుపాయాలు లేకపోయిన చికిత్స షురూ చేయడంతో ఆయన ఇచ్చిన వైద్యం వికటించి వ్యక్తి మృతి చెందినట్టు బంధువులు ఆరోపించారు. . గురువారం సాయంత్రం తొండూరు మండలం సైదాపురం గ్రామానికి చెందిన సండడి లక్ష్మీనారాయణ రెడ్డి, అనిల్ కుమార్ తో కలిసి ద్విచక్ర వాహనం లో పులివెందులకు వస్తుండగా మార్గమధ్యంలో బైకు అదుపుతప్పి ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో లక్ష్మీనారాయణ రెడ్డికి తీవ్ర గాయాలు కాగా అనిల్ కుమార్ కు స్వల్ప గాయాలయ్యాయి. అయితే తీవ్రంగా గాయపడ్డ లక్ష్మి నారాయణరెడ్డిని పులివెందుల పట్టణంలోని స్థానిక బైపాస్ రోడ్డులో గల ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రైవేట్ ఆస్పత్రిలో తీవ్రంగా గాయపడ్డ వ్యక్తికి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందడం జరిగింది. చికిత్స కోసం ఆసుపత్రి సిబ్బంది కీ వేల రూపాయలు కట్టామని పరిస్థితి విషమంగా ఉన్న పెద్ద ఆస్పత్రులకు పంపించకుండా చికిత్స చేయడం వలనే లక్ష్మీనారాయణ రెడ్డి మృతి చెందినట్లు బంధువులు ఆరోపించారు. మృతుని బంధువులు



డాక్టర్ వద్ద పంచాయతీ చేస్తున్న పెద్ద మనుషులు

ప్రైవేట్ ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. దీంతో పెద్దమనుషులు పంచాయతీ చేసి మూడు లక్షల రూపాయలు ఇప్పించి ఆందోళన విరింప చేసినట్లు తెలుస్తుంది. ఈ సంఘటనపై డాక్టర్ వెంకటేష్ నాయక్ ను వివరణ కోరగా సరైన వైద్యం చేయడం జరిగిందని తీవ్ర గాయాలు కావడం వల్ల అప్పటి ఆసుపత్రికి చేరే సమయానికే పరిస్థితి విషమంగా ఉన్నదని బంధువులకు తెలియజేయడం జరిగిందని వివరణ ఇచ్చారు. ఏది ఏమైనప్పటికీ మనిషి ప్రాణానికి విలువ కట్టడంపై పలువురు విమర్శిస్తున్నారు.

## మెప్మా రిసోర్స్ పర్సన్స్ఆదాయం మెరుగ్గా ఉంది : మంత్రి నారాయణ



మంత్రి నారాయణను నత్కరిస్తున్న మెప్మా రిసోర్స్ పర్సన్స్

**విజయవాడ,జూలై4,ప్రభాతవార్తప్రతినిధి:** పేదలు, నిరుపేదల ఆదాయాన్ని డబుల్ చేయాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పమని పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. రాష్ట్రవ్యాప్త రిసోర్స్ పర్సన్స్ (ఆర్పీలు) సీఆర్డీఏ ఆఫీసు వద్ద మంత్రి పొంగూరు నారాయణను గురువారం రాత్రి మెమో అబియెన్స్ చేయడంపై కలిసి తమ సంతోసాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలో గల మెప్మా రిసోర్స్ పర్సన్స్ (ఆర్పీ) ఆదాయం ఎంతో మెరుగ్గా ఉందన్నారు. ఆర్పీల ఆదాయం రెట్టింపు అయ్యేలా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అంతేకాకుండా వారు వ్యాపార వేత్తలుగా ఎదిగేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందుకే ప్రభుత్వం ఇసుక రీచ్ లను కూడా వారికి అందించిందన్నారు. సాంకేతిక ఇబ్బందులు వల్ల కొద్ది రోజులే అమలు చేయగలిగామన్నారు. గత ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా వీరిని ఎన్నో ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ఆర్పీలు ఎవరైనా మూడేళ్ల వరకే పనిచేయాలనే గత ప్రభుత్వం విధించిన అత్యంత ప్రమాదకరమైన ఉత్తర్వులను కూటమి ప్రభుత్వం అబియెన్స్ లో పెట్టిందన్నారు. ఈ మేరకు ప్రభుత్వం మూడేళ్ల కాలపరిమితి ఉత్తర్వులను అబియెన్స్ (త్రిబ్లు) లో పెడుతూ పట్టణాభివృద్ధి శాఖ మెమో ను జారీ చేసిందన్నారు.. ఇప్పటి వరకూ పని భద్రత లేదన్న భయంతో గడిపిన ఆర్పీలు కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులతో ఆనందోత్సాహాలకు గురయ్యారన్నారు.

## కొత్త రైల్వే జోన్‌లో ఆర్ఆర్‌బి ఏర్పాటు చేయాలి

**గుంతకల్లు రైల్వే, జూలై 4,ప్రభాతవార్త** రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రాతిపాదికన ఏర్పడిన ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసిన దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ఆర్ఆర్‌బినుు విజయవాడలో ఏర్పాటు చేసి, విభజిత ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగులతోనే ఖాళీలను భర్తీ చేసినప్పుడే, దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేసినప్పుడే ఆంధ్రప్రదేశ్‌కు సముచిత న్యాయం, సార్థకత జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ వాసులు అభిప్రాయ పడుతున్నారు. అంతేగానీ కేవలం దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేసి ఏపికి చెందిన నిరుద్యోగులతో కాకుండ ఇతర రాష్ట్రాల అభ్యర్థులతో ఖాళీలను భర్తీ చేస్తే ఇక అర్థం ఏముంటుందని విభజిత ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారు.


**పంజాబ్ నేషనల్ బ్యాంక్** (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు !

అస్సెట్ రికవరీ మోనిటరింగ్ బ్రాంచ్ డి.నెం.30-15-169, 1వ అంతస్తు, కె.ఎన్.టవర్, సరస్వతి పార్క్ దగ్గర, విశాఖపట్నం - 530020.

**డిమాండ్ నోటీసు**

(ఋణగ్రహీత/హామీదారుకు 60 రోజుల నోటీసు)

టు: తేది.23-06-2025

**శ్రీ గోపాల్ పురోహిత్,** ఫ్లాట్ నెం.డి-32, 3వ అంతస్తు, లోటస్ లెజెండ్, కుమ్మరిపాలెం సెంటర్, భవానీపురం, విజయవాడ - 520012.

డియర్ సర్,

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (SARFAESI) యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు.

విషయం: మీరు టెర్మ్‌లోన్ (హౌసింగ్ లోన్) ద్వారా మా విజయవాడ వన్‌టౌన్ బ్రాంచ్ నుండి లోన్ పొందియున్నారు.

మా పంజాబ్ నేషనల్ బ్యాంక్, విజయవాడ వన్‌టౌన్ బ్రాంచ్ నుండి మీరు దిగువ పేర్కొన్న ఋణసౌకర్యములు పొందియున్నారు.

| వ.నెం | సౌకర్యం | పరిధి (రూ.) | 22-06-2025 నాటికి మొత్తం బకాయి (రూ.) |
|---|---|---|---|
| 1 | టెర్మ్‌లోన్ (హౌసింగ్ లోన్) | రూ.21,00,000/- | రూ. 25,00,393.65 పై |
| 2 | టెర్మ్‌లోన్ (హౌసింగ్ లోన్) | రూ.5,00,000/- | |

రిజర్వు బ్యాంకు వారి మార్గదర్శకాల ప్రకారం సదరు బకాయి వాయిదాలు/వడ్డీ/అసలు చెల్లించుటలో విఫలమైనందున సదరు ఖాతాను **తేది.29.05.2025న** నిరర్ధక ఖాతాగా వర్గీకరించడమైనది. అందుచే మేము సదరు బకాయిలు చెల్లించవలెనని కోరుచున్నాము.

**తేది.22-06-2025** నాటికి బకాయి మొత్తము **రూ.25,00,393.65 పై** (అక్షరాల ఇరవై ఐదు లక్షల మూడు వందల తొంభై మూడు రూపాయల అరవై ఐదు పైసలు మాత్రమే) + **తేది.23.06.2025** నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. పై సౌకర్యాల యొక్క బకాయి సెక్యూర్డ్ అయ్యేందుకు మీరు దిగువ ఆస్తులు/ఎసెట్స్ తనఖా ద్వారా సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఏర్పరచినారు.

**ఆస్తి వివరములు:**

**శ్రీ గోపాల్ పురోహిత్ గారి పేరున గల ఆస్తి :** కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రీ, గొల్లపూడి పంచాయితీ, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి, జైన్ కాలనీ, సమీప డోర్ నెం.20-162, సర్వే నెం.525/2, రివిజన్ సర్వే నెం.525/2బి లోని 821.42 చ॥గ॥లు లేదా 686.81 చ॥మీ॥ల స్థల విస్తీర్ణంలో 39.11 చ॥గ॥లు లేదా 32.701 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు ఉమ్మడి వాటా విస్తీర్ణంతో గల యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు :** వి. జానయ్య మరియు ఇతరులు మూడవ పార్టీ వారికి అమ్మిన భూమి, **దక్షిణం :** ఎమ్. సేతు నారాయణ గారు ఇతరులకు అమ్మిన స్థలం, **పడమర :** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** జితేంద్ర కుమార్ మరియు ఇతరులు కొనుగోలు చేసిన స్థలం. పైన తెలిపిన హద్దులలోని గొల్లపూడి వద్ద విమలాచల్-3 అపార్ట్‌మెంట్స్ లోని మూడవ అంతస్తు నందు గల నివాస ఫ్లాట్ నెం.402. **హద్దులు: తూర్పు :** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర :** ఓపెన్ టు స్కై మరియు కామన్ కారిడార్, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై మరియు లిఫ్ట్. **(డాక్యుమెంట్ నెం.1683/2019, తేది.29.03.2019 ప్రకారం).**

మేము మీకు **SARFAESI** (యాక్టు 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం ఈ నోటీసు జారీచేయుచూ మిమ్ములను మొత్తం బకాయి **రూ.25,00,393.65 పై** (అక్షరాల ఇరవై ఐదు లక్షల మూడు వందల తొంభై మూడు రూపాయల అరవై ఐదు పైసలు మాత్రమే) + కాంట్రాక్చ్యువల్ రేటు ప్రకారం వడ్డీ & ఇతర ఛార్జీలు పూర్తి చెల్లింపు తేదీ వరకు లెక్కించి ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలెనని కోరుచున్నాము. అట్లు చేయక విఫలమేనచో చట్టబద్దంగా బ్యాంకుకు గల ఇతర అధికారములు ఉపయోగించుటతో పాటు SARFAESI యాక్టులో సెక్షన్ 13(4) లోని ఏదైనా లేదా అన్ని హక్కులు ఉపయోగించుటకు బ్యాంకు వారు నిర్ణయించినారు. **సెక్యూర్డు బకాయి చెల్లించనట్లయిన బ్యాంకువారు చర్యలు తీసుకొనుటకు నిర్ణయించిన ఆస్తులు వివరములు పైన తెలుపబడినవి.**

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

దయచేసి గమనించవలసినది ఏమనగా సెక్షన్ 13(13) లోని నియమాల ప్రకారం మీరు నోటీసు స్వీకరించిన తదుపరి పై సెక్యూర్డు ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతరములు గా బదిలీచేయరాదు. అట్లు చేయుటకు బ్యాంకు అనుమతి తప్పనిసరి, దీనికి వ్యతిరేకంగా వ్యవహరించినచో సదరు యాక్టు ప్రకారం స్టాట్యూటరీ ఇంజంక్షన్/రిస్ట్రేయింట్ ఉపయోగించబడును.

ఏదైనా కారణంగా సెక్యూర్డు ఆస్తులను సాధారణ వ్యాపారం కాక వేరే విధంగా అమ్మిన / లీజుకి ఇచ్చిన దానివల్ల పొందిన సొమ్మును లేదా ఆదాయాలను బ్యాంకు డిపాజిట్/చెల్లింపులు చేయవలెను. అట్లు రాబట్టే సొమ్ములను ప్రత్యేకంగా ఖాతా నిర్వహించవలెను.

* **మాకు ఇతర సెక్యూర్డు ఆస్తుల పైకూడా చర్య తీసికొను హక్కు కలదు.**

* **దయచేసి ఈ నోటీసులోని డిమాండ్ ప్రకారం అనుసరించి మీకు ఇబ్బందిలేకుండా చూసుకోవలెను.** ఒకవేళ మీరు దీనికి వ్యతిరేకంగా వ్యవహరించినచో, తగిన చర్యలు తీసికొని మీ వద్ద నుండి బకాయి మొత్తం ఖర్చులు అయిన ఛార్జీలు అన్నీ రాబట్టుకొనబడును. దీనికి మీరు బాధ్యులు. ఈ నోటీసును ఎటువంటి పక్షపాతం లేకుండా, బ్యాంకువారు డిఆర్‌టి/కోర్టు వారి ఎదుట చట్టబద్దంగా చర్యలు తీసుకొనుటకు గల హక్కులకు భంగం లేకుండాను జారీచేయబడినది.

తేది : 23-06-2025 సం/- అధీకృత అధికారి

ప్రదేశం : విశాఖపట్నం పంజాబ్ నేషనల్ బ్యాంక్

వార్త

చక్కగా ఆలోచించడం, మితంగా మాట్లాడటం, మితంగా తినడం అలవర్చుకోవాలి.

-ఆర్. షోకాల్డ్

# జిన్‌పింగ్ ప్రస్థానానికి తెర!

జీ జింగ్ ప్రీమియర్‌గా ఇన్నాళ్లూ ఏకచ్ఛత్రాధిపత్యం వహించిన చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ఎక్కడున్నారో వెతుక్కోవడానికి చైనా ప్రజలు ఆపసోపాలు పడుతున్నారు. పన్నెండేళ్ల పాటు ఆయన పాడిందే పాట, ఆడిందే ఆట. ఏ దేశం మీద ఎలాంటి వ్యూహాలు పన్నినా, ఎలాంటి విధానాలు అవలంబించినా ఆయన మాటకు ఎంతో విలువుండేది. ఎందుకో ఆయన ఈ మధ్య చైనా అంతర్గత పాలనా మండలి సమావేశంలో అంతకన్నా అత్యంత కీలక సమావేశాల్లోనూ కనపడటం లేదు. ఆయన గొంతు వినపడడం లేదు. త్వరలో జరుగనున్న 'బ్రిక్స్' శిఖరాగ్ర సదస్సులో ఆయన పాల్గొంటారా లేదా! అన్న అంశంపై రకరకాల ఊహాగానాలు వెలువడుతున్నాయి. బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా, ఈజిప్టు, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యుఎఇల వంటి దేశాలతో కొనసాగుతున్న 'బ్రిక్స్' శిఖరాగ్ర సదస్సు బ్రెజిల్‌లోని రియో డి జనీరోలో జులై ఐదు నుంచి ఎనిమిది వరకు జరుగుతుంది. భారతప్రధాని నరేంద్రమోడీ కూడా పాల్గొంటారు. నిజానికి ఈసారి భారత్, చైనా అధ్యక్షుడు కలిసినప్పుడు ఎన్నో సౌహార్ద్ర సంబంధాలపై మాట్లాడుకోవాల్సి ఉంది. పాకిస్థాన్‌కు చైనా ఎంత దగ్గరనుకున్నా చూసి చూసి ఎవరికోసమో భారత్‌తో పేజీ తెచ్చుకోదు. చైనాకు అధ్యక్షుడెవరైనా వారిని చైనా కమ్యూనిస్టు పార్టీ చెప్పుచేతల్లోనే నడిపిస్తుంది. పాలనా వ్యవహారాల్లోనూ పార్టీ ఆదేశాలు లేకుండా అడుగు ముందుకు కదలదు. కొంత కాలంగా జీ జిన్‌పింగ్ ఆచూకీ తెలియనివ్వకుండా చైనా జాగ్రత్త పడుతోందంటే అక్కడ అధ్యక్ష మార్పు తప్పదేమో అనే సంకేతాలను ప్రపంచానికి పంపుతున్నట్లు అనుకోవాలా? అంటే ఔననే మాటే వినిపిస్తోంది. గత 'బ్రిక్స్' సమావేశంలో మోడి, జిన్‌పింగ్‌లు స్నేహపూర్వక వాతావరణంలో సఖ్యతతో మాట్లాడుకున్నాక భారత్, చైనాల మధ్య సజావుగానే వ్యవహారాలు నడుస్తున్నాయి. అందుచేత ఈసారి 'బ్రిక్స్' సమావేశాల్లో వారిద్దరి భేటీ జరిగితే ఇరుదేశాల మధ్య మరింత సఖ్యత వెల్లివిరుస్తుందని భావిస్తున్న తరుణంలో ఓ పెద్దాయన పాత్ర కనుమరుగవడం విశేషంగా చెప్పుకోదగినదే. చైనాలో జిన్‌పింగ్ చేపట్టిన సంస్కరణల నేపథ్యంలో ఆయన్ని ఈ శకపురుషునిగా అభివర్ణించిన సందర్భాలున్నాయి. సంస్కరణాభిలాషిగా చెప్పుకుంటారు. పరిపాలనాదక్షుడు కూడా. ఎంతున్నా ఎంతన్నా ఎలాంటి వారినైనా చైనా కమ్యూనిస్టు పార్టీ పక్కన పెట్టేయగలదు. దీనంతటికీ కారణం చైనాలో సామాజిక పరిస్థితుల్లో మార్పు వస్తోందని గమనించిన పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకోడానికైనా వెనుకాడదు. అక్కడి జీవన ప్రమాణాలు పడిపోవడంతో ప్రభుత్వం మీద జనానికి అసహనం పెరిగిపోతోంది. ప్రభుత్వంపై అసంతృప్తి చాపకింద నీరులాపెరుగుతోంది. కొన్ని ప్రాంతాల్లో నిరసన ప్రదర్శనలు జరుగుతున్నందున పార్టీ ప్రజల పక్షాన ఆలోచించడం తప్పడం లేదని ఓ వాదన. అంతేకాదు కమ్యూనిస్టు పార్టీ ఎంతబలంగా ఉన్నా అక్కడా పార్టీ నేతల్లో విభేదాలూ ఉంటాయి. రాజకీయాలు జరుగుతుంటాయి. పార్టీ వివిధకోణాల్లో ఆలోచించడానికి అంతర్గత రాజకీయాలు కూడా కారణమవుతుంటాయి. గత కొంతకాలం నాడు జరిగిన సందర్భాలను ఇప్పుడు గుర్తు చేసుకోవాలి. 2022లో సిపిసి మహాసభల నుంచి మాజీ అధ్యక్షుడు జింటావోను అవమానకర రీతిలో సాగనంపడానికి ప్రధాన కారణం జీ జిన్‌పింగ్ అనే అపప్రధ ఉంది. అది కమ్యూనిస్టుపార్టీల ఆలోచనా విధానమొక్కటేఎలాంటి మార్పునైనా ప్రకటిస్తుంది. అయినా జిన్‌పింగ్ మీదనే జింటావో తొలగింపు అపనింద పడింది. ఈసారిజింటావో వంతు వచ్చి జిన్‌పింగ్ ఉద్వాసనకు దారి చూపిస్తున్నారని చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే మరికొన్ని విషయాలు జిన్‌పింగ్ ఉద్వా సన ఖాయమనే భావనలను సృష్టించింది. జిన్‌పింగ్ మద్దతుదారులను, ప్రధానంగా జనరల్స్‌ను కీలక బాధ్యతల నుంచి తప్పిస్తున్నారు. జిన్‌పింగ్‌ను తప్పించేందుకు పార్టీ వ్యూహాత్మక వైఖరిని అవలంబిస్తోందని చెప్పాలి. ఇవన్నీ క్రోడీకరించి చూస్తే రేపోమాపో జిన్‌పింగ్ ఉద్వా సన సమాచారాన్ని పార్టీ అందించినాఆశ్చర్యపోనక్కర్లేదు. ఎవరున్నా ఎవరులేకున్నా కమ్యూనిస్టు దేశాల్లో 'పాలనాశూన్యత' అనే అంశానికి ప్రాధాన్యతఉండదు. చైనాలో జరుగుతున్నదీ అదే! ఈనెల 5-8 తేదీల్లో జరిగే 17వ బ్రిక్స్ సదస్సుకు జిన్‌పింగ్ హాజరుకాబోవడం లేదనే వార్త కమ్యూనిస్టు దేశాలనేకాక ప్రపంచ దేశాలను కదిలించింది. ఈ సదస్సుకు జీ జిన్‌పింగ్‌కు బదులు ప్రధాని లీక్వియాంగ్ హాజరవుతారని చైనా విదేశాంగ ప్రతినిధి వివరించారు. గత కొద్దిరోజులుగా జిన్‌పింగ్ ప్రభుత్వ పాలనలో స్వయం గా జోక్యం చేసుకుంటున్నారో లేదో అధికార నిర్ణయాల చర్చలోఉంటున్నారో లేదో తెలియదు కాని బహిరంగ అధికార కార్యక్రమాల్లో మాత్రం పాల్గొనడంలేదు. అలాగే జిన్‌పింగ్ ఫొటోలతోనూ, ప్రసంగాలతోనూ సందేశాలతో నూ నిండిపోయి కనిపించే 'పీపుల్స్ డైలీ' పత్రిక ప్రథమ పేజీలుకనీసం ఆయన ఫొటోలు లేకుండానే వెలుడుతున్నాయి. ఆయనకున్న వ్యక్తిగతభద్రతా సిబ్బందిని బాగా తగ్గించారు. ఆయన తండ్రి స్మారక కేంద్రానికి ఉన్న అధికా రిక హోదాను తొలగించారు. ద్వైపాక్షిక సమావేశాల్లోనూ జిన్‌పింగ్ ప్రస్తావన వినిపించడం లేదు. చైనాకు వచ్చే విదేశీ అధికార ప్రతినిధులు కానీ, పాలకులు కానీ వచ్చిన ప్పుడు చైనా కమ్యూనిస్టుపార్టీ సీనియర్ నేతలే ఆతిథ్యమిచ్చి సాగనంపుతున్నారు. జిన్‌పింగ్ జాడలేకపోవడంతో చైనా పాలనలో ఆయన శకం ముగిసిందనే సంకేతాలు వెలువడుతున్నాయి.

కొద్దిపాటి నిర్లక్ష్యం కూడా ఒక్కోసారి పెద్దపెద్ద సమస్యలను సృష్టిస్తుంది.



ఫ్రాంక్లిన్

కాలానికి మంచి, చెడు అని రెండు రకాలు లేవు. అలా మనం అనుకుంటామంతే.



నెపోలియన్

# ప్రజావాక్కు



### సమస్యగా మారుతున్న ఇ -వేస్ట్

ఈ డిజిటల్ యుగంలో సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు(ఈవేస్ట్) ఒక తీవ్రమైన సమస్యగా మారుతోంది. మొబైల్, కంప్యూటర్, టీవీ, ఫ్రిజ్ వంటి పరికరాల వినియోగం వేగంగా మారుతూఉండటం ఈసంక్షోభాన్ని మరింతపెంచుతోంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం, భారతదేశంలో 2023వ సంవత్సరంలో సుమారు 17 లక్షల టన్నుల ఈవేస్ట్ ఉత్పత్తి అయింది. అయితే, దీనిలో కేవలం 30 మాత్రమే అధికారికంగా ప్రాసెస్ చేయబడింది. మిగిలిన వ్యర్థాలు అనధికారిక రంగాల్లో సరైన భద్రతా చర్యలు లేకుండా నిర్మూలించబడుతున్నాయి. దీని వల్ల వాయు, జల, మట్టికాలుష్యం వంటి తీవ్రమైన సమస్యలు ఏర్పడుతున్నాయి. ఈవ్యర్థాలలో సీసం, పాదరసం, క్యాడ్మియం వంటి విషపదార్థాలు ఉంటాయి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### నిప్పులేందే పొగరాదు

కాళేశ్వరం కమిషన్ విచారణకు కెసిఆర్ హాజరై వివరణ ఇచ్చుకోవలసి వచ్చింది. అంతకు కెసిఆర్ మేనల్లుడు కూడా విచారణకు హాజరైఅధికారులు అడిగిన ప్రశ్నలకు జవాబులు ఇవ్వవలసి వచ్చింది. ఈ కార్‌రేసులో కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారంటు కెసిఆర్‌తనయుడిపై ఆరోపణలు వచ్చాయి. ఇక లిక్కర్ స్కాంలో కెసిఆర్ తనయ ఏకంగా జైలుకి వెళ్లవలసి వచ్చింది. ఇవీ కెసిఆర్ కుటుంబ చరిత్ర 9ఏళ్ల పాటుఅధికారంలో ఉండిరాష్ట్రాన్ని కెసిఆర్ కుటుంబం దోచుకుందని ప్రతిపక్షాల నాయకులు నిందిస్తున్నారు. అయితే తమపై వచ్చినవన్నీ నిందలేకాని నిజాలు కావని బిఆర్‌ఎస్ నాయకులు అంటున్నారు. వీరిలో ఎవరు కరెక్ట్, ఎవరు రాంగ్. ఏవి ఏమైనా పాలకులు నిజాయితీగా ఉండాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### లెక్చరర్ హోదా కల్పించాలి

తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగంలో నూతన సంస్కరణలు ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావించడం చాలా సంతోషకరం. 12వ తరగతివరకు పాఠశాలవిద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించాలి అని ప్రభుత్వం భావిస్తుంది. రాష్ట్రంలో ఉన్న జూనియర్, గురుకుల కళాశాలలో పని చేస్తున్న లెక్చరర్‌లకు ప్రత్యేకహోదా కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

### వీరు అవినీతిపరులేనా?

గత యేడాది జరిగిన అసెంబ్లీ లోక్‌సభ ఎన్నికల సమయంలో బిజెపి అగ్రనాయకులు రాష్ట్రానికి వచ్చి అవినీతికి తెలంగాణ కేరాఫ్ అడ్రస్‌లా అయిందని ఇంతటి అవినీతి ప్రభుత్వాన్ని ఎప్పుడూ ఎక్కడా తాము చూడలేదని ముఖ్యమంత్రి కెసిఆర్ అవినీతి సామ్రాట్ అని ఆయన కనుసన్నల్లోనే అవినీతి జరుగుతోందని, ఆయన భాగోతాన్ని బయటపెడతామని కెసిఆర్ జైలుపాలు చేస్తామని, కెసిఆర్‌పై ఎన్నో విమర్శలు చేస్తూ నిప్పులు చెరిగారు. అలాగే కాంగ్రెస్ మాజీ మంత్రులు, ఎంపిలు అవినీతి పరులని వారిపై కూడా తరచూ విమర్శలు చేస్తుంటారు. వీరిని అది చేస్తాం, ఇది చేస్తాం ఏదో చేస్తాం అంటూ ఒంటికాలుపై లేస్తుంటారు. అయితే కెసిఆర్‌ని గాని, కాంగ్రెస్ నాయకులను గాని బిజెపివాళ్లు ఏమీ చేయలేకపోతున్నారు. దర్యాప్తు సంస్థలతో వారు చేసిన తప్పులు బహిర్గతం చేయాలి. వారికి శిక్ష పడేలా చేయాలి.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలి

నేడు దేశంలోని అనేక ప్రతిష్టాత్మక యూనివర్సిటీలలో ఐఐటీయన్ ఐటీ విద్యా సంస్థలలో సగానికి పైగా ప్రొఫెసర్ ఉద్యోగాలు భర్తీకి నోచుకోకపోవడం మూలంగా ఆయా ఉన్నత విద్యా సంస్థలలో విద్యాబోధనకు తీవ్రప్రతిబంధక పరిస్థితులు తలెత్తుతున్నాయి. విద్య, మహిళలు, పిల్లలు, యువత, క్రీడలపై ఏర్పాటు చేసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పార్లమెంటులో ప్రవేశపెట్టినఉన్నత విద్యాశాఖ 2025-26డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్ నివేదిక ఈ విషయాన్ని వెల్లడి చేసింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఖాళీలని గుర్తించి ప్రొఫెసర్ పోస్టులను బర్తీ చేయాలి.

-కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

### న్యాయ విచారణ చేపట్టాలి

మెయింటనేన్స్ లేక గాలిలోనే ప్రాణాలను కలిపేస్తున్న విమాన ప్రమాదాలు, ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా పాతబడిన బస్సులలో, రైళ్లలోప్రమాదాలలో కోల్పోతున్న ప్రాణాలు. మొన్న సీగాచి లోజరిగిన రియక్టర్ పేల్లులు. మానేజ్మెంట్ ఎలాంటి రియాక్టర్లను చిరకాలంగా వాడుతోంది, మైంటెనెన్స్‌కి పనికి వచ్చేవేనా, లేదా డిసకార్డ్ చేసి కొత్తవి పెట్టాలా. వీటి గురించి ఎవ్వరూ మాట్లాడరు. ముందు ప్రాణాలు పొట్టన పెట్టుకుంటున్నారు. న్యాయవిచారణజరపించరు. ఇదిఅసలుజరగనే జరగదు.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# గిట్టుబాటు కాకపోతే జరుగుబాటెట్లా?

**ఎన్నో సమస్యలతో అతలాకుతలమవుతున్న రైతాంగంపై కూలీల కొరత మోయలేని భారంగా తయారైంది. ఉపాధి హామీ పథకం ఏమేరకు, ఎంతవరకు ఉపయోగపడిందో ఏమోకానీ వ్యవ సాయరంగంపై తీవ్రప్రభావం చూపుతున్నది. వ్యవసాయరంగం మీదనేకాదు దాని అనుబంధ రంగాలైన పాడి, కోళ్ల పరిశ్రమలపై కూడా తీవ్రంగా పడింది. కేవలం కూలీల కొరతతో సాగు కావాల్సి న దేశవ్యాప్తంగా లక్షలాది ఎకరాలకు చెందిన రైతులు కాడి కింద పెట్టారు. ఎంత సాగు చేస్తే అంత నష్టం అన్నట్లు తయారైంది పరిస్థితి. వ్యవసాయానికి మంగళం పాడేందుకే రైతులు సిద్ధమైతే పరిస్థితి ఏమిటో విజ్ఞతతో ఆలోచించాలి. పొలాలు బీడుపడితే దేశం కడుపు నిండదు. పండించేవారు లేకపోతే పాలించేవారికి ముద్దపుట్టదనే విషయాన్ని విస్మరించకూడదు.**

దామెర్ల సాయిబాబ

భూమిని నమ్ముకున్నవారు ఎన్నటికీ చెడిపోరనేది పాతకాలపు నమ్మకంగా మారిపోయింది. గ్రామాల్లోఉంటూ భూమిపైనే ఆధారపడుతూ వ్యవసాయమే ఏకైక జీవనాధారంగా బతకడం ఒక శాపంగా పరిణమిస్తున్న దురదృష్టపు రోజులు దాపురించాయి. రైతు సంక్షేమమే ధ్యేయంగా వారి అభ్యున్నతికి ఏమి చేయడానికి అయినా వెనుకాడమని రాజకీయ పార్టీల నేతలు ఎంతగా చెబుతున్నా రైతులకు చేయూతనిచ్చేందుకు ఎన్ని కార్యక్రమాలు చేపడుతున్నా వ్యవసాయదారుల పరిస్థితి ఏమాత్రం మెరుగుపడడం లేదు. ఒకపక్క ప్రకృతి సహాయ నిరాకరణ, మరొకపక్క తోటి మానవుడు చేస్తున్న దోపిడీ, దగాలతో అన్నదాతలు రోజురోజుకు కృంగిపోతున్నారు. పిట్టల్లా రాలిపోతున్నారు. ఆత్మహత్యల పరంపరం కొనసాగుతూనే ఉన్నది. తెలుగు రాష్ట్రాలతోసహా దేశవ్యాప్తంగా ప్రధానంగా వ్యవసాయం గిట్టుబాటుకాక అప్పులు తీర్చే మార్గంలేక ఎందరో అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తాము చేసే కష్టానికి తగినట్టుగా పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇప్పించమని దశాబ్దాల తరబడి పాలకులను వేడుకుంటున్నారు. ఐదేళ్లలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రకటించిన కేంద్ర పాలకులు ఆదాయం సంగతి దేవుడెరుగు, పెట్టుబడిని రెండు మూడు, రెట్లు పెంచారని రైతులు వాపోతున్నారు. వాస్తవంగా వ్యవసాయరంగంలో పెట్టుబడులు విపరీతంగా పెరిగాయి. ఎరువులు, క్రిమిసంహారక మందుల దగ్గర నుంచి కూలీల రేట్లతోపాటు ప్రతి దశలోనూ ఖర్చులు ఊహించని రీతిలో పెరిగిపోయాయి. గతంలో ఒక ఎకరం వరిపొలం దుక్కి దున్నేందుకు గంటకు ఆరేడు వందల రూపాయలు ట్రాక్టర్‌కు చెల్లించేవారు ఇప్పుడది పద్నాలుగు వందల నుండి పదిహేడు వందల తీసుకొంటున్నారు. కేంద్రం పెంచిన డీజల్ పెట్రోల్ ధరలు వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి కేంద్ర పాలకులు వరితోపాటు పద్నాలుగు పంటలకు కనీస మద్దతు ధరలు గత నెలలో ప్రకటించారు. అవి ఏమాత్రం ఆశాజనకంగా లేవు. క్వింటాలుకు వరికి అరవైతొమ్మిది రూపాయలు, జొన్నలకు మూడువందల ఇరవైఎనిమిది, సజ్జలకు నూటయాభై, మొక్క జొన్నలకు నూటయాభై, కందిపప్పుకు నాలుగు వందల యాభై, మినుములకు నాలుగువందలు, పెసర్లకు ఎనభైఆరు రూపాయలు, పొద్దుతిరుగుడుకు నాలుగువందల నలభైఒక్కటి పెంచారు. గతయేడాదితో పోలిస్తే ఇదితక్కువే. వాస్తవంగా ఒక వరి పంటనే తీసుకున్నా క్వింటాలు వరి ఉత్పత్తికి జాతీయ సగటు ఉత్పత్తి వ్యయం మూడువేల నూటముప్పైఐదు రూపాయలుగా రైతు సంఘాలు అంచనా వేస్తున్నాయి. కానీ కేంద్రం తాజాగా వరికి ప్రకటించిన కనీస మద్దతు ధర రెండువేల మూడువందల అరవైతొమ్మిది రూపాయలు మాత్రమే. అలాగే పత్తికి క్వింటాలుకు పదహారువేల రూపాయలు ప్రకటించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదిస్తే కేంద్రం ఏడువేల ఏడువందల పదిరూపాయలకు మాత్రమే పరిమితమైంది. దాదాపు అన్ని పంటలకు ఇదే పరిస్థితని చెప్పొచ్చు. తెలంగాణ ప్రభుత్వం వరికి క్వింటాల్‌కు ఐదువందల రూపాయలు ప్రకటించడం తెలంగాణలోని రైతులకు కొంతలో కొంత ఊరట కల్గించింది. మొత్తం మీద వ్యవసాయంలో లాభాల మాట అటుంచి పెట్టుబడులు వెళ్లని పరిస్థితులు దాపురించాయి. రాబోయే సీజన్‌లో విత్తనాల కొరత ఉండదు, సకాలంలో రుణాలను పంపిణీ చేస్తాం, ఎరువుల సమస్య రానేరాదు, అవసరానికి

ఒక్క మాట

మించి అన్ని గోదాముల్లో నిల్వ ఉంచుతాం, ఏ రైతు విత్తనాలు, ఎరువులకు ఇబ్బంది పడకుండా చూస్తాం, నకిలీ, నాసిరకంపై ఉక్కుపాదం మోపి రైతులు మోసపోకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటామని ఖరీఫ్ ముందు పాలకులు పెద్దపెద్ద మాటలు చెప్పడం ఆనవాయితీ అయిపోయింది. ఆ తర్వాత పరిస్థితి యథాతథమే. ఇదేదో ఈ ప్రభుత్వాలు వచ్చిన తర్వాత మొదలైందని చెప్పడం లేదు. ఏనాటినుంచో జరుగుతున్నది. అందుకే వ్యవసాయం రోజురోజుకు సంక్షోభంలో కూరుకుపోతున్నది. అధికారంలో ఉన్నవారు మాత్రం పైకి ఏమనలేకపోయినా ఇందుకు తాము బాధ్యులం కాదన్నట్లుగా వ్యవహరించడం ఆనవాయితీగా మారిపోయింది. ప్రతిపక్షంలో ఉన్నవారు ఈ ప్రభుత్వం చేస్తున్న హత్యలేనంటూ విమర్శలు కురిపించడం, పరామర్శించడం పరిపాటైపోయింది. వాస్తవంగా రైతుల సమస్యలు కొత్తగా పుట్టుకొచ్చినవి కాదు. నాయకులకు తెలియనివి కూడా కావు. అసలు వ్యవసాయ ప్రణాళిక ప్రారంభం నుండే లోపాలతో మొదలవుతున్నది. వ్యవసాయ, బ్యాంకు తదితర సంబంధితశాఖల ఉన్నతాధికారులు ఖరీఫ్ ప్రారంభానికి ముందే ఒక ప్రణాళికను తయారు చేసి సుదీర్ఘంగా చర్చించి ముసాయిదాను తయారు చేస్తారు. ఎరువులు ఎంత కావాలి? బ్యాంకుల నుంచి రుణాలు ఎంత ఇవ్వాలి? తదితర అంశాలన్నీ చర్చించి, పొందుపరిచి పక్కాప్రణాళిక తయారు చేసి ఆమోద ముద్ర వేస్తారు. అయితే ఈ ప్రణాళికను ఎవరికోసం ఉద్దేశించబడిందో, ఎవరు ఆచరించాలో ఆ రైతులకే తెలియదు. ఆ రైతు ప్రతినిధులకు అందులో ప్రవేశం ఉండదు. వారిని సంప్రదించే పద్ధతి కూడా లేదు. అధికారులు రాత్రింబవళ్లు కష్టపడి తయారు చేసిన ప్రణాళిక వాస్తవంగా సాగుకుచాలా సందర్భాల్లో పొంతన ఉండడం లేదు. వర్షాలు, నీటి ఆధారాన్ని బట్టి ఏయేరకం పంటలు ఎప్పుడు వేయాలి? ఏ విత్తనం వాడాలి. తదితర అంశాలు రైతులే ఆయా ప్రాంతాల పరిస్థితులను బట్టి నిర్ణయించుకుంటున్నారు. అందరూ ఊహించినట్టుగా రోహిణికార్తెలో వర్షాలు ఆరంభమై మృగశిర ఆరుద్ర కార్తెల వరకు చెరువులు, కుంటల్లోకి నీరు వస్తే వేసే వంగడాలు వేరు. ఆ వర్షాలు ఆలస్యమై నీరు సమృద్ధిగా లేకపోతే విత్తేవిత్తనాలు, పంటలు వేరు. ఇలా వర్షాల పరిస్థితులను బట్టి సాగు చేసుకుంటారు. ఇవన్నీ అధికారులకు తెలియంది కాదు. జీతభత్యాలు తీసుకుంటున్నారు కనుక వారిపాటికి వారు ఏవో తయారు చేసి ప్రభుత్వానికి సమర్పిస్తుంటారు. అందుకే క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ ప్రణాళికలకు కొన్ని సందర్భాల్లో సంబంధం లేకుండాపోతుంది. పత్తిపెట్టవద్దు, ప్రాణం మీదకు తెచ్చుకోవద్దని ఎన్ని విధాలుగా చెప్తున్నా కూడా చావో బతుకో పత్తిలోనే తేల్చుకోవాలనే ధ్యేయంతో పత్తిసాగువైపే మొగ్గుచూపుతున్నారు. ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల్లో పత్తి, మిర్చి తదితర వాణిజ్యపంటల రైతులే ఎక్కువ శాతం మంది ఉన్నారనే విషయం రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఇక నకిలీ, నాసిరకం విత్తనాలు రైతుల ప్రాణాలు తీస్తున్నాయి. శ్రమంతా చేసి తలతాకట్టుపెట్టి, పెట్టుబడి అంతా పెట్టిన తర్వాత ఆ విత్తనం నకిలీదో, నాసిరకమై పంట దెబ్బతింటే ఆ రైతు ఒక్కసారిగా కుప్పకూలిపోతున్నాడు. అంతెందుకు గత ఐదేళ్లలో ఏయే విత్తనాల కంపెనీలు ఎన్నివేల క్వింటాళ్లు సరఫరా చేశాయో, వారికున్న మౌలిక వసతులు ఏమిటి? వారుఎక్కడి నుండి విత్తనాలు సేకరించారు? తదితర అంశాలుపరిశీలిస్తే, పరిశోధిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి. ప్రతిసారి ఈ సీజన్‌లో నకిలీ, నాసిరకం విత్తనాలు విస్తృతంగా సరఫరా కావడం అధికారులకు పట్టుబడడం, కేసులు పెట్టడం జరుగుతున్నది. రైతులను మోసం చేసిన వ్యాపార సంస్థలపై చర్యలు తీసుకునేందుకు చట్టాలున్నా అవి దళారులకు ఉపయోగపడే విధంగా ఉన్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాటిని సవరించి రైతులను దగా చేసిన వ్యాపారులను ఉక్కుపాదంతో అణచివేసే విధంగా చట్టాన్ని సవరిస్తామని గత రెండు, మూడు దశాబ్దాలుగా పాలకులు చెబుతున్నా ఇంతవరకు ఆచరణకు నోచుకోలేదు. ఇలాంటి ఎన్నో సమస్యలతో అతలాకుతలమవుతున్న రైతాంగంపై కూలీల కొరత మోయలేని భారంగా తయారైంది. ఉపాధి హామీపథకం ఏమేరకు, ఎంతవరకు ఉపయోగపడిందో ఏమోకానీ వ్యవ సాయరంగంపై తీవ్రప్రభావం చూపుతున్నది. వ్యవసాయరం గం మీదనేకాదు దాని అనుబంధ రంగాలైన పాడి, కోళ్ల పరి శ్రమలపై కూడా తీవ్రంగా పడింది. కేవలం కూలీల కొరతతో సాగు కావాల్సి న దేశవ్యాప్తంగా లక్షలాది ఎకరాలకు చెందిన రైతులు కాడి కింద పెట్టారు. ఎంత సాగు చేస్తే అంత నష్టం అన్నట్లు తయారైంది పరిస్థితి. వ్యవసాయానికి మంగళం పాడేందుకే రైతులు సిద్ధమైతే పరిస్థితి ఏమిటో విజ్ఞతతో ఆలోచించాలి. పొలాలు బీడుపడితే దేశం కడుపు నిండదు. పండించేవారు లేకపోతే పాలించేవారికి ముద్దపుట్టదనే విషయాన్ని విస్మరించకూడదు. •

# ప్రాణాంతక వ్యాధులకు అపరిశుభ్రతే కారణం!

బుగ్గన మధుసూదనరెడ్డి

వర్షాకాలం రానే వచ్చింది, ఇక మనమంతా వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో పాటు మన ఇంటిని, మన ఇంటి పరిసరాలను సైతం అత్యంత శుభ్రంగా పెట్టుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా వుంది. ఎందుకంటే మనం ఈ వర్షాకాలంలో ఏమాత్రం అపరిశుభ్రతకు తావు ఇచ్చినా ఇంటి ఆవరణలోని గుంతలలోను, మనం తీసి పారేసిన వస్తువులలోను మురికినీరు నిల్వ ఉండేందుకు ఏమాత్రం అవకాశం ఇచ్చినా అవి దోమలకు ఆనవాలుగా మారడంతో పాటు అవి మన ఇంటిలో తిష్టవేసి తద్వారా డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, డయేరియా వంటి వ్యాధులు మనపై దాడి చేసి మన రోగ నిరోధక వ్యవస్థను అత్యంత దారుణంగా చేసేందుకు ఎక్కువగా అవకాశం ఉంటుంది. ముఖ్యంగా దోమకాటు వల్ల ప్రబలే డెంగ్యూ వ్యాధి అత్యంత ప్రమాదకరమైనది. ఇది మనకు పొరపాటున సోకితే మాత్రం మనకు తీవ్ర తల నొప్పులు, కండరాల, కీళ్ల నొప్పులు రావడంతో పాటు, విరోచనాలు, వాంతులు, చర్మంపై దురదలు వంటివి ఏర్పడి ఒక్కొక్కసారి ఆ వ్యాధికి సకాలంలో చికిత్స తీసుకోకపోతే అది మనకు ప్రాణాంతకరంగా సైతం మారే ప్రమాదం పొంచి వుంది. ముఖ్యంగా ఈ సీజనల్ వ్యాధులు మన ఇంటిలోని చిన్నారులపై ఎక్కువగా ప్రభావం చూపి వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతూ ఉంటాయి. అదేవిధంగా మన ఆరోగ్యాన్ని అస్తవ్యస్తం, అధోగతిపాలు చేసే ఈ సీజనల్ వ్యాధులు మన దరి



చేరకుండా ఉండాలంటే ఎప్పటికప్పుడు మన చేతులను శుభ్రం చేసుకుంటూ, మన ఇంటిలోకి దోమలు ప్రవేశించడానికి వీలులేకుండా దొంతెరలు, జెట్ వంటివి వాడుకుంటూ తగు జాగ్రత్తలు పాటిస్తే అది మనకు, మన కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణకు ఎంతగానో తోడ్పడుతుంది. అలాకాకుండా మనం తగు జాగ్రత్తలు తీసుకోకుండా ఎలా పడితే ఆలా వ్యవహరించి మన ఆరోగ్యం విషయంలో అత్యంత నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తే మాత్రం అది మొదటికే మోసం వచ్చి డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, డయేరియా వంటి వ్యాధులకు చేజేతులారా మనమే రహదారి చూపి అనవసరంగా ఆయా జబ్బులను కొని తెచ్చుకొని హాస్పిటల్స్ చుట్టూ తిరుగుతూ జేబులకు చిల్లులు పెట్టుకోవాల్సిన దుస్థితి దాపురించడం తథ్యం. ఏదిఏమైనా ఆరోగ్యమే మహాభాగ్యం అని మన పెద్దల నానుడిని ఎల్లవేళలా గుర్తుచేసుకుంటూ ఆరోగ్యాన్ని మరో పదికాలాల పాటు కాపాడుకోవాలంటే మాత్రం ఈ వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులు మన దరి చేరకుండా అత్యంత అప్రమత్తంగా మసలుకోవడం ఇంటికి, వంటికి మంచిది. ఏమైనా ఈ వర్షాకాలంలో ఆరోగ్యం పట్ల ఏమాత్రం అశ్రద్ధ, నిర్లక్ష్యం కనబరచినా సీజనల్ వ్యాధులు చుట్టుముట్టి మనల్ని ఆసుపత్రుల పాలుచేయడంతో పాటు వేలాది రూపాయలు హారతి కర్పూరంలా ఖర్చు అయిపోయి ఆర్థికంగా సైతం చితికిపోయే ప్రమాదం పొంచి వుంది. కాబట్టి పరిశుభ్రత అనే ఆయుధానికి పెద్దపీటవేసి మనతోపాటు మన కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణకు పాటుపడదాం! •

# భారత్‌లో తగ్గిన బాలికల జననాల రేటు



మేకిరి దామోదర్

మన దేశం జనాభా పరంగా ఈ ఏడాది ప్రపంచంలోనే నెంబర్ వన్ (మొదటి) స్థానంలో కొనసాగుతోందని ఐక్యరాజ్య సమితి తెలిపింది. ఈ ఏడాది చివరి కల్లా జనాభా 146 కోట్ల చేరుకుంటుందని అంచనా వేసింది. అయితే జననాల రేటు నిర్దేశిత స్థాయి కంటే దిగువకు పడిపోయిందని వెల్లడించింది. గత నలభై ఏళ్ల తర్వాత తగ్గుముఖం పట్టినట్టు నివేదిక తెలుపుతుంది. భారత్‌లో జననాల రేటు1.9 శాతంగా ఉంది. ఏ దేశంలోనైనా సగటు రీప్లేస్మెంట్ రేటు కనీసం 2.1 శాతంగా ఉండాలి. కానీ భారత్‌లో సంతాన ఉత్పత్తి రేటు పడిపోయింది. జననాల రేటు తగ్గిపోయినప్పటికీ, భారతదేశ జనాభా సంఖ్య నిలకడగా కొనసాగుతుంది. ఇలా ఇంకొన్నాళ్లు కొనసాగి ఆ తర్వాత నుంచి జనాభా తగ్గుదల మొదలయ్యే అవకాశం ఉందని విశ్లేషించింది. మన దేశ జనాభాలో వయసుల వారిగా 68 శాతం జనాభా 15 నుంచి 64 ఏళ్లలోపు వయో వర్గానికి చెందినవారు. ఇది వర్కింగ్ ఏజ్ గ్రూప్, అత్యధిక జనాభా వర్కింగ్ ఏజ్ గ్రూపులో ఉండటం అనేది భారత్‌కు కలిసి వచ్చే అంశం. ఈ వయసులోని వారికి తగినన్ని ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ విధానపరమైన మద్దతు లభిస్తే భారత్ ఆర్థికంగా మంచి పురోగతి సాధిస్తుంది. అలాగే 10 నుంచి 24 ఏళ్లలోపు వారు 26శాతం. 0 నుంచి 14 ఏళ్లలోపు వారు 24శాతం. 10 నుంచి 19 ఏళ్లలోపు వారు 17 శాతం మంది ఉన్నారు. అదేవిధంగా 65 ఏళ్లకు పైబడిన వారు భారత దేశంలో కేవలం 7శాతం మంది ఉన్నారు. ప్రజల ఆయుర్దాయాలు పెరుగుతున్నందున రాబోయే కొన్ని రోజుల్లో 65 ఏళ్ల పైబడిన వయోవర్గంలోని వృద్ధుల సంఖ్య మరింత పెరగవచ్చు. 2025 నాటికి భారతదేశంలోని పురుషుల సగటు ఆయుర్దాయం 71 ఏండ్లు కాగా, మహిళల సగటు ఆయుర్దాయం 74 ఏళ్లుగా ఉంది. మనదేశ మహిళల వల్లే ఈ మార్పు 1971 దశకం నాటికి మనదేశ మహిళల సగటు సంతానోత్పత్తి రేటు ఐదుగురు పిల్లల్ని కనడం. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. మహిళలు సగటున ఇద్దరు పిల్లలకే జన్మనిస్తున్నారు. ప్రెగ్నెన్సీ సమయంలో సంభవించే మరణాలు తగ్గిపోయాయి. ఈ విషయంలో వివిధ రాష్ట్రాలలో కులాలు, ఆదాయ వర్గాలు తేడాలు ఉన్నాయి. సంతానం ఎంతమంది ఉండాలనే దానిపై స్వేచ్ఛగా నిర్ణయం తీసుకునే హక్కు ప్రతి ఒక్కరికి ఉంది. అలాగే తెలంగాణ రాష్ట్రంలో బాలురుతో పోలిస్తే బాలికల జననాలు గణనీయంగా తగ్గుతున్నాయి. 2022లో ప్రతి 1000 మంది బాలురకు 907 మంది అమ్మాయిలు మాత్రమే జన్మించారు. ఈ మేరకు బాలురు, బాలికల జననాల నిష్పత్తి జాబితాలో తెలంగాణ దేశంలో దిగువ నుంచి మూడో స్థానంలో ఉంది. తెలంగాణ



తరువాత బీహార్ (891), మహారాష్ట్ర (906)లు మాత్రమే ఉన్నారు. ఏపీలో ఇది (938)గా నమోదయింది. ఈమేరకు దేశవ్యాప్తంగా 2022లో జనన మరణాల నివేదికను కేంద్ర జనాభా లెక్క విభాగం విడుదల చేసింది. అందులోని ప్రధాన అంశాలు 2022లో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో బాలురు కంటే బాలికల జననాలు ఎక్కువగా ఉన్నవి. ముచ్చటగా మూడు మాత్రమే. ఆ మేరకు ప్రతి వెయ్యి మంది బాలురకు అత్యధికంగా నాగాలాండ్లో 1,068మంది. అరుణాచల్ ప్రదేశ్‌లో 1,036, లద్దాఖ్‌లో1,027 మంది బాలికలు జన్మించారు. కానీ తాజాగా 2023-24లోకి వచ్చేసరికి దేశంలో విద్యావంతులు పెరుగుతున్న లైంగిక వివక్ష, కరడుగట్టిన పితృస్వామ్య భావజాలం సమాజాన్ని వదిలిపోవడం లేదు. దాంతో అబ్బాయిల కంటే అమ్మాయిలు తక్కువ సంఖ్యలో ఉంటున్నారు. 2023-24 జాతీయ సగటు 1000 బాలురుకు/బాలికలు (930)తో పోలిస్తే చాలా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఆడ శిశువుల జననాలు తక్కువే. అవి ఏవంటే (వెయ్యి మంది అబ్బాయిలకు అమ్మాయిల సంఖ్య) లక్షదీవులు 831, అండమాన్ నికోబార్ 832, బీహార్ 882, మహారాష్ట్ర 915, చండీగఢ్ 916, తెలంగాణ 917, హర్యానా 917, ఢిల్లీ 918, నాగాలాండ్ 919, పంజాబ్ 928, దాద్రా, నగర్ హవేలీ, ధమణ్, దీవ్ 924, గుజరాత్ 925, మధ్యప్రదేశ్ 929, మణిపూర్ 929, వెయ్యి మంది అబ్బాయిలకు గాను పైవిధంగా కేంద్ర పాలిత ప్రాంతాలు, వివిధ రాష్ట్రాల్లో అమ్మాయిల వ్యత్యాసం కొనసాగుతుండడం భారత సమాజానికి శ్రేయస్కరం కానే కాదు. (లోకసభలో కేంద్రం వెల్లడించిన వివరాలు) 2022లో తెలంగాణలో వెయ్యి మంది బాలురకు 907 మంది బాలికలతో తక్కువ నిష్పత్తి నమోదయింది. దేశంలో బాలురు 52.4 శాతం ఉంటే, బాలికలు 47.6 శాతంగా ఉంది. ఇలా బాలికల జననాల రేటు తగ్గిపోవడం ప్రమాదకర సంకేతమే. మహిళలను గౌరవించాలి, అన్ని చోట్ల వారికి సమాన అవకాశాలు కల్పించాలన్న ఉపన్యాసాలు మన దేశంలో వినసొంపుగా వినిపిస్తుంటాయి. సమస్త రంగాల్లో స్త్రీల భాగస్వామ్యం పెరగాలని అప్పుడే అభివృద్ధి పథంలో మనం దూసుకుపోతామని ప్రభుత్వాలు నిత్యం ప్రచారం చేస్తుంటాయి. కానీ ముఖ్యంగా సమాజంలో గుణాత్మక మార్పులకు సాహకారం చేసి రాజకీయ రంగంలో స్త్రీల వాటా వారి జనాభాకు తగినట్టుగా ఉందా! ప్రపంచ ఆర్థిక వేదిక తాజాగా విడుదల చేసిన లింగ సమానత్వ సూచి నేటికీ లేదని చెప్తుంది. అమలుకు నోచుకోని మహిళా రాజకీయ రిజర్వేషన్లు చూస్తున్నాం. ఆర్థిక కార్యకలాపాల్లో స్త్రీ, పురుషుల భాగస్వామ్యం, అందుకు లభిస్తున్న అవకాశాలు, విద్య, ఆరోగ్యం, జీవనస్థితిగతులు, రాజకీయ సాధికారత ప్రాతిపదికలుగా 148 దేశాల కేటాయించిన ర్యాంకుల్లో ఇండియా 131 స్థానంలో చతికిలబడింది. ఆధునిక సాంకేతిక యుగంలో కూడా ఇంకా వెర్రితలలు వేస్తున్న లింగ వివక్ష, పురుష ఆధిపత్య చట్రంలోంచి బయట పడలేకపోతున్న సమాజంలో బాలికల నిస్సహాయతకు అర్థం పడుతుంది. సమాజం, ప్రభుత్వాలు బాలికల జననాల రేటు తగ్గి పోతూ స్త్రీ పురుష నిష్పత్తిలో ఆగాధం పెరిగిపోతే సృష్టికి ప్రమాదం. సమానత్వం సుదూర స్వప్నం కారాదు?. దీన్ని నివారించేందుకు అవగాహన, చైతన్యం పెంచు కోవాల్సి న ఉమ్మడి బాధ్యత చాలా ఉంది. •

## 'అల్లూరి' స్వాతంత్ర్య పోరాటం స్వాతంత్రోద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం : సిపి రాజశేఖరబాబు



**విజయవాడ క్రైం,జులై 4,ప్రభాతవార్త:** భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి అల్లూరి సీతారామరాజు అని వీరు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్రోద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమని సిపి రాజశేఖరబాబు అన్నారు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూమాల వేసి ఘనంగా ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి,దాని కోసమే తన ప్రాణాలర్పించిన యోధుడు ఆయన అన్నారు. 27 ఏళ్ళ వయస్సు లోనే నిరక్షరాస్యులు,నిరుపేదలు,అమాయకులు అయిన అనుచరులతో,చాలా పరిమిత వనరులతో బ్రిటీష్ సామ్రాజ్యమనే మహాశక్తిని ఢీ కొన్న అల్లూరి స్వాతంత్ర్య స్ఫూర్తి,పోరాట పటిమను,త్యాగనిరతిని గురించి బడుగు,బలహీన,ఆదివాసి,అణగారిన వర్గాలు అభ్యున్నతి కోసం హక్కుల కోసం చేసిన సేవలను గురించి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ ఇతర పోలీసు అధికారులు,సిఎస్‌బి అధికారులు,సిబ్బంది,సిపిఓ సిబ్బంది,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీపై ప్రజావేదిక



**తిరువూరు, జులై 4, ప్రభాతవార్త :** పలు గ్రామాల్లో గతేడాది కాలంలో జరిగిన పనుల్లో అవతవకలపై సోషల్ ఆడిటర్స్ ఇచ్చిన నివేదికలపై శుక్రవారం తిరువూరు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిపిన ఉపాధి హామీపథకం సామాజిక తనిఖీపై డ్వామా పిడి రాము ఆధ్వర్యంలో అధికారులు ప్రజా వేదిక నిర్వహించి, సమీక్ష మస్టర్‌లో కొట్టివేతలు పనికివచ్చిన కూలీలకు వేతన చెల్లింపులకు పొంతన లేకపోవడంపై పరిశీలన జరిపి అవకతవకలు జరిగాయని నిర్ధారణకు రావడం జరిగింది.

# విజయవాడ వార్త

## స్వాతంత్ర్య సమరయోధునిగా చిరస్థాయిగా నిల్చిపోయిన వ్యక్తి 'అల్లూరి'

**విజయవాడ కార్పొరేషన్,జులై 4,ప్రభాతవార్త :** మన దేశ చరిత్రలో స్వాతంత్ర్య సమరయోధునిగా చిరస్థాయిగా నిల్చిపోయిన వ్యక్తి స్వర్గీయ అల్లూరి సీతారామరాజు అని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని శుక్రవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం లోని కమాండ్ కంట్రోల్ రూం వద్ద మున్సిపల్ కమీషనర్ ద్యానచంద్ర,మేయర్ రాయన భాగ్యలక్ష్మిలు అల్లూరి చిత్రపటానికి పూమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు ధైర్యం,త్యాగం,దేశభక్తి మనకు ఎప్పటికీ పాఠాలుగా ఉంటాయని, అటువంటి మహానుభావునికి నివాళులర్పించడం గర్వకారణమన్నారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో తన ప్రాణాలను అర్పించి దేశానికి అపూర్వమైన స్ఫూర్తినిచ్చిన మహానుభావుడని అల్లూరిని కొనియాడారు. కార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్,పర్యవేక్షణ ఇంజనీర్ పి.సత్యన్నారాయణ,అకౌంట్ ఆఫీసర్ బి.సత్యన్నారాయణ మూర్తి, ఇతర విఎంసి సిబ్బంది పాల్గొని అల్లూరి సీతారామరాజు



చిత్రపటానికి పూమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, ఆయన త్యాగాన్ని స్మరించుకున్నారు.

## అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

**విజయవాడ, జులై 4, ప్రభాతవార్త :** అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా జయహో వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ కొల్లా జయశ్రీ బుడమేరు వంతెన దగ్గర ఉన్న సీతారామరాజు విగ్రహాన్ని పూలమాలలతో అలంకరించి సమీపంలో ఉన్న పేదలకు బిస్కట్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఆ క్రమంలో వారు మాట్లాడుతూ జయహో వాకర్స్ క్లబ్ ఎన్నో సేవా కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ రమాదేవి ట్రెజరర్ బి.ఆంజనేయ రాజు సాయిచందు పాల్గొన్నారు.



## స్ట్రీట్ వెండార్లు తమ పేర్లను నమోదు చేసుకోండి : కమీషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,జులై 4,ప్రభాతవార్త:** రాష్ట్ర హైకోర్టు ఆదేశాల ప్రకారం కార్పొరేషన్ పరిధిలోని స్ట్రీట్ వెండార్స్ (వీధి విక్రయదారుల) సర్వే నిర్వహిస్తున్నామని,ఈ సర్వే పరిధిలోకి రావడానికి కాను స్ట్రీట్ వెండార్స్ తమ పేర్లను సర్వేలో నమోదు చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. నగరంలోని మొత్తం అన్ని వీధుల్లో వ్యాపారాలు చేసుకునే ప్రతి ఒక్కరిని కూడ ఈ సర్వే పరిధి లోకి తీసుకురావడం జరుగుతుందని, గతంలో 17వేల మందికి సంబంధించిన స్ట్రీట్ వెండార్స్ సమాచారం మనకు అందుబాటులో ఉందన్నారు. వీరితో పాటు కొత్తగా స్ట్రీట్ వెండింగ్ చేసుకునేటటువంటి వారిని కూడ ఈ సర్వే పరిధి లోకి తీసుకురావడం జరుగుతుందని,కాబట్టి అందరూ కూడ ఎటువంటి అపోహలకు పోకుండా తప్పనిసరిగా తమ తమ పేర్లను ఈ సర్వేలో నమోదు చేసుకోవాలన్నారు.ఈ స్ట్రీట్ వెండార్స్ సర్వే పరిధి లోనికి వచ్చినటువంటి వారి నుండి రూ.200 కట్టించుకొని ప్రతి వ్యక్తికి గుర్తింపు కార్డు,వెండింగ్ సర్టిఫికెట్‌లను మంజూరు చేయడం జరుగుతుందని, వీరికి ఎక్కడ వ్యాపారం చేసుకోవాలనే అంశం కూడ తెలుపబడుతుందన్నారు. తద్వారా వీరి వ్యాపారాలు ఎటువంటి అడ్డంకులు లేకుండా సజావుగా నిర్వహించుకోడానికి ఈ గుర్తింపు కార్డులు పనిచేస్తాయన్నారు. ఎవరైతే గుర్తింపు కార్డులు లేకుండా వెండింగ్ చేస్తున్నారో వారందరూ కూడ తప్పనిసరిగా ఈ సర్వే పరిధి లోకి రావాలన్నారు. నగరంలోని వార్డు వెల్ఫేర్ సెక్రటరీలు,రిసోర్స్ పర్సన్స్‌ల ద్వారా ఈ సర్వేను నిర్వహిస్తున్నామని, కావున సదరు సిబ్బందికి వివిధ రకాల వ్యాపారాలు చేసుకునే వీధి విక్రయదారులందరూ తప్పనిసరిగా సహకరించాలని కోరారు.

## నేడు ఎంపిపి జనరల్ బాడీ మీటింగ్ : ఎంపిడివో బొజ్జగాని శ్రీనివాసరావు

**ఎ కొండూరు, జులై 4, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండల ప్రజా పరిషత్ జనరల్ బాడీ మీటింగ్ ఈ నెల 5న మధ్యాహ్నం 2 గంటలకు ఎంపిపి కాలసాని నాగలక్ష్మి అధ్యక్షతన మీటింగ్ హాల్లో నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో బొజ్జగాని శ్రీనివాసరావు తెలిపారు. మండల టెరిటోరియల్ కాన్స్‌టెన్సీ మెంబర్స్ (ఎంపిటిసి) సర్పంచ్‌లు ఇంకా ఇతర ప్రజా ప్రతినిధులు వివిధ శాఖలకు చెందిన అధికారులు ఆయా శాకలకు సంబంధించి మండల లెవెల్ ఆఫీసర్లు ప్రోగ్రెస్ రిపోర్టులతో హాజరు కావాలనే ఎంపిడివో బి శ్రీనివాసరావు కోరారు.

## యువకునిపై కత్తులతో దాడి

**ఎ కొండూరు, జులై 4, ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం మైలవరం ఎ కొండూరు తిరువూరు జాతీయ రహదారి-30పై ఎన్టీఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు హరిజనవాడ వద్ద మహిళతో అక్రమ సంబంధం కారణంగా కారులో వెళుతున్న ఒక యువకుడి కొందరు వ్యక్తులు కారును వెంబడించి హైవేపై శుక్రవారం రాత్రి యువకుడిపై దుండగులు దాడిచేసి కత్తులతో పొడిచి పరారయ్యారు. దుండగులు తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన వారుగా భావిస్తున్నారు. ఎ కొండూరు ఎస్సై శుక్రవారం రాత్రి ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. గాయపడిన యువకుడిని 108 అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం తరలించారు. ఈ సంఘటన విషయమై ఎస్సైని శుక్రవారం రాత్రి 8 గంటలకు ప్రబాతవార్త వివరణ కోరగా ఈ ఘటనకు కారణంపై వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు.



## ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులైజ్ చేయాలి

**తిరువూరు, జులై 4, ప్రభాతవార్త :** తిరువూరు ఆర్టీసి డిపో గ్యారేజీలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులు ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రెగ్యులర్ చేయవలసినదిగా నినాదాలు చేస్తూ ధర్నా చేశారు.



## అభివృద్ధికి పెద్దపీట వేస్తూ : సంక్షేమాన్ని అందిస్తోంది కూటమి ప్రభుత్వం

### -గుంటూరు కృష్ణా జిల్లాల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

**కొల్లిపర,జులై 4 ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తూనే..సంక్షేమాన్ని కూడా సకాలంలో అందిస్తోందని గుంటూరు..కృష్ణా జిల్లాల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని శిరిపురంలో తొలిఅడగు కార్యక్రమం నిర్వహించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఆలపాటి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా వచ్చే నెలలో ప్రతి రైతుకు రూ.20 వేలు,అదేవిధంగా కౌలు రైతులకు కూడా వేయటం జరుగుతుందన్నారు.రానున్న అగష్టు 15 వతేదీ నుండి ప్రతి మహిళ కూడా ఈ రాష్ట్రంలో ఎక్కడకు వెళ్ళాలన్నా ఉచిత బస్సు సౌకర్యం కల్పించటానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.నాడు సూపర్‌సిక్స్‌లో చెప్పాయో వాటిని అన్నింటినీ ఖచ్చితంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.జనసేన ,బీజేపీలతో కలసి రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించేందుకు కూటమి పటిష్టంగా ముందుకెళుతుందన్నారు.కార్యక్రమంలో దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి,పోపూరి వెంకటేశ్వరరావు,



శేషగిరి,గుదిబండి గోవర్ధనరెడ్డి,భీమవరపు లంక కోటిరెడ్డి,ఆళ్ళ వీరారెడ్డి,బొల్లు యోగానందచటర్జీ,ఉయ్యూరు శ్రీనివాసరెడ్డి,గోవతోటి పోలేష్,బొంతు చంద్రిక,టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తన పోరాటంతో మన్యం వీరుడు అల్లూరి ప్రజల హృదయాలలో నిలిచారు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,జులై4,ప్రభాతవార్త:** తన పోరాటంతో మన్యం వీరుడు అల్లూరి సీతారామారాజు ప్రజల హృదయాలలో నిలిచారని మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించార. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ఆ వీరుడి ధైర్య సాహసాలను వివరించారు.మన్యం పులి అల్లూరి బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడి, దేశంకోసం ప్రాణత్యాగం చేసి శాశ్వతంగా ప్రజల హృదయాలలో నిలిచిపోయాడని ప్రత్తిపాటి కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, తోట బ్రహ్మస్వాములు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.

## మోహనరంగా ఆశయాలకు అణుగుణంగా నడుచుకోవాలి

### -మాజీ మండల ఉపాధ్యక్షుడు అడపాల నాగేశ్వరరావు

**కొల్లిపైర,జూలై 4 ప్రభాతవార్త:** వంగవీటి మోహనరంగా ఆశయాలకు అణుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని మాజీ మండల ఉపాధ్యక్షుడు అడపాల నాగేశ్వరరావు అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని దావులూరు, చక్రాయపాలెం,అత్తోట గ్రామాలలో వంగవీటి మోహనరంగా జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా నిలబడిన వ్యక్తి వంగవీటి మోహనరంగా అన్నారు. కార్యక్రమంలో డీసీ వైస్ చైర్మన్ తోటా ఏడుకొండలు,ఎంపీటీసీ సభ్యులు బొల్లిముంత వెంకటేశ్వరరావు, అమ్మిశెట్టి హరికృష్ణ, నాయకులు దాసరి నరసయ్య,పటాన్ అల్లాబక్షూ.కనక వీరాస్వామి,ముంగర బుల్లి కోటయ్య పాల్గొన్నారు.

## జులై7 నుండి జీ తెలుగులో ఆటో విజయశాంతి

**విజయవాడ, జులై 4, ప్రభాతవార్త :** జీ తెలుగులో జులై 7 నుండి ప్రారంభమయ్యే సరికొత్త దారావాహిక ఆటో విజయశాంతి సోమవారం నుండి శుక్రవారం వరకు రాత్రి 9.30 గంటలకు ఆసక్తికరమైన మలుపులతో స్వామి వర్షిణి ప్రధాన పాత్రల్లో ప్రేమ త్యాగం భావోద్వేగాలతో కూడి అల్లుకున్న కథతో ప్రసారం కానున్నది.

## అమెజాన్‌లో ఆఫర్ల పండుగ

**విజయవాడ, జులై 4, ప్రభాతవార్త :** అమెజాన్ తొమ్మిదవ ఎడిషన్‌తో మళ్లీ వచ్చింది. ఇది జులై 12 నుండి 14వరకు కొనసాగనున్నది. హార్లీ డేవిడ్‌సన్, యురేకా, బాష్ మరియు ఇంకా ఎన్నో ప్రముఖ బ్రాండ్ నుండి హోమ్, కిచెన్, అవుట్ డోర్ ఉత్పత్తులతో ఇంటిని అప్‌గ్రేడ్ చేయండి.

## ఆసియన్ పెయింట్స్‌పై దర్యాప్తుకు ఆదేశం

**విజయవాడ, జులై 4, ప్రభాతవార్త :** దేశంలోని అతిపెద్ద పెయింట్స్ తయారీదారు ఆసియన్ పెయింట్స్‌పై దర్యాప్తుని ఆదేశించింది. ఆదిత్య బిర్లా గ్రూప్‌కు చెందిన గ్రాసిమ్ ఇండస్ట్రీస్ చేసిన ఫిర్యాదు ఆధారంగా ఈ చర్య తీసుకున్నారు. డెకరేటివ్ పెయింట్స్ విభాగంలో ఆసియన్ పెయింట్స్ తమ ఆధిక్యతను దుర్వినియోగం చేసిందని గ్రాసిమ్ ఆరోపించింది. 90రోజుల్లోపు నివేదిక సమర్పించాలంటూ సిసిఐ డైరెక్టర్ జనరల్‌కు ఆదేశించింది.

## కాలిఫోర్నియా బాదంతో చర్మాన్ని పోషించండి

విజయవాడ, జులై 4, ప్రభాతవార్త : ప్రపంచ చర్మ ఆరోగ్య దినోత్సవం 'చర్మ ఆరోగ్యం లేకుండా ఆరోగ్యం లేదు' అనే నేపథ్యంతో నిర్వహించబడుతుంది. 15 ముఖ్యమైన పోషకాల శక్తి కేంద్రంగా సంపూర్ణ ఆరోగ్యంలో చర్మం యొక్క ప్రాధాన్యతను ఇది నొక్కి చెబుతుంది.

## పనితీరు శక్తి ఖచ్చితత్వం

**విజయవాడ, జులై 4, ప్రభాతవార్త :** ఒప్పో ఇండియా రెనో 14 సిరీస్‌ను ప్రారంభించింది. ప్రతి ఫీచర్‌లో పనితీరు శక్తి ఖచ్చితత్వాన్ని కోరుకునే వినియోగదారులకు పూర్తి స్మార్ట్‌ఫోన్ అనుభవాన్ని అందిస్తుంది. రెనో14, రెనో14ప్రోలో లాస్‌లెస్ 3.5 ఎక్స్ ఆప్టికల్ జూమ్ ప్లస్ 120 ఎక్స్ వరకు డిజిటల్ జూమ్ అధునాతన ఎఐ ఎడిటింగ్ సాధనాలతో ఒప్పో వినియోగదారులు తమ జీవితాలను ఎలా సంగ్రహించాలో సవరించాలో పంచుకోవాలో మారుస్తుంది.

## మంగళగిరిలో సుపరిపాలనలో తొలిఅడుగు

### ఇంటింటికీ వెళ్లి చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించిన నేతలు

**మంగళగిరి,జులై4,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, దీనికోసం ఆయన అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ



అన్నారు. పట్టణంలోని 21, 22వార్డులలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజా సమస్యలపై ఆరా తీశారు. పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పంచుమర్తి అనురాధ మాట్లాడుతూగత వైసీపీ ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసంతో రాష్ట్రం పూర్తిగా నాశనమైందని, కూటమి ప్రభుత్వం రాకతో ఇప్పుడిప్పుడే ఆర్థికంగా ఎదుగుతూ రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారన్నారు.రాబోయే నాలుగేళ్లల్లో కూటమి ప్రభుత్వం చేయనున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఈఏడాది సుపరిపాలన అంతా జనరంజకమేనని, అభివృద్ధి, సంక్షేమమే సుపరిపాలన తొలిఅడుగు నినాదంతో ఇంటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని శ్రీకారం చుడుతున్నామన్నారు.ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేని వైసీపీ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు అసత్య ప్రచారాలు ప్రారంభించిందని, దీనిని ప్రతి టీడీపీ కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్య, టీటీడీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, పట్టణ ఉపాధ్యక్షులు వాసా పద్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, గోవాడ దుర్గారావు పాల్గొన్నారు.

## ఏడాది పాలనలో ఎన్నికల హామీలు అమలు చేయడంలో తెదేపా విఫలం : అంబటి

మంగళగిరి, జూలై 4, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారికం చేపట్టి సంవత్సరం గడిచినా ఇంకా తన మేనిఫెస్టోని అమలు చేయలేదని రాష్ట్ర ప్రజలను మోసం చేసారని వైఎస్ఆర్సిపి అధినాయకత్వం రికాల్ చంద్రబాబు మేనిఫెస్టో అని కార్యక్రమానికి శ్రీకారం చేపట్టినది అందులో భాగంగా మంగళగిరి నియోజకవర్గ కేంద్రంలో పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ వైయస్సార్ సిపి సమన్వయకర్త దొంత రెడ్డి వేమారెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబు షూరిటి మోసం గ్యారెంటీ కార్యక్రమం ను



శుక్రవారం నిర్వహించారు పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు నాయకులు సభనుద్దేశించి మాట్లాడారు .వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడిగా అంబటి రాంబాబు సభనుద్దేశించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పరిపాలన పట్ల ప్రజలు తీవ్రమైన ప్రజా వ్యతిరేకత .అసంతృప్తిని మూటకట్టుకుందని సుపరిపాలన పేరును ప్రజలు హర్షించటంచడం లేదని తెలియజేశారు .అధికార ప్రభుత్వం కక్షపూరిత పాలన సాగిస్తుందని వివరించారు.ఈ మంగళగిరి నియోజకవర్గం గతంలో రెండు సార్లు వైఎస్ఆర్సిపి పార్టీ గెలిచిందని మూడోసారి కూడా గెలిచి చూపిస్తామని తెలియజేశారునియోజకవర్గ సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి మాట్లాడు తూ మహిళలకు ఉచిత బస్సు హామీ నెరవేర్చ లేదని చంద్రబాబు బడాబాబులకు దోచిపెట్టడం తప్ప సామానుల సంక్షేమం పట్టదని వ్యాఖ్యా నించారు నిరుద్యోగ అన్నదాత సుఖీభవ పథకాలు ఇంకాఅమలు నోచుకోలేదని రైతుల వద్ద ధాన్యం కొనకుండా మొండి చేయి చూపు తున్నారని అన్నారు మాజీ పార్లమెంట్ సభ్యులు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ 2014లో అబద్దాలతో చంద్రబాబు గెలిచారని మరల 2024 మరోసారి చంద్రబాబు అబద్దాలతో గెలిచి రాష్ట్ర ప్రజలు ఓడించారని విమర్శించారు నారా లోకేష్ వచ్చిన మెజారిటీ చూస్తే ఆపార్టీ వాళ్లకే ఎలా వచ్చిందో తెలియట్లేదని ఇదంతా ఇ వి యం మేనేజ్మెంట్ అని లోలోపల సంబర పడుతున్నారు మున్సిపల్ ఎన్నికలు పెడితే వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ తప్పక గెలుస్తుందని చాలెంజ్ చేశారు.

## నూటా ఎన్నికలకు కుదరని రాజీ

### - 4 పోస్టులు ఏకగ్రీవం - మూడు పోస్టులకు ఎన్నికలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై4,ప్రభాతవార్త:** వర్సిటీ అధ్యాపక సంఘం (నూటా) 2025-26 ఏడాదికి కొత్త అసోసియేషన్ ఏర్పాటు ఎన్నికలు అనివార్యమయ్యాయి. నిన్న నామినేషన్లు వేసిన వారిలో ఎవ్వరు కూడా వారి నామినేషన్‌లు విత్‌డ్రా చేసుకోలేదు. దీంతో ఎన్నికలు నిర్వహించాల్సి వస్తుందని ఎన్నికల అధికారి ప్రొఫెసర్ యస్.మురళీమోహన్ తెలిపారు. ప్రెసిడెంట్, సెక్రటరి, ట్రెజరర్ పోస్టులకు రెండు ప్యానల్స్ నుంచి అధ్యాపకులు నామినేషన్‌లు దాఖలు చేశారు. మిగిలిన పోస్టుల్లో వైస్ ప్రెసిడెంట్ గా ఆచార్య యం.సుబ్బారావు (కెమిస్ట్రీ), జాయింట్ సెక్రటరిగా ఆచార్య డి.రామచంద్రన్, సైన్స్ విభాగాల ప్రతినిధులుగా డాక్టర్ పి.సుధాకర్ (బయోటెక్నాలజీ) డాక్టర్ డి.లావణ్య ( కంప్యూటర్ సైన్స్), ఆర్ట్స్ కోర్సుల ప్రతినిధులుగా ఆచార్య వై.అశోక్‌కుమార్ (అంబేద్కర్ చైర్), ఆచార్య వి.తులసీదాసు ( హెచ్‌ఆర్‌యం)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా వీరి ఎన్నికల అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. కాగా సుమంత్‌కుమార్ ప్యానల్ అభ్యర్థులు వారి నామినేషన్‌లు విత్‌డ్రా చేసుకోకపోవడంతో ఎన్నికలు జరుగనున్నాయి. ప్రెసిడెంట్ హోదాకి బరిలో ఆచార్య పి.బ్రహ్మాజీరావు, ఆచార్య పాలకమండలి సభ్యులు కె.సుమంత్ కుమార్‌లు ఉన్నారు. అలాగే సెక్రటరీ పోస్టుకు ఆచార్య యం.త్రిమూర్తిరావు, ట్రెజరర్ పోస్టుకు ఆచార్య సిహెచ్. లింగారాజులు పోటీలు ఉండగా ఈ రెండు పోస్టుల్లో ఉన్న ఇద్దరిని ఢీ కొనేందుకు పాలమండలి సభ్యుడు ఆచార్య జగదీష్ నాయక్ పోటీలో ఉన్నారు.

## ఏఎన్‌యు బియిడి ఫలితాలు విడుదల

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై4, ప్రభాతవార్త:** వర్సిటీ పరిధిలో బియిడి కోర్సుకు మార్చి/మే నెలల్లో జరిగిన మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షల ఫలితాలను సిఇ ఆలపాటి శివప్రసాదరావు శుక్రవారం విడుదల చేశారు. మార్చిలో జరిగిన మొదటి సెమిస్టర్ లో 7301మందికి 5760మందిబ మే నెలలో జరిగిన స్పెషల్ బియిడి 92మందికి 75మంది, మార్చిలో జరిగిన బియిడి (స్పెషల్ హెచ్ఐ, యంఆర్) కోర్సులో 34మందికి 32మంది ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. రీవాల్యూయేషన్‌కు రూ.1860లను, పర్సనల్ వెరిఫికేషన్/ జవాబుపత్రాల జిరాక్స్ కాపీలకు రూ.2190 లను ఈనెల 14వ తేదీలోగా చెల్లించి దరఖాస్తులను ఈ 15వ తేదీలోగా వర్సిటీకి అందేలా పంపాలని సూచించారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగా

### -ఏపిఐడిసి చైర్మన్ డేగల ప్రభాకర్

**గుంటూరు క్రైమ్,జూలై 4,ప్రభాతవార్త :** ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప నాయకుడు వంగవీటి మోహనరంగా అని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్ అన్నారు.రంగా జయంతిని పురస్కరించుకొని పాతగుంటూరు ఆంజనేయస్వామి గుడి వద్దనున్న రంగా విగ్రహానికి చైర్మన్ డేగల పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పిం చారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రంగా ప్రజల మనిషి, పేదల నాయకుడు అని కొనియాడారు. రంగా కేవలం ఒక సామాజిక వర్గానికి చెందిన నేత మాత్రమే కాదని,బడుగు బలహీన వర్గాల వెన్నంటి నిలిచి వారికి అండగా నిలిచారని పేర్కొన్నారు.కార్యక్రమంలో యర్రంశెట్టి వేణు,యర్రగోపు నాగేశ్వరరావు,యడ్ల నాగమల్లేశ్వరరావు,ఇర్రి సాయి,తోట అక్కి,కోగలని సుబ్బారావు,అల్లం బాజీ,రాగం సదాశివరావు, పొన్నెగంటి శ్రీను,మాసన ప్రభు,చెన్నంశెట్టి చక్రపాణి,జెడ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తొలి అడుగు..ప్రగతికి ముందడుగు

-సుపరిపాలనతో ప్రతి ఇంటా సంతోషాలు
-సూపర్ సిక్స్ పథకాలు చెప్పినట్టే 90శాతం పనులు
-తల్లికి వందనంతో బిడ్డ చదువులకు భరోసా
-సుపరిపాలన-మన ఎమ్మెల్యే తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్

గుంటూరు తూర్పు, జులై 4 (ప్రభాతవార్త) : సుపరిపాలన-మన ఎమ్మెల్యే తొలి అడుగు అంటూ ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్‌కు అన్ని ప్రాంతాల నుంచి బ్రహ్మరథం పడుతున్నారు. గత ఐదేళ్లలో రోడ్లు లేక, నీళ్లు రాక, కాలువలు పూడికలు తీయక అవస్థలు పడిన ప్రజలకు కేవలం ఏడాది కాలంలోనే అన్ని మౌలిక వసతులు కల్పించిన ప్రభుత్వాన్ని నిండు మనస్సుతో ఆహ్వానిస్తున్నారు. సుపరిపాలన మన ఎమ్మెల్యే తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గుంటూరులోని 53వ డివిజన్‌లో ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. తొలుత స్థానిక ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఎల్లప్పుడూ ప్రజల వెంట నడిచే నాయకుడు మరోసారి పండుగలా కదిలి రావడంతో ఆప్రాంత ప్రజలు పులకించి పోయారు. అక్కా బాగున్నావా నీళ్లు సమయానికి వస్తున్నాయా, తల్లికి వందనం డబ్బులు పడ్డాయా అంటూ ఎమ్మెల్యే నసీర్ ఆప్యాయంగా పలకరించారు. ఆ ప్రాంతంలో తల్లికి వందనం నిధులు పడిన తల్లిదండ్రులు మకు కూడా పథకం అందించిన పిల్లలను సంతోషంగా పాఠశాలలకు పంపిస్తున్నామని తెలిపారు. ఏడాది నుంచి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటు న్నామని, దీంతో గుంటూరు తూర్పు నియోజక వర్గంలో కాలనీల రూపురేఖలు మారుతున్నాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఏ ఒక్కరూ అనారోగ్య కారణంగా ఇబ్బందులు పడకూడదనే మహోన్నత లక్ష్యంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకుంటున్నామని తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు మూడు 200మందికి రూ.2.50కోట్ల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించామని వెల్లడించారు. అన్న క్యాంటీన్ల ఏర్పాటుతో నిరుపేదలకు కడుపు నిండా అన్నం పెడుతున్నామన్నారు. గత వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను పూర్తిగా అధిగమించి ప్రగతికి ముందడుగు వేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గుడిమెట్ల దయారత్నం, కార్పొరేటర్ భారతి, గోళ్ళ ప్రభాకర్, గొట్టిపాటి బాబు, బాబూరావు, గుడిపల్లి వాణి, కిషోర్, రమేష్, రసూల్, బాలాజీ, తిరుపతిరావు, శివయ్య, శ్యామ్, రవిశంకర్, మాల్యాద్రి, వెంకటేశ్వర్లు, భాషాఖాన్, ఆరోగ్యరావు, మోషే, జయరావు తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగుతుంది

### -నూజెండ్ల తెదేపా నాయకులు

నూజెండ్ల, జులై4,ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని మండలంలోని ముప్పరాజువారిపాలెం గ్రామంలో మండల తెదేపా నాయకులు శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు లగడపాటి వెంకట్రావు, క్లస్టర్ ఇంచార్జ్ బమ్ము అంజిరెడ్డి, గంగినేని ఆంజనేయులు, బొట్ల అంజయ్య, మరిడి సురేష్, లగడపాటి సూరిబాబు, ఎస్.శ్రీను, వీర్ల వెంకటస్వామి, బేతపూడి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## వయోజన విద్య పర్యవేక్షకునిగా కన్నెబోయిన వెంకటేశ్వర్లు బాధ్యతలు

వినుకొండ, జులై4,ప్రభాతవార్త: నర్సరావుపేట డివిజన్ వయోజన విద్య పర్యవేక్షకుడిగా కన్నెబోయిన వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా యర్రగొండపాలెం నుంచి ఎన్టార్టీ డివిజన్‌కు రావడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టార్టీ డివిజన్ పరిధిలోని 7 మండలాలైన వినుకొండ,నూజెండ్ల, బొల్లాపల్లి, ఈపూరు, మాచర్ల నియోజకవర్గంలోని కారంపూడి,దుర్గి, వెల్దుర్తి మండలాల్లోని వయోజనుల విద్యకు ఉల్లాస్ ఫేజ్2 కార్యక్రమం ద్వారా చేపట్టడం జరుగుతుందని తెలిపారు.



## అల్లూరి సీతారామరాజు దేశభక్తి నేటి యువతకు స్ఫూర్తి

కొల్లూరు, జులై 4 (ప్రభాతవార్త) : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం స్వతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సభను స్థానిక శాస్త్రి మెమోరియల్ ఐటిఐ కళాశాలలో నిర్వహించారు. కొల్లూరు సీతారామరాజు చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు కొల్లూరు మండల ఎస్సై జానకి అమరేశ్వర్ పూలమాలలు వేసిన ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొల్లూరు ఎస్సై జానకి అమరేశ్వర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు పోరాట పటిమను త్యాగనిరతిని నేటి విద్యార్థి లోకం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదులు దేశాన్ని దేశ ప్రజలను పట్టిపీడిస్తూ ఎదురు తిరిగిన వారిని కాల్చి చంపుతున్న రోజులలో చదువులేని అతి సామాన్యమైన ప్రజలను కూడా గట్టి బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా అల్లూరి సీతారామరాజు పోరాడారని గుర్తు చేశారు. నాడు అల్లూరి సీతారామరాజు కాంక్షించిన స్వాతంత్ర్యం సిద్ధించింది కానీ స్వాతంత్ర్య ఫలాలు ప్రజలందరికీ సమానంగా అందడం లేదని ముఖ్యంగా విద్య కార్పోరేట్ శక్తుల చేతులలో బందీగా మారిందని ఫలితంగా పేదలకు విద్య, సౌకర్యాలు అందే పరిస్థితి కొరవడుతున్నాయని అన్నారు. విద్యార్థులు దేశభక్తి భావాలు కలిగి ఉండాలి, సౌకర్యాలు అందే పరిస్థితి కొరవడుతున్నాయని అన్నారు. విద్యార్థులు దేశభక్తి భావాలు కలిగి ఉండాలి, సామాజిక సమస్యలపై గొంతు విప్పాలని, భవిష్యత్ నాయకులుగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పి.మనోజ్‌కుమార్, బొనిగల సుబ్బారావు, కళాశాల సిబ్బంది రాజేష్, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



## వినుకొండను కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా మారుస్తాం

### పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గర్నెపూడి అలెగ్జాండర్

వినుకొండ, జులై4,ప్రభాతవార్త: వారు మాట్లాడారు. ఇటీవల ఏపీ వినుకొండ నియోజకవర్గంలో సీసీ చీఫ్ వై.ఎస్ షర్మిలరెడ్డి చేసిన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి క రాష్ట్ర పర్యటనకు ప్రజలు బ్రహ్మ



ంచుకోటగా మారుస్తామని పల్నాడు రథం పట్టారని అన్నారు. పర్యటన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయవంతం చేయడానికి కృషి గర్నెపూడి అలెగ్జాండర్, వినుకొండ చేసిన ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కుడు, కార్యకర్తకు ప్రత్యేక కృతజ్ఞతలు ఇంచార్జి బోయపాటి రామాంజ తెలిపారు. కార్యక్ర మంలో నాయ నేయులు అన్నారు. శుక్రవారం కులు కుసు రెడ్డిబోయిన ప్రసన్న కుమార్, పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పిడుగు విజయ్, అడపాల శ్రీనివా జరిగిన సమావేశంలో ఈ మేరకు రావు, రవి, మణి పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో రోశయ్య జయంతి వేడుకలు

తెనాలి, జులై 4 (ప్రభాతవార్త) : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మాజీ తమిళనాడు గవర్నర్ దివంగత కొణిజేటి రోశయ్య 92వ జయంతి వేడుకలను ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బోసురోడ్డులోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి



అమ్మవారి దేవస్థాన ప్రాంగణంలో నూకల వెంకట వేణుగోపాలరావు, నంబూరి వెంకట కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొణిజేటి రోశయ్య విగ్రహానికి శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థాన సత్రం కమిటీ మరియు పట్టణ ప్రముఖులు, పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు, జిల్లా నాయకులు, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు అందరి సమక్షంలో దివంగత కొణిజేటి రోశయ్య విగ్రహానికి పాలు మరియు పూలతో అభిషేకాలు, పూలమాలలు సమర్పణ చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రోశయ్య చేసిన సేవలు, ఆయన పాలనాదక్షత, నిశ్వార్థ సేవ లక్షణాలను గుర్తు చేసుకున్నారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

నూజెండ్ల,జులై4,ప్రభాతవార్త: మండలకేంద్రమైన నూజెండ్ల మండల పరిషత్ కార్యాలయం నందు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలను ఘనంగా శుక్రవారం నిర్వహించారు. సీనియర్ అసిస్టెంట్



శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎంపీడీవో పావులూరి ఉమాదేవి ముఖ్య అతిథిగా పాల్గొని అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్య చరిత్రలో మన్యంలో అల్లూరి సాగించిన పోరాటం అద్వితీయమని కొనియాడారు. కార్యక్రమంలో నర్సరావుపేట డివిజన్ వయోజన విద్య పర్యవేక్షకుడు కన్నెబోయిన వెంకటేశ్వర్లు, మండల కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, జూనియర్ అసిస్టెంట్ భారతి, కంప్యూటర్ ఆపరేటర్ మోహన్, పంచాయతీ కార్యదర్శి నాగూర్‌వలి, కోటేశ్వరరావు, టెక్నికల్ అసిస్టెంట్ భాస్కర్‌రెడ్డి, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసాయినాథ సన్నిధానంలో గురుపూర్ణిమ ఉత్సవాలు

గురజాల కంబాలెం, జులై 4,ప్రభాతవార్త : స్వామి నికరిద్యానగర్‌లోని శ్రీసాయినాథ సన్నిధానంలో గురు పూర్ణిమ ఉత్సవాలు నేడు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 5గంటలకు సాక్షాత్ సాయినామ ప్రారంభంగా అఖండ దీపావిష్కరణ,పూజా కార్యక్రమం నిర్వహించారు. వారం రోజులపాటు ఈ దీపం సాయినామంతో పాటు నిరంతరాయంగా కొనసాగుతుంది. అంగలకుదురు సాయి భజన మండలి వారి సాయినామం మరియు సాయి భజనలతో మందిరం మారుమోగింది. పెద్దలు భక్తులు సాయినాథుని దర్శించుకున్నారు.

## నిజమైన కాంగ్రెస్ వాది రోశయ్య

### నివాళి అర్పించిన డాక్టర్ చందు సాంబశివుడు

తెనాలి, జులై 4 (ప్రభాతవార్త) : రాజకీయ చాణుక్యుడిగా పేరుగాంచిన కొణిజేటి రోశయ్య నిజమైన కాంగ్రెస్ వాదని తెనాలి నియోజకవర్గ మార్గదర్శకుడని, ఎమ్మెల్యేగా ఎమ్మెల్సీగా, లోకసభ సభ్యుడిగా రాజ్యసభ సభ్యుడిగా నాలుగు చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించిన



కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ చందు సాంబశివుడు పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మాజీ తమిళనాడు గవర్నర్, దివంగత కొణిజేటి రోశయ్య 92వ జయంతి సందర్భంగా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చందు సాంబశివుడు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ చందు సాంబశివుడు మాట్లాడుతూ రాజకీయాల్లో వార్డు మెంబర్ స్థాయి నుండి ముఖ్యమంత్రి గవర్నర్ స్థాయి వరకు ఎదిగిన కొణిజేటి రోశయ్య మనందరికీ రోశయ్య నేటితరం రాజకీయ నాయకులకి ఆదర్శమని, అంతే కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పదహారు సార్లు రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన రాజకీయ చాణుక్యుడని డాక్టర్ సాంబశివుడు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొన్నూరు సూర్యశేఖర్‌రావు, ఉపాధ్యక్షుడు గుర్రపు ద్వారకా శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్లపూడి బుల్లియ్య, పెనుకొండ శివకుమార్, బీమా రమేష్, స్టీవెన్‌బాబు, కోటేశ్వరరావు, రాయప్ప, ఆంజయ్య, వీరాస్వామి, నాగూర్, కార్తిక్, పూలె రామ్, సాయి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దుచేయకుంటే ప్రజలు సర్వం కోల్పోయేవారు : ప్రత్తిపాటి

యడ్లపాడు, జులై 4, (ప్రభాతవార్త) : గత పాలకుల లోపభూయిష్టసర్వే వల్ల భూ సర్వే సమస్యలు ఉత్పన్నమయ్యాయని, సంవత్సరంలో చేసిన మంచిని ప్రజలు గమనించాలని, జగనుల్లో మంచిని స్వాగతించాలని, వైసీపీ తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేయకుంటే ప్రజలు ఆస్తులు, భూములు కోల్పోయి రోడ్డున పడేవారని శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మండల పరిధిలోని కారుచోల, గుత్తావారిపాలెం గ్రామాలలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికి తెలుగు దేశం కార్యకర్తలతో ఆయన పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం సుదీర్ఘకాలం అధికారంలో ఉండటం చంద్రబాబు సమర్థ నాయకత్వం రాష్ట్రానికి, ప్రజలకు శ్రీరామరక్ష అంటూ వైసీపీకి పెద్ద శిక్ష అని అన్నారు. గుత్తావారిపాలెంలో 15లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు, డ్రైనేజీలు, కారుచోలలో 25లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణం, గ్రామ సచివాలయం, ఆరోగ్య కేంద్రం మరమ్మత్తుల పనులకు గ్రాముస్తులతో కలిసి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పాలకుల విధ్వంసం, దుర్మార్గపాలన తాలూకా చేదు జ్ఞాపకాల నుంచి రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుం టోందన్నారు. గుత్తావారిపాలెంలో ఒక్కపని చేయకపోయినా



గ్రామస్థులు ముక్కు మొఖం తెలియనివారికి ఓట్లు వేసి తప్పుచేశారని, ఎక్కడి నుంచో వచ్చిన వారికి ఓట్లు వేయడం ఎంతవరకు న్యాయమో ప్రజలే ఆలో చించుకోవాలన్నారు. చంద్రబాబును వద్దనుకు న్నందుకు రాష్ట్రం, ప్రజలు ఐదేళ్లు దారుణమైన దుస్థితి అనుభవించారని, అధికారంతో ప్రజల ప్రభుత్వం ఆస్తుల కాజేయడం తప్ప గత పాలకులు చేసిందేమీ లేదన్నారు. తమకు గిట్టనివారి భూముల్ని కావాలనే నిషేధిత భూముల



జాబితాలో చేర్చి ఇబ్బందులకు గురిచేశారన్నారు. ఇలాంటి ఎన్నో సమస్యలు, కష్టాల నుంచి ప్రజలు ఏడాదిలో ఊపిరి పీల్చుకొని, ప్రశాంతంగా జీవిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో పొగాకు నిల్వలను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయించే బాధ్యత నాదన్నారు. తాగు నీటి సమస్యను అధిక మించటానికి తీర్మానాలు చేయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నెల్లూరి సదాశివ రావు, కందిమళ్ల రఘురామారావు, కామినేని సాయిబాబు, జువ్వాజి మదన్ మోహన్, ముద్దన నాగేశ్వరరావు, కోటయ్య, షేక్ గోరే, సాంబశివ రావు, గుత్తా వెంకటేశ్వర్లు, పోపూరి వెంకయ్య, శివరామకృష్ణ, కందుల రమణ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా సిఆర్ కళాశాల వ్యవస్థాపకులు

## చుండి రంగరాయకులు వర్ధంతి

నాదెండ్ల, జులై4,ప్రభాతవార్త: మండలంలోని గణపవరం గ్రామంలో ఉన్న చుండి రంగనాయకులు కళాశాల వ్యవస్థాపక అధ్యక్షులు చుండి రంగరాయకులు వర్ధంతిని పురస్కరించు కొని కళాశాల ఆవరణలో శుక్రవారం ఆయన విగ్రహానికి పాలకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు చుండి వేణుగోపాల్, చుండి రంగనాయకులు, ఆర్సన్ఆదిత్యలు పూలమాలలు వేసి ఘన



నివాళులు అర్పించారు అదేవిధంగా కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ మానం శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ ఎంపి మనోహర్, వైస్ ప్రిన్సిపల్ చెన్నుపాటి చైతన్య, ఇంటర్ ఇన్‌చార్జి నిరంజన్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని చుండి రంగనాయకులు చిత్రపటానికి నివాళులు అర్పించారు.

## ఏయంజలో జరిగిన జాబ్‌మేళాలో 100మంది విద్యార్థులు

### వివిధకంపెనీలలో ఉద్యోగాలకు ఎంపిక

చిలకలూరిపేటటౌన్, జులై4,ప్రభాతవార్త: పట్టణంలోని ఏయంజి ప్రాంగణంలో శుక్రవారం జరిగిన జాబ్‌మేళాలో మూడు 15 కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా



ఎలక్ట్రీషియన్, సివిల్, మోటార్ మెకానిక్, వెల్డర్, తదితర ట్రేడ్‌లకు చెందిన 200మంది అభ్యర్థులు ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూకు హాజరయ్యారు. వీరిలో 100మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. 30మంది అమర్‌రాజ కంపెనికి, 10మంది ఎల్అండ్‌టికి, 10మంది ఎల్‌జి సర్వీసెస్, 15మంది క్యాప్లన్ కన్సల్టెన్సీ, 10మంది డైకిన్, 10మంది ఎస్ఎస్ఎల్‌కు ఎంపికయ్యారు. వీరందరికి ఆయా కంపెనీల సిఈఓలు నియామకపత్రాలను అంద చేశారు. ఏయంజి డైరక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ మహంతి ఆదేశాల మేరకు ఐటిఐ ప్రిన్సిపల్ మణిదీపక్ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## ఘనంగా స్వర్గీయ వంగవీటి మోహనరంగా 78వ జయంతి వేడుకలు

కారంపూడి, జులై 4 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కారంపూడి పట్టణంలోని రంగా సెంటర్లో స్వర్గీయ వంగవీటి మోహనరంగా 78వ జయంతిని ఘనంగా నిర్వహించారు. బడుగు బలహీన వర్గాల



ఆశాజ్యోతి పేదల పెన్నిధి రంగా రంగా విగ్రహానికి కొబ్బరికాయలు కొట్టి, పూలమాలలు వేసి నేతలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కారంపూడి కాపు సంఘం పెద్దలు, యువత పాల్గొన్నారు. అనంతరం పెద్దలు రంగా జీవిత చరిత్ర, ఆయన పోరాటం, సామాజిక సేవలు, రంగా ఆశయాలు, విలువలు, సామాన్యుడి హక్కుల కోసం ఆయన పోరాటం గురించి వివరించారు. అనంతరం ఆయన విగ్రహానికి గజమాల వేసి జోహార్ వీఎం రంగా అని నినాదాలు చేసుకుంటూ, పెద్దలు, యువత కేకు కట్ చేసి 78వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువత, పెద్దలు పాల్గొన్నారు.

## ఏపీఆర్‌డీసీలో అతిథి అధ్యాపక పోస్టులకు ఇంటర్వ్యూలు

విజయపురిసౌత్, జులై 4 ప్రభాతవార్త: నాగార్జునసాగర్ విజయపురిసౌత్‌లోని ఆంధ్రప్రదేశ్ గురుకుల డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు ఈ నెల 11వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డా॥ ఎస్.నయీమ్‌ఖాన్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను, సర్టిఫికెట్లను కాలేజీ మెయిల్‌కి పంపించి ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. సంస్కృతం 1, హిస్టరీ 1, కామర్స్ (కామర్స్, కంప్యూటర్ అప్లికేషన్స్) 2, కంప్యూటర్ సైన్స్ 2, కెమిస్ట్రీ 1, జువాలజీ 1 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. సంబంధిత సబ్జెక్టులో కచ్చితంగా 55 శాతం మార్కులు ఉండాలి. యూజీసీ నెట్, ఏపీ సెట్, పీహెచ్‌డీ, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఇంగ్లీషు మీడియంలో పాఠాలు చెప్పేవారు మాత్రమే అర్హులన్నారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈ నెల 11వ తేదీన ఉదయం 10 గంటలకు కళాశాలలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ప్రిన్సిపల్ తెలిపారు. మరిన్ని వివరాలకు 8688169290 ఫోన్‌నంబర్లలో సంప్రదించాలన్నారు.

## మన్నెం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి నివాళులు అర్పించిన చిలకలూరిపేట రోటరీక్లబ్ సభ్యులు

చిలకలూరిపేట, జులై4,ప్రభాతవార్త: మన్నెం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని చిలకలూరిపేట రోటరీక్లబ్



ఆధ్వర్యంలో క్లబ్ డైరక్టర్లు శుక్రవారం నరసరావుపేట సెంటర్ వద్దనున్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిలకలూరిపేట రోటరీక్లబ్ మాజీ అధ్యక్షుడు, సీనియర్ కళాశాల విశ్రాంత చరిత్రోపన్యాసకులు తోటకూర వెంకటనారాయణ అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర్య పోరాటంలో జరిగిన ఘట్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఉప్పుటూరి ప్రసాద్, కార్యదర్శి బోడి రామ సుబ్బారావు, డైరక్టర్లు ముత్తినేని వెంకటేశ్వర్లు, కందిమళ్ల అంజిబాబు, కాపు వెంకట్రావు, ఓబూరి సాంబ శివరావు, అడుసుమల్లి మోహన్‌రావు, గుడిపల్లి సాంబశివ రావు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. అదే విధంగా గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి సంఘాల



నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి శ్రీనివాస్ మాట్లాడుతూ అల్లూరి మన్యం ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడి 27 ఏళ్ల చిన్నవయసులోనే ప్రాణత్యాగం చేసిన విప్లవ జ్యోతి అని కొనియాడారు. రెండు సంవత్సరాల పాటు బ్రిటిష్వర్లకు కంటిమీద కునుకు లేకుండా చేసిన అల్లూరి ప్రజల కోసం ప్రాణత్యాగం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు బి చినకూయక్, వి కోటానాయక్, పి వెంకటలుబ్బోడు, యం వెంకటేష్‌నాయక్, ఆర్ హరినాయక్, బి శివనాయక్, డి వెంకట్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

చిలకలూరిపేట, జులై4,ప్రభాతవార్త: వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో వివేకానందుని 123వ వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పాత శ్రీరాముల కాంప్లెక్స్ వద్దనున్న వివేకానందుని విగ్రహానికి సేవా సమితి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆర్యవైశ్య మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు దుస్తులు, మందులు అందచేశారు. అదేవిధంగా ఇంటర్ చదువుతున్న పేద విద్యార్థినికి రోటరి మాజీ అధ్యక్షులు కాపు వెంకట్రావు రూ 20వేల



రూపాయల ఆర్ధిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు వివి సత్యనారాయణ మాట్లాడుతూ హిందూ మత ఘనతను విశ్వవ్యాపితం చేసిన గొప్ప మహనీయుడు వివేకానందుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు కనమర్లపూడి రామబ్రహ్మం, పసుమర్తి రామ్మూర్తి, శ్రీనివాససింగ్, రామచంద్ర గోపాల్, నాగబైరు జగన్మోహన్‌రావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగా 78వ జయంతి వేడుకలు

చిలకలూరిపేట, జులై4,ప్రభాతవార్త: జనసేన పార్టీ ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగా 78వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా





నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వనాథ్ థియేటర్ సెంటర్, ఆదరోడ్డు సెంటర్ వద్దనున్న వంగవీటి రంగా విగ్రహాలకు పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్ పాల్గొని ప్రసంగిస్తూ నిరంతరం ప్రజలకోసం పోరాడిన ఆనమాన ప్రజా నాయకుడు వంగవీటి మోహనరంగా అని అన్నారు. సామాజిక న్యాయానికి నిలువెత్తు రూపం, బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి అని తెలిపారు. రంగా చనిపోయి మూడు దశాబ్దాలు అవుతున్నా రాష్ట్రం నలుమూలలా ఇప్పటికీ రంగా విగ్రహాలు ఏర్పడుతున్నాయని అన్నారు. ఆయన మన మధ్య లేకపోయినా వారి ఆశయాలకు అనుగుణంగా జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ బడుగు,బలహీన వర్గాల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మండలనేని చరణ్‌తేజ, కాపుసంఘాల నాయకులు ఉయ్యూరి నరసింహారావు, జనసేన నాయకులు షేక్ సుభాని, షేక్ మునీర్‌హసన్, భూదర్‌బాషా, లీలా కిషోర్, రామారావు, శరత్, సాంబశివరావు, రంగయ్య, చల్లా వెంకయ్య, వెంకట్, కరిముల్లా, వెంకటస్వామి, యుగంధర్ బుద్ధస్వామి, విజయశేఖర్, వీర మహిళలు ప్రసన్నలక్ష్మి, పరమేశ్వరి, త్రివేణి, సరళ, సుష్మా, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా జనసేన పార్టీ యువనాయకుడు మండలనేని చరణ్‌తేజ ఆధ్వర్యంలో పట్టణంలోని కెబి రోడ్‌లో ఉన్న వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోహనరంగా తుదిశ్వాస వరకు పేదల పక్షాన నిలబడి పోరాడారని అన్నారు. పేదల అభ్యున్నతే ధ్యేయంగా జీవించిన మహానాయకుడు వంగవీటి మోహనరంగా అని కొనియాడారు. ఆయన ఒక కులానికి సంబంధించిన వారు కాదని, అందరివాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయకర్త తోట రాజారమేష్, మూడు మండలాల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు చేసిన తీర్మానాలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యత ఇవ్వాలి : జాతీయ సదస్సులో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని

చిలకలూరిపేట, జులై4,ప్రభాతవార్త: పట్టణ, గ్రామ పంచాయితీలు మౌలిక వసతుల సదుపాయాల కల్పనలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు చేసిన తీర్మానాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చి త్వరితగతిన పరిష్కార మార్గాలు చూపించేందుకు చొరవ చూపాలని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని కోరారు. హర్యానా రాష్ట్రంలోని గురుగ్రామ్‌లో భారతపార్లమెంట్, హర్యానా ప్రభుత్వ సహకారంతో దేశంలోని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల, పట్టణ స్థానిక సంస్థల చైర్మన్లతో "



రాజ్యాంగం,ప్రజాస్వామ్యం దేశ నిర్మాణంలో పట్టణ, స్థానిక సంస్థల పాత్ర" అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొనటానికి చిలకలూరిపేట మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానికి అవకాశం దొరికింది. ప్రజాప్రయోజనార్ధం చేసే తీర్మానాలు 2,3 సంవత్సరాలు కాలయాపన కాకుండా ప్రతి ఏటా పెట్టే వార్షిక బడ్జెట్‌లో ప్రవేశపెట్టేనాటికి నిధులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్నట్లయితే స్థానిక సంస్థలు బలోపేతం అవుతాయని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. చిలకలూరిపేట మున్సిపాలిటీకి సంబంధించిన పలు అంశాలను ఫైల్ రూపంలో కేంద్ర మంత్రులకు చైర్మన్ అందచేశారు.

## 6న అవగాహనలో ఆరోగ్యసభ

గుంటూరు, జులై 4,ప్రభాతవార్త: అవగాహన సంస్థ గత 15ఏండ్లనుండి క్రమం తప్పకుండా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈ వారం ఎముకల కీళ్ళు,కండరాల వ్యాధులపై సభ ఏర్పాటు చేయబడినది సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. జులై 6వ తేదీ ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలో నిర్వహించే ఆరోగ్యసభలో ప్రధానవక్తగా సీనియర్ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ యలవర్తి రాకేష్ కిరణ్ పాల్గొంటారన్నారు. 350వ ఆరోగ్యసభగా నిర్వహించబడుతున్న ఈ ఆరోగ్యసభలో 80సంవత్సరాలు పైబడి ఆరోగ్యంగా,ఆనందంగా ఉంటున్న ఐదురు సూపర్ సీనియర్ సిటిజన్స్‌కి సత్కార కార్యక్రమం ఉంటుందన్నారు.ఆ

## పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి రైతులు ముందుకు రావాలి

### -తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్

**పొన్నూరు, జూలై 4,ప్రభాతవార్త:** పొన్నూరు ప్రాంత వాసులకు మేలు చేకూర్చేందుకు కూటమి ప్రభుత్వం మండలంలో బయోమాస్ పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని, అందుకు



అవసరమైన భూములను ఇచ్చేందుకు రైతులు ముందుకు రావాలని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ కోరారు. మండల పరిధిలోని పచ్చలతాడిపర్రు గ్రామంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలో మన్నవ, పచ్చల తాడిపర్రు, సీతారామపురం, ఇటికంపాడు, ఉప్పరపాలెం, దండమూడి, ఆలూరు గ్రామాల్లో ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం భూ సేకరణ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సుమారు 50నుంచి 100ఎకరాల భూమి అవసరమై ఉందన్నారు. సూచించిన ఏ గ్రామంలోనైనా భూములను ఇచ్చేందుకు రైతులు ముందుకు వస్తే ఈ ప్రాజెక్టు నిర్మాణం చేసేందుకు మార్గం సుగమమవుతుందన్నారు. రైతులు పెద్ద మనసుతో ఈ ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామారావు, వీఆర్వోలు పాల్గొన్నారు.

## ఘనంగా కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు

**పొన్నూరు, జూలై 4,ప్రభాతవార్త:** ఏపి ఆర్యవైశ్య మహాసభ వారి పిలుపు మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్ స్వర్గీయ కొణిజేటి రోశయ్య 92వ జయంతి వేడుకలను పట్టణంలో శుక్రవారం



ఘనంగా నిర్వహించారు. కొణిజేటి రోశయ్య రాజకీయ దురందరుడని, అసెంబ్లీలో అనేక పర్యాయాలు బడ్జెట్‌ను ప్రవేశపెట్టి అపర చాణక్యుడని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి బాపనపల్లి ప్రభాకర లక్ష్మీ ప్రసాదరావు అన్నారు. 1968లోనే తొలిసారిగా శాసనమండలికి ఎన్నికయ్యారన్నారు. ఆర్యవైశ్యులలో అత్యున్నత పదవి అలంకరించిన మహోన్నతమూర్తి రోశయ్య మాత్రమేనన్నారు. రోశయ్య ఏ హోదాలో ఉన్నా ఆయా హోదాలకు వన్నె తెచ్చేవిధంగా వ్యవహరించేవారన్నారు. తెలుగుజాతి ఖ్యాతిని అంతర్జాతీయస్థాయి తీసుకెళ్లిన ఘనుడు కొణిజేటి రోశయ్య అని చెప్పారు. తొలుత రోశయ్యచిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఇందిరా సేవా వికాస్ వృద్ధాశ్రమం, అమ్మసేవా నిలయం తదితర చోట్ల అన్న ప్రసాదవితరణ, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలపాటి సాంబశివరావు, అవ్వారు వెంకటేశ్వరరావు, లింగమల్లు మోహనకృష్ణ, తాటికొండ వెంకట శివరామకృష్ణ, తాతా రాజేంద్రప్రసాద్, ఉమామహేశ్వరరావు, పి.రమేష్, కొల్లిపర రమేష్, సుగ్గల గంగాధరరావు,గండు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచి పదవికి రాజేష్ రాజీనామా

**పొన్నూరు, జూలై 4,ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెదపాలెం గ్రామ ఉప సర్పంచి పదవికి పొత్తూరు రాజేష్ రాజీనామా చేశారు. ఇందుకు సంబంధించిన రాజీనామా పత్రాన్ని ఎంపిడిఓ కార్యాలయంలో ఎండిఓ గుమ్మా చంద్రశేఖరరావుకు అందజేశారు. నా వ్యక్తిగత కారణాల వల్లే



ఉప సర్పంచి పదవికి మాత్రమే రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. రాజీనామాను ఆమోదించాలని ఎంపిడిఓను కోరారు. ఒక సంవత్సరం పాటు ఉప సర్పంచిగా విధులు నిర్వహించినట్లు అర్జీలో పేర్కొన్నారు. ఇక మీదట వార్డు సభ్యుడిగా కొనసాగుతానన్నారు.

## ఎస్సీ బాలికల వసతి గృహాన్ని సందర్శించిన ఏఎస్‌డబ్ల్యూఓ

**పొన్నూరు, జూలై 4,ప్రభాతవార్త:** పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని తెనాలి ఏఎస్‌డబ్ల్యూఓ చెంచులక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్‌లో రాత్రి వండిన అన్నాన్ని ఉదయాన్నే టిఫిన్‌కు బదులుగా పెట్టడం వల్ల నలుగురు విద్యార్థినులు అనారోగ్యం పాలైనట్లు సమాచారం అందడంతో వాస్తవాలను తెలుసుకొనేందుకు వచ్చారు. హాస్టల్‌ను పూర్తిగా సందర్శించి పరిశీలించారు. ఇక్కడి పరిస్థితులను విద్యార్థినులను అడిగి తెలుసుకొన్నారు. మెనూ కూడా ఇక్కడ అమలు చేయడంలేదని విద్యార్థులు సంబంధిత అధికారికి తెలిపారు. వంట



చేసేవారు కూడా ఇష్టానుసారంగా చేస్తున్నారని, వార్డెన్ కూడా పట్టించుకోవడం లేదని విద్యార్థినులు అధికారికి ఫిర్యాదు చేశారు. గోడ పడిపోయింది. బాత్‌రూమ్‌కు వెళ్ళాలంటే ఇబ్బందిగా ఉందని చెప్పటినప్పటికీ వార్డెన్ పట్టించుకోవడం లేదని అధికారి ముందు ఏకరవు పెట్టారు. చాలీ చాలని ఆహారాన్ని అందిస్తున్నారని విద్యార్థులు అధికారి ముందు విన్నవించారు.

## నేడు జాతీయ లోక్ అదాలత్

**పొన్నూరు, జూలై 4,ప్రభాతవార్త:** జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మండల న్యాయసేవాధికార సంస్థ ఈ నెల 5వ తేదీన స్థానిక సివిల్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి.రుక్మిణి తెలిపారు. పొన్నూరు కోర్టు పరిధిలోని కక్షిదారులు ఈ జాతీయ లోక్ అదాలత్‌ను ఉపయోగించుకొని రాజీ పడదగిన క్రిమినల్,సివిల్ కేసులు, చెక్‌బౌన్స్ కేసులు, మనోవర్తి, కుటుంబ తగాదాలు, ప్రీలిటిగేషన్ కేసులు, బ్యాంకు కేసులు, తదితర రాజీపడదగిన కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు. తద్వారా సమయము, డబ్బును ఆదా చేసుకోవచ్చని సూచించారు.

## లక్ష్యాలు పూర్తి చేయపోతే చర్యలు తప్పవు

**-అర్హులందరికీ కౌలురైతు కార్డులు ఇవ్వాల్సిందే**
**-పట్టాదారు రైతుల్లో చైతన్యం తేవాల్సిన బాధ్యత సిబ్బందిదే**
**-తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్**

**పొన్నూరు, జూలై 4,ప్రభాతవార్త:** ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయలేకపోతే చర్యలు తప్పవని తహశీల్దార్ మహమ్మదహ జియావుల్ హక్ హెచ్చరిం చారు. స్థానిక తహశీల్దార్



కార్యాలయంలో శుక్రవారం సీసీఆర్సీ కార్డుల జారీకి సంబంధించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పొన్నూరు మండలానికి జిల్లా కలెక్టర్ 3,978లక్ష్యాన్ని నిర్ధేశిస్తే ఇప్పటి వరకు కేవలం 1,177మాత్రమే పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇది సరైన విధానం కాదన్నారు. విఆర్వోలు, వ్యవసాయ గ్రామ సహాయకులు సమన్వయంతో పనిచేసి, రైతుల్లో చైతన్యం తెచ్చి కౌలు రైతులకు కార్డులు ఇప్పించే విధంగా చూడాలన్నారు. వ్యవసాయ అసిస్టెంట్లు కొంత మంది మాట్లాడుతూ రైతులు సుముఖత చూపించడం లేదని, అందువల్లే లక్ష్యాలను చేరుకోలేక పోతున్నామన్నారు. శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నప్పటికీ ఉపయోగం లేకుండా పోతుందన్నారు. కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డులు ఇవ్వడం వల్ల పట్టాదారు రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని చెప్పినప్పటికీ కొంత మంది రైతులు పట్టించుకోవడం లేదన్నారు. కొంత మంది ఇంకా తమ భూములను కౌలుకు ఇవ్వలేనది సమాధానం చెప్తున్నారన్నారు. గ్రామాల వారీగా నిర్ధేశించిన లక్ష్యాన్ని, ఇప్పటి వరకు ఏ మేరకు పూర్తి చేశారోననే విషయాలను అడిగి తెలుసుకొన్నారు. ఎక్కువగా పెండింగ్ ఉన్న గ్రామాల సిబ్బంది ఇకనైనా లక్ష్యాలను పూర్తి చేయకపోతే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ ఆలేటి మాధవి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామారావు, మండల వ్యవసాయాధికారి రాజవరపు వెంకటేశ్వరరావు, వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ అన్నప్రసాద వితరణ

**సత్తెనపల్లి, జూలై 4 ప్రభాతవార్త :** ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశానుసారం డొక్కా సీతమ్మ అన్నప్రసాద వితరణ పథకంలో భాగంగా శుక్రవారం ప్రభుత్వ వైద్యశాలలో జనసేన పార్టీ నాయకులు అప్పాపురపు నరేంద్ర ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. దాత బగ్గి వెంకటపవన్‌కుమార్ జన్మదినం సందర్భంగా ఆయన తండ్రి బగ్గి నరసింహారావు 140 మంది నిరుపేదలకు, గర్భిణీ స్త్రీలకు, రోగుల సహాయకులకు ఉచితంగా భోజనం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న అప్పాపురపు నరేంద్రను పలువురు అభినందించారు.

## వంగవీటి మోహన్‌రంగా జయంతి

**గురజాల, జూలై 4 ప్రభాతవార్త:** పట్టణంలోని ఆనిగ్రేస్ వృద్ధాశ్రమంలో కాపు సంఘం ఆధ్వర్యాన శుక్రవారం వంగవీటి మోహన్‌రంగా జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ



కార్యక్రమంలో కాపు సంఘ నేతలు అడపా శ్రీనివాసరావు, శరమాళ్ల హనుమంతురావు, కటకం అంకారావు, సొలస కిషోర్, గొబ్బూరి నాగేంద్రబాబు, కొట్టే శ్రీను, జక్కా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేద్దాం

### -శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు

**గురజాల, జూలై 4 ప్రభాతవార్త:** గురజాల నియోజకవర్గ అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేద్దామని గురజాల శాసనసభ్యుడు యరపతినేని



శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో నియోజకవర్గంలో రానున్న రోజుల్లో చేపట్టబోయే అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలవుతున్న తీరుపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జూమ్ మీటింగ్‌లో ఎమ్మెల్యే యరపతినేని

**గురజాల, జూలై 4 ప్రభాతవార్త:** స్వర్ణాంధ్ర విజన్ 2047 కార్యక్రమంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శుక్రవారం నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం విజయవంతం చేయాలి

### -శాసనసభ్యుడు యరపతినేని

**గురజాల, జూలై 4 ప్రభాతవార్త:** నియోజకవర్గంలో నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని పంచాయతీరాజ్ గెస్ట్‌హౌస్‌లో శుక్రవారం పార్టీ నేతలు, కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జిలు, బూత్ కన్వీనర్లు, ఐటీడీపీ



కోఆర్డినేటర్లతో సమావేశమయ్యారు. కూటమి ప్రభుత్వం యేడాది కాలంలో చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు కళ్లం రాజశేఖర్‌రెడ్డి, నాగార్జున సాగర్ కుడి కాలువ చైర్మన్ పులుకూరి కాంతారావు, టీడీపీ మండల కన్వీనర్ జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు అడపా శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు చావా రామారావు, యాగంటి రామారావు, పోటు నాగేశ్వరరావు, పదో వార్డు కౌన్సిలర్ నేలవల్లి బొల్లయ్య, శరమాళ్ల హనుమంతురావు, శివనాగు, వేముల విశ్వేశ్వరరావు, పల్చూరి నాగేశ్వరరావు, కోయ పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వంగవీటి మోహన్‌రంగా జయంతి

**సత్తెనపల్లి, జూలై 4 ప్రభాతవార్త :** పట్టణంలో వంగవీటి మోహన్‌రంగా 78వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వడ్డవల్లి పోలేరమ్మతల్లి గుడి వద్ద బుడగాల సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ మున్సిపల్ ఛైర్మన్



ఎల్లినేడి రామస్వామి, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర నాయకులు చౌట శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ కొల్లిపర కాశీ విశ్వనాథం, షేక్.మస్తాన్‌వలిలు హాజరై రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు రంగా అందించిన సేవలను కొనియాడారు. వంగవీటి మోహన్‌రంగా మన మధ్య లేనప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు కంబాల వెంకటేశ్వరరావు, దివ్వెల శ్రీనివాసరావు, మారెళ్ళ మల్లేశ్వరరావు, షేక్.జానీబాబు, జింకా లోకేశ్వరరావు, గుజ్జం వేంకటేశ్వరరావు, అబ్రహం, గద్దె రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## బాలుడుపై కుక్కలు దాడి

**సత్తెనపల్లి, జూలై 4 ప్రభాతవార్త :** పట్టణంలోని 12వ వార్డు రఘురాంనగర్ నందు శుక్రవారం వీధికుక్కల దాడిలో అశోక్ అనే చిన్నారి గాయపడ్డారు. ఆ వీధికి చెందిన చిన్నారి అశోక్ ఆటలు ఆడుకుంటున్న సమయంలో కుక్కల స్వైరవిహారం చేసి చిన్నారిని గాయపరిచాయి. ఈ కుక్కల దాడిలో అశోక్ గాయపడ్డాడు.



బాలుడిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా బాలుని తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ వీధిలో కుక్కలు అధికంగా ఉన్నాయని మున్సిపల్ సిబ్బందికి పలుమార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. ఈ కారణంగానే తమ పిల్లావాడు కుక్కల దాడిలో గాయపడ్డాడని, అలాగే ఈ మార ్గంలో తరచూ వెళ్ళే వాహనదారులపై సైతం కుక్కలు దాడి చేస్తున్నాయన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి పట్టణంలో వీధి కుక్కలను పట్టించాలని పలువురు కోరుతున్నారు.

## నియోజకవర్గంలో తెదేపా సుపరిపాలనలో తొలి అడుగు

**నరసరావుపేట, జూన్ 4 ప్రభాతవార్త :** స్థానిక నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య నాయకత్వంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని పలు గ్రామాలలో నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలకు ఏడాది కాలంలో జరిగిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నాయకులు వివరించారు.



మండలంలోని ఎక్కలవారిపాలెం గ్రామంలో నాయకులు కొల్లి బ్రహ్మయ్య మార్కెట్ యార్డు ఛైర్మన్ పూనాటి శ్రీనివాసరావు, కడియాల తాండవ కృష్ణ తదితరులతో కలిసి మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజల నుండి మంచి స్పందన కనిపిస్తుందన్నారు. ప్రతి ఇంటిలో తమకు టిడిపి ప్రభుత్వం వలన కలిగిన మంచిని చెబుతున్నారని తెలిపారు. ఏడాదికాలంలో తల్లికి వందనం కార్యక్రమం ద్వారా ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికి డబ్బులు వచ్చాయని సంతోషం వ్యక్తమవుతుందన్నారు. అదే విధంగా ఇచ్చిన మాటకు కట్టుబడి నిరుద్యోగ యువతకు డిఎస్సీ పోస్టులు ప్రకటించి వారి భవిష్యత్‌కుసియం చంద్రబాబు మార్గం చూపుతున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో ఉచిత బస్సు, రైతులకు అండగా నిలిచే కార్యక్రమాలు చేయటం జరుగుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు నాయకత్వంలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలను నాయకులు కొల్లి బ్రహ్మయ్య వివరించారు.

## ఘనంగా పట్టణలో వంగవీటి మోహనరంగా 78వ జయంతి

**నరసరావుపేట, జూన్ 4 ప్రభాతవార్త :** కాపు సంఘం, రాధారంగా మిత్ర మండలి ఆధ్వర్యంలో శుక్రవారం వంగవీటి మోహనరంగా 78వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని కోట సెంటర్, బరంపేట, గుంటూరు రోడ్డు, సాయి నగర్, పల్నాడు బస్టాండ్ సెంటర్‌లలో ఉన్న రంగా విగ్రహాలకు వారు పూలమాలలు వేసి నివాళి తెలిపారు. నాయకులు పోతులశంకర్, అల్లంశెట్టి మోహన్‌రావు, రాయల శ్రీనివాసరావు, రంగశెట్టి రామకృష్ణ, అద్దెపల్లి ఆనంద్, గుప్తా శ్రీకాంత్, బొబ్బిలి నాయుడు, రాము , మిరియాల సుబ్బమ్మ, బెల్లంకొండ అనిల్ తదితరులు పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఒక జిల్లాకు వంగవీటి మోహనరంగా పేరు పెట్టాలన్నారు. ఆయన ఆశయాలను సాధిస్తామని నాయకులు తెలిపారు.

**జనసేన పార్టీ కార్యాలయంలో...**

జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వంగవీటి మోహన్‌రంగా జయంతి సందర్భంగా పార్టీ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ,



జి.వి.ఎస్.ప్రసాద్, షేక్.అద్రూఫ్, అచ్చుల సాంబశివరావు, బెల్లంకొండ ఈశ్వర్ పాల్గొని రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ వంగవీటి మోహన్‌రంగా పేద ప్రజల నాయకునిగా జీవించారని తెలిపారు. వారు చేసిన సేవలు మరువలేనివన్నారు. వారి ఆశయసాధనే జనసేన పార్టీ లక్ష్యమని తెలియజేశారు.

## ఏ1గా ధూళిపాళ్ళను చేర్చాలి

### -మండల వైకాపా నాయకుల డిమాండ్

**పొన్నూరు, జూలై 4,ప్రభాతవార్త:** మన్నవ గ్రామ సర్పంచి బొనిగల నాగమల్లేశ్వరరావుపై జరిగిన దాడి ఉద్దేశపూర్వకంగా ఎమ్మెల్యే ప్రోద్భలంతో జరిగిందని వైసీపి మండల అధ్యక్షుడు చింతలపూడి మురళీకృష్ణ విలేకర్ల సమావేశంలో దుయ్యబట్టారు. శుక్రవారం వైకాపా కార్యాలయంలో జరిగిన మండలస్థాయి నాయకుల ఆధ్వర్యంలో జరిగిన విలేకర్ల సమావేశంలో పలువురు విమర్శించారు. గతంలో స్థానిక శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఒక బహిరంగ సభలో మన్నవ గ్రామాన్ని ఉద్దేశించి



మాట్లాడుతూ ఆ గ్రామంలో పార్టీ పటిష్టంగా ఉండి కార్యకర్తలు బలోపేతం కావాలంటే ప్రత్యర్థి నాయకులను నిలురించాలని, ఆగడాలు మితిమీరితే తానే రంగంలోకి దిగుతానని, ఏ చర్యకైనా తెగపడతామని హెచ్చరించడంలో మొదటి నుంచి దురుద్దేశపూర్వకంగానే టిడిపి ప్రవర్తించిందని గుర్తు చేశారు. గురువారం నాగమల్లేశ్వరరావు టీ తాగుతున్న సమయంలో పొంచి ఒక్కసారిగా దాడి చేయడం వెనుక ఎమ్మెల్యే కుట్ర దాగి ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మొదటి ముద్దాయిగా ఎమ్మెల్యే పేరు చేర్చాలని డిమాండ్ చేశారు. మల్లేశ్వరరావుపై జరిగిన దాడి వీడియో అంతర్జాలంలో వైరల్ అవుతున్నప్పటికీ నేరస్తులు పలానా అని తెలిసినప్పటికీ పోలీసులు అరెస్టు చేయలేని నిస్సహాయస్థితిలోకి రావడం వెనుక రెడ్‌బుక్ రాజకీయం నడుస్తుందన్నారు. నారా లోకేష్ అమలు చేసి నడిపిస్తున్న రాజకీయాన్ని ఇక్కడి ధూళిపాళ్ళ కూడా అందిపుచ్చుకుని దుర్మార్గపు రాజకీయాలను నడపడం యావత్ నియోజకవర్గం ఖండిస్తుందని పేర్కొన్నారు. మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి మాట్లాడుతూ మంచి విలువ కలిగిన రాజకీయ నేపథ్యం కలిగిన బొనిగల కుటుంబంపై ఈ కక్షపూరిత రాజకీయాలను మూటగట్టుకోవడం భవిష్యత్తులో ఇబ్బందులు పాలు కావడమేనని ఆమె పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆకుల వెంకటేశ్వరరావు, ఎంపిపి భవనం పద్మలీల, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ప్రసాద్, రవీంద్రబాబు, మరియరాణి, దేవరకొండ గోపి తదితరులున్నారు.

## వంగవీటి మోహన్‌రంగాకు నివాళులర్పించిన డాక్టర్ గజ్జల

**సత్తెనపల్లి, జూలై 4 ప్రభాతవార్త :** పట్టణంలోని వైకాపా కార్యాలయంలో శుక్రవారం వంగవీటి మోహన్‌రంగా 78వ జయంతిని నిర్వహించారు. ముందుగా సత్తెనపల్లి వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి రంగా చిత్రపటానికి, గార్లపాడు బస్టాండ్ వద్ద ఉన్న రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంగవీటి మోహన్‌రంగా పేదలకు ఎన్నో సేవలను అందించారన్నారు. ఆయన ప్రజల మధ్య



లేనప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు ఆయన ఎనలేని సేవలను అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల, వార్డు నాయకులు ఉన్నారు.

## దేశంలోనే అత్యధిక సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన నాయకుడు రోశయ్య : ఎల్లినేడి రామస్వామి

**సత్తెనపల్లి, జూలై 4 ప్రభాతవార్త :** ఆర్యవైశ్య సామాజికవర్గంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, తమిళనాడు రాష్ట్ర గవర్నర్‌గా



ఎదిగిన ఏకైక వ్యక్తి కొణిజేటి రోశయ్య అని మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఎల్లినేడి రామస్వామి అన్నారు. పట్టణంలోని మెయిన్‌రోడ్డులో ఉన్న కొణిజేటి రోశ్య విగ్రహానికి గజమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ రోశయ్య రాజకీయ, వ్యక్తిగత జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు, అన్నం బాల సుబ్రమణ్యం, దేవరపల్లి కాశీ, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## జిడిసిసి బ్యాంక్ మాజీ ఛైర్మన్ నల్లపాటి చంద్రశేఖరరావు కన్నుమూత

నరసరావుపేట, జూన్ 4 ప్రభాతవార్త : జిడిసిసి బ్యాంక్ మాజీ ఛైర్మన్ నల్లపాటి చంద్రశేఖరరావు శుక్రవారం కనుమూశారు. ఆయన గత కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నారు. ఆయన మృతిని కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఉదయం గుండెపోటు రావడంతో తుదిశ్వాస విడిచినట్లు పేరొర్కొన్నారు.



నల్లపాటి చంద్రశేఖరరావు ఐదు దశాబ్దాలుగా రాజకీయాలలో ప్రముఖునిగా కొనసాగుతున్నారు. అదే విధంగా మంచి పారిశ్రామికవేత్తగా ఆయనకు పేరుంది. ఇద్దరు కుమారులు ఉండగా వారిలో నల్లపాటి రామచంద్రప్రసాద్ ప్రస్తుతం తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్నారు. గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్‌గా ఆయన 2007లో సేవలందించారు.

**ప్రముఖుల నివాళి...**

నల్లపాటి చంద్రశేఖరరావు మృతిపట్ల ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కాసు మహేష్‌రెడ్డి, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, అధికారులు నివాళులర్పించారు. ఆయన భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా ప్రెస్‌క్లబ్ నాయకులు కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన మృతిపట్ల సంతాపం, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## బలసాని కిరణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలి

### పెదనందిపాడు వైసిపి మండల కన్వీనర్ షేక్ ఖాసిం పీరా

పెదనందిపాడు జులై4. (ప్రభాతవార్త)ప్రత్తిపాడు నియోజకవర్గ



వైసిపి ఇన్చార్జ్ బలసాని కిరణ్ కుమార్ పై సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేసిన తిరుపతి నివాసి మేదరమెట్ల సురేష్ ను వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని పెదనందిపాడు మండల వైసీపీ కన్వీనర్ షేక్ కాసిం పీరా డిమాండ్ చేశారు. శుక్రవారం పెదనందిపాడు పోలీస్ స్టేషన్లో ఎస్సై. మధు పవన్ కు ఈ విషయంపై ఫిర్యాదును అందజేశారు. రాజకీయాల్లో వ్యక్తిగత దూషణలు, కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు చెరుకూరి సాంబశివరావు, పాలపర్తి సాంబశివరావు. దివ్వి రాంబాబు, సర్పంచ్ దాసరి పద్మారావు, దివ్వి నాగయ్య . గణేష్.తదితరులు పాల్గొన్నారు.

## త్రిపుల్ ఐటి సీట్లు సాధించిన విద్యార్థులకుసత్కారం

**నకరికల్లు, జూన్ 4 ప్రభాతవార్త :** మండలంలోని కుంకలగుంట గ్రామంలో శుక్రవారం జెడ్పీ పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తీర్ణలైన విద్యార్థులతో పాటు ట్రిపుల్ ఐటి ఎంట్రన్స్ ఎగ్జామ్‌లో అర్హత సాధించిన ఐదుగురు విద్యార్థినులను ప్రముఖ వైద్యులు డాక్టర్ సింగరాజు సాయికృష్ణ అభినందించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇదే పాఠశాలలో తాను చదువుకొని వైద్యునిగా, రాజకీయ ప్రముఖునిగా ఎదిగానని తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన



గంజనబోయిన రాధికకు రూ.5 వేలు నగదు బహుమతిని అందించినట్లు తెలియజేశారు. ట్రిపుల్ ఐటిలో అర్హత సాధించిన వారికి మెమోంటోలతో అభినందించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమానికి హెచ్ఎం మేరీరాణి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు హనుమయ్య, అంకారావు, సుబ్బయ్య, రుసుం కోటయ్య, సిద్ధయ్య తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు అవగాహన

**నరసరావుపేట టౌన్, జూన్ 4 ప్రభాతవార్త :** దళిత బహుజన రీసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో పంట సాగుదారుల చట్టంపై ప్రచార కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కోఆర్డినేటర్ సాంబయ్య కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. భూ యజమానులు కౌలు రైతులకు సహకారం అందజేయాలని కోరారు. మండలంలోని అల్లూరివారిపాలెం, ఇక్కుర్తి, అగ్రహారం, పెద్దరెడ్డిపాలెం గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. సాగుదారులకు కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణాలను అందజేయడం జరుగుతుందన్నారు.

# చరిత్ర సృష్టించిన 'హరి హర వీరమల్లు' ట్రైలర్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమా వస్తుందంటే.. తెలుగు సినీ పరిశ్రమలో సరికొత్త రికార్డులు నమోదవ్వడం సహజం. తాజాగా హరి హర వీరమల్లు ట్రైలర్‌తో ఈ విషయం మరోసారి రుజువైంది. ట్రైలర్ విడుదలైన క్షణం నుండి అభిమానులు, ప్రేక్షకులు బ్రహ్మ రథం పడుతున్నారు. పవన్ కళ్యాణ్ మును పెన్నడూ చూడని చారిత్రక యోధుడు పాత్రలో కనిపించడం అందరినీ ఆకర్షించింది. ట్రైలర్‌లో ప్రతి ఫ్రేమ్ అద్భుతంగా ఉందంటూ సినీ ప్రముఖులు సైతం ప్రశంసిస్తున్నారు. పవన్ కళ్యాణ్ కట్టిపడేసే లుక్స్, స్క్రీన్ ప్రజెన్స్‌తో, ఇటీవల కాలంలో వచ్చిన అత్యుత్తమమైన వాటిలో ఒకటిగా హరి హర వీరమల్లు ట్రైలర్ ప్రశంసలు అందుకుంటోంది. హరి హర వీరమల్లు చిత్రం ట్రైలర్ నుంచే ఇండస్ట్రీ రికార్డులను బద్దలు కొట్టడం ప్రారంభిస్తుందని దర్శకుడు జ్యోతి కృష్ణ చెప్పారు. ఆయన మాటే నిజమైంది. హరి హర వీరమల్లు ట్రైలర్ తెలుగులో కేవలం 24 గంటల్లోనే 48 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి, తెలుగు సినిమాల పరంగా సరికొత్త రికార్డును నెలకొల్పింది. అన్ని భాషల్లో కలిపి దాదాపు 62 మిలియన్ల వ్యూస్ సాధించింది. దర్శకుడు జ్యోతి కృష్ణ ట్రైలర్‌ను రూపొందించిన తీరు అందరినీ మంత్రముగ్ధుల్ని చేసింది. ట్రైలర్ అందరి అంచనాలకు మించేలా ఉంది. వీరమల్లును ఆయన ఒక పాత్రగా కాకుండా, సినిమాటిక్ శక్తిగా మలిచారు. బలమైన భావోద్వేగాలు, అద్భుతమైన యుద్ధ సన్నివేశాల మేళవింపుతో ట్రైలర్‌ను మలిచిన తీరు మెప్పించింది. దీని ప్రభావం అన్ని వర్గాల ప్రేక్షకులలో ప్రతిధ్వనిస్తోంది. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి తన నేపథ్య సంగీతంతో ట్రైలర్‌ను మరో స్థాయికి తీసుకెళ్ళారు. విజువల్స్‌కు ప్రాణం పోశారని చెప్పవచ్చు. తన సంగీతంతో అటు భావోద్వేగ సన్నివేశాలు, ఇటు యుద్ధ సన్నివేశాల గాఢతను పెంచారు. చారిత్రక కథకు తగ్గట్టుగా కీరవాణి అందించిన సంగీతం.. ప్రేక్షకులను కథలో లీనమయ్యేలా చేస్తోంది. ఛాయాగ్రాహకులు జ్ఞాన శేఖర్ వి.ఎస్., మనోజ్ పరమహంస సన్నివేశాలను ఎంతో అందంగా చిత్రీకరించారు. ప్రతి ఫ్రేమ్ ఒక పెయింటింగ్ లా ఉంది. చారిత్రక కథకు తగ్గట్టు భారీతనాన్ని చూపిస్తుంటే.. కథలోని భావోద్వేగాన్ని, వీరమల్లులోని ఆవేశాన్ని చక్కగా కెమెరాలో బంధించారు. ఇక ప్రముఖ కళా దర్శకుడు తోట తరణి తన అద్భుతమైన సెట్‌లతో ప్రేక్షకులను మొఘల్‌యుగంలోకి తీసుకువెళ్లారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.ఎం. రత్నం సమర్పణలో ఎ.దయాకర్ రావు నిర్మించిన ఈ చిత్ర నిర్మాణ విలువలు అద్భుతంగా ఉన్నాయి.

# యాక్షన్, అమేజింగ్ విజువల్స్ మూవీ 'తమ్ముడు'

సంక్రాంతికి వస్తున్నాం బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న మరో సూపర్ హిట్ మూవీ తమ్ముడు. దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్నారు. లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. తమ్ముడు సినిమా ఈ నెల 4న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్‌తో పాటు చిత్ర క్యారెక్టర్‌లో నటించిన తన ఎక్స్‌పీరియన్స్ తెలిపారు హీరోయిన్ వర్ష బొల్లమ్మ. నేను గతంలో ఎస్వీసీ సంస్థలో జాను అనే మూవీలో నటించాను. తమ్ముడు కోసం పిలవగానే వచ్చి ఆడిషన్ ఇచ్చాను. లుక్ టెస్ట్‌లో వెంటనే ఒకే అయ్యాను. దర్శకుడు వేణు ఈ మూవీ గురించి చెబుతూ అడవిలో షూటింగ్ చేయాల్సి ఉంటుంది. మీకు ఇబ్బంది ఉంటే ఇప్పుడే చెప్పండి అన్నారు. నేను ఛాలెంజింగ్‌గా తీసుకుని చేస్తాను అని చెప్పాను. అలా చిత్ర క్యారెక్టర్‌కు నేను సెలెక్ట్ అయ్యాను. హీరో నితిన్ క్యారెక్టర్ జై కు చిత్ర డ్రైవింగ్ ఫోర్స్‌లా ఉంటుంది. జై కు అన్ కండిషనల్‌గా సపోర్ట్ చేస్తుంది చిత్ర. వారి మధ్య ఉన్న రిలేషన్ చాలా బాగుంటుంది. ఈ సినిమా కోసం నేను మార్షల్ ఆర్ట్స్ నేర్చుకున్నా. రియల్ లైఫ్‌లో కూడా మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని ఉండేది. అది ఈ సినిమాతో కుదిరింది. మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడాన్ని ఎంజాయ్ చేశాను. ఏదైనా చేయాలనుకుంటే వెంటనే అడుగువేసే క్యారెక్టర్ చిత్రది. నా రియల్ లైఫ్‌లో నేను అలా కాదు. తమ్ముడు మూవీ టైటిల్ ఈ కథకు యాప్ట్. పవన్ ఒక సూపర్ హిట్ మూవీ ఈ టైటిల్‌తో ఉండటం మేము హ్యాపీగా ఫీలయ్యే విషయం. నా క్యారెక్టర్‌కు తమ్ముడు కథలో మంచి ప్రాధాన్యత ఉంటుంది. బిగిల్ మూవీ తర్వాత ఫిజికల్‌గా శ్రమించిన చిత్రమిదే. ఈ చిత్రంలో లయ మరో కీ రోల్ చేస్తున్నారు. ఆమె జర్నీ మా అందరికీ ఇన్స్పిరేషన్. హీరోయిన్‌గా ఒక కెరీర్ చూసిన ఆమె పర్సనల్ లైఫ్ లోకి వెళ్లడం, మళ్లీ ఇప్పుడు రీ ఎంట్రీ ఇవ్వడం స్ఫూర్తిగా తీసుకోవచ్చు. ఆమె కెరీర్ లో జరిగిన విశేషాలు మాతో షేర్ చేసుకునే వారు. తమ్ముడు మూవీని ఏదైనా స్టూడియోలో ఉన్న చిన్న అడవిలో కూడా షూట్ చేయొచ్చు కానీ సహజంగా ఉండేలా మారేడుమిల్లి అడవిలో చిత్రీకరించాం. అది దట్టమైన అడవి. వర్షాకాలంలో పాములు, తేళ్లు కనిపించేవి. రాత్రిపూట షూటింగ్‌లో కేవలం కాగడాలు పట్టుకుని నటించాం. షూటింగ్ లో పెద్దవాళ్లు ఉన్నారు, పిల్లలు ఉన్నారు. వాళ్లు కూడా ఇబ్బందిపడ్డారు. లయగారు అమెరికా నుంచి వచ్చారు. అక్కడ సుకుమారంగా ఉండి ఈ అడవిలో చెప్పులు లేకుండా నటించారు. రోజూ ఏదో ఒక గాయం అయ్యేది. అయినా ఉత్సాహంగా షూటింగ్ లో పాల్గొనేవారు. నాకు నితిన్ క్యారెక్టర్స్‌కు షూస్ ఉంటాయి. ఎస్వీసీ సంస్థలో మరోసారి నటించడం హ్యాపీగా ఉంది. జాను మూవీ చేసినప్పుడు నేను కొత్త నటిని. అయినా నాకు మంచి రెస్పెక్ట్ ఇచ్చారు. ఇప్పుడు కూడా అలా గౌరవంగానే చూసుకున్నారు. నేను హీరోయిన్‌గా పలు చిత్రాలు చేశా. హీరోయిన్, క్యారెక్టర్ ఆర్టిస్టు... ఇలాంటి తేడాలు చూడాలని అనుకోవడం లేదు. వర్ష బాగా పర్ ఫార్మ్ చేసింది అనే పేరు తెచ్చుకుంటే చాలు. తమ్ముడు కథ విన్నప్పుడు ఇది కొత్తగా ఉంది ఛాలెంజింగ్‌గా ఉంది అనిపించింది. అందుకే నటించాను. నిత్యామీనన్‌ను ఎగ్జాంపుల్‌గా తీసుకుంటే తనకు పర్ ఫార్మర్‌గా పేరుంది. నేనూ అలాగే పేరు తెచ్చుకోవాలని ఆశిస్తున్నా. హీరో నితిన్ చాలా కామ్‌గా ఉంటారని ఒకఇంప్రెషన్ ఉంది. కానీ ఆయన చాలా ఫన్ పర్సన్. అడవిలో షూటింగ్ చేస్తున్నప్పుడు ఫోన్స్ అవీ ఏమీ లేవు. మేము సరదాగా మాట్లాడుకునేవాళ్లం. చిన్నా, పెద్దా ప్రతి ఆర్టిస్టుకు ఆయన గౌరవం ఇచ్చేవారు. నేను జోక్స్ చెప్పి ఆయనను విసిగించా. నాకు అనిపించింది సోషల్ మీడియా ద్వారా వ్యక్తం చేస్తుంటా. ఈ చిత్రంలో నా క్యారెక్టర్ పర్ ఫార్మ్ చేసేప్పుడు అప్పటికప్పుడు ఏదైనా అనిపిస్తే చెప్పాను. కానీ డైరెక్టర్ డైలాగ్‌లో ఉన్నది ఉన్నట్లు స్ట్రిక్ట్‌గా చెప్పమనేవారు. నేను మిడిల్ క్లాస్ మెలోడీస్ చేసినప్పుడు స్పాంటేనియస్‌గా చాలా ఇంప్రూవ్ చేసి డైలాగ్స్ చెప్పాం. ఆ మూవీకి అలా కుదిరింది.



హీరోయిన్ వర్ష బొల్లమ్మ

# 'మిస్టీరియస్'లో నాగభూషణం మనవడు

అలనాటి రక్త కన్నీరు నాగభూషణం మనవడు అబిడ్ భూషణ్ హీరోగా బిగ్ బాస్ ఫేమ్ రోహిత్ సహాని జంటగా వస్తున్న చిత్రం మిస్టీరియస్. ఆష్లీ క్రియేషన్స్ బ్యానర్‌పై ఉషా మరియు శివాని నిర్మించిన ఈ చిత్రానికి మహి కోమటిరెడ్డి దర్శకత్వం వహించారు. రియా కపూర్ మరియు మేఘనా రాజ్‌పుత్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన ఈ చిత్రం నుండి ఇప్పటికే రిలీజ్ చేసిన రెండు పాటలతో సినిమా మీద అంచనాలు పెరిగాయి. ఇక తాజాగా ఈ చిత్ర టీజర్‌ను ఘనంగా లాంచ్ చేసింది మూవీ టీమ్ ఈ సందర్భంగా డైరెక్టర్ మహి కోమటిరెడ్డి మాట్లాడుతూ, సస్పెన్స్ జానర్ లో వస్తున్న ఈ సినిమా ఆడియన్స్‌కి సరికొత్త ఎక్స్పీరియన్స్ ఇస్తుందని, తాజాగా టీజర్‌కి వచ్చిన రెస్పాన్స్‌తో సినిమా సక్సెస్‌పై మరింత కాన్ఫిడెన్స్ పెరిగిందని చెప్పుకొచ్చారు. ఇక నిర్మాతలు ఉషా మరియు శివాని మాట్లాడుతూ, సినిమాని ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించామని, టీజర్ అందరికీ నచ్చడం సంతోషమని, ఫ్యూచర్లో మరిన్ని మంచి సినిమాలతో ఆడియన్స్‌ని ఎంటర్ టైన్ చేస్తామని తెలిపారు. ఇక సినిమాలో జంటగా నటించిన అబిద్ భూషణ్, రోహిత్ సహాని మాట్లాడుతూ, ఇంతమంచి అవకాశాన్ని ఇచ్చిన డైరెక్టర్ ,ప్రొడ్యూసర్స్‌కి చాలా థాంక్స్ అని ,ఇప్పటికే రిలీజ్ అయిన రెండు పాటలు మంచి టాక్ తెచ్చుకోవడంతో పాటు రిలీజ్ అయిన టీజర్ కి కూడా మంచి అప్లాజ్ రావడం ఆనందంగా ఉందన్ని తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఇక ఈ టీజర్ లాంచ్ ఈవెంట్లో సినిమా నటీనటులు, యూనిట్ అంతా పాల్గొని సందడి చేయడం విశేషం. నటీనటులు: ప్రధాన తారాగణం, రోహిత్ సహాని (బిగ్ బాస్ ఫేమ్),అబిద్ భూషణ్ (ప్రముఖ నటుడు రక్త కన్నీరు నాగభూషణ్ మనవడు), రియా కపూర్ (హీరోయిన్), మేఘనా రాజపుత్(హీరోయిన్), బలరాజ్ వాడి (కన్నడ నటుడు).



# 'రామాయణ: ది ఇంట్రడక్షన్' గ్రౌండ్ బ్రేకింగ్ ఈస్ట్-వెస్ట్ కొలాబరేషన్

5000 సంవత్సరాల క్రితం జరిగిన గొప్ప ఇతిహాసం ప్రపంచ వ్యాప్తంగా 2.5 బిలియన్ల మంది భక్తికి ప్రతీక నమిత్ మల్హోత్రా రామాయణ రెండు భాగాల లైవ్‌ఆక్షన్ సినిమాటిక్ యూనివర్స్‌గా, ఇప్పటివరకు రూపొందిన అతి పెద్ద టెంట్‌పోల్ సినిమాల స్థాయిని రీఇమాజిన్ చేయనుంది. ఈ చిత్రం హాలీవుడ్, భారతదేశానికి చెందిన ప్రతిభావంతులను ఒకే వేదికపైకి తీసుకొచ్చే, ఇప్పటివరకు ఎప్పుడూ చూడని గొప్ప సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్‌ని అందించబోతోంది. నితేశ్ తివారీ దర్శకత్వంలో, నమిత్ మల్హోత్రా ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్, 8 సార్లు ఆస్కార్ అందుకున్న విఎఫ్ ఎక్స్ స్టూడియో డిఎన్ఇజి సంయుక్తంగా, యాష్ మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ తో కలిసి నిర్మిస్తున్న రామాయణ, ఐఎంఎక్స్ కోసం చిత్రీకరించబడుతోంది. ఈ చిత్రం పార్ట్ 1 - దీపావళి 2026లో, పార్ట్ 2 - దీపావళి 2027లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న సినీ ఈవెంట్‌కి నాంది పలికేలా మేకర్స్ రామాయణ: ది ఇంట్రడక్షన్ పేరిట ఈ ఎపిక్ మూవీని గ్లోబల్‌గా ఆవిష్కరించారు. ఇది పురాణాలలోని రెండు అత్యంత ప్రసిద్ధ శక్తులైన రాముడు వర్సెస్ రావణ మధ్య కాలాతీత యుద్ధానికి వేదికగా నిలిచింది. ఈ ప్రయోగం ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది ఈ లాంచ్ భారతదేశంలోని తొమ్మిది ప్రధాన నగరాలలో ఫ్యాన్ స్క్రీనింగ్స్ ద్వారా, అలాగే న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్ లో భారీ బిల్బోర్డ్ టేకోవర్ ద్వారా వరల్డ్ వైడ్‌గా జరిగింది. విజనరీ దర్శక నిర్మాత నమిత్ మల్హోత్రా నేతృత్వంలో, యాష్ సహనిర్మాతగా రూపొందిస్తున్న ఈ రామాయణ.. ఆస్కార్ అవార్డు పొందిన సాంకేతిక నిపుణులు, హాలీవుడ్ నిపుణులు, భారతీయ నటీనటులు, కథా కళాకారులను ఒకే వేదికపైకి తీసుకొస్తోంది. ఇది మన నాగరికతలోని అత్యంత శక్తివంతమైన ఇతిహాసాన్ని ఆధునిక సాంకేతికతతో, భారతీయ సంస్కృతి మూలాలపై ఆధారపడిన ప్రపంచస్థాయి సినిమాటిక్‌యూనివర్స్‌గా రీడిఫైన్ చేయనుంది. కాలానికిఅతీతమైన యుగంలో, ఈబ్రహ్మాండం సమతుల్యంలో కొనసాగుతోంది. ఈ సమతుల్యాన్ని బ్రహ్మ (సృష్టికర్త),విష్ణు(రక్షకుడు), శివుడు(లయకారుడు) త్రిమూర్తులు కాపాడుతూ ఉంటారు. దేవతలు, ఋషులు, మనుషులు, రాక్షసుల మధ్య సమరసతను ఈ త్రిమూర్తులే నిలుపుతున్నారు. కానీ ఆ సమతుల్యం లోంచి, ఇప్పటివరకు ఎప్పుడూ లేనంతటి ఒక విపరీత శక్తి ఉద్భవిస్తుంది. ఒక రాక్షస శిశువు, సృష్టిలోనే అత్యంత భయంకరుడు, దుర్జేయుడుఅయిన రావణుడిగా మారతాడు. అతని గర్జన ఆకాశాలను కంపింపజేస్తుంది. అతని ఉద్దేశ్యం విష్ణువును నాశనం చేయడం. ఎందుకంటే అతను ఎప్పుడూ తన జాతికి విరోధంగా ఉన్నాడని అతడి నమ్మకం.



# 11న ఓటీటీలోకి 'నరివేట్ట'

రీసెంట్‌గా రిలీజ్ అయిన మలయాళ యాక్షన్‌డ్రామా నరివేట్టచిత్రానికి విమర్శకుల ప్రశంసలు దక్కాయి. అలాంటి బ్లాక్ బస్టర్ ఇప్పుడు ఓటీటీ లోకి రాబోతోంది. జూలై 11 నుంచి నరివేట్ట చిత్రం సోనీలివ్‌లోకి రాబోతోంది. ఇండియా సినిమా కంపెనీబ్యానర్‌పై టిప్పుషన్, షియాస్ హసన్ నిర్మించిన ఈ చిత్రానికి అనురాజ్ మనోహర్ దర్శకత్వం వహించారు. ఈ నరివెట్ట చిత్రం లోటొవినో థామస్ ఇప్పటి వరకు పోషించిన ఓ పవర్ ఫుల్ పాత్రను పోషించారు. ఓ యంగ్ అండ్ హానెస్ట్ పోలీస్ కానిస్టేబుల్‌గా వర్గీస్ (టొవినో థామస్) నటించారు. వయనాడ్ ప్రాంతానికి వర్గీస్ ట్రాన్స్‌ఫర్ అవ్వడం, అక్కడి పరిస్థితులపై పోరాడటం అనే కాన్సెప్ట్‌ను అద్భుతంగా చూపించారు. ఆదివాసీ సంఘాలు తమకు భూమిని కేటాయించడంలో ప్రభుత్వం ఆలస్యం చేయడంపై తీవ్ర నిరసనలో వెల్లువెత్తుతాయి. ఈ పరిస్థితుల్ని ఆకానిస్టేబుల్ ఎలా చక్కబెట్టాడు అనేది కథ. ఈ చిత్రంలో టోవినో థామస్‌తో పాటు, సూరజ్ వెంజరమూడు, చేరన్, ఆర్య సలీం, ప్రియంవద కృష్ణన్, ప్రణవ్ టియోఫిన్ వంటి వారు నటించారు. ఎన్ ఎం బాదుషా ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా, జేక్స్ బెజోయ్ సంగీతం దర్శకుడిగా పని చేశారు. ఇది ఆలోచింప జేసే ఓ ఎంగేజింగ్ డ్రామా. అందరూ చూడవలసిన చిత్రం.



# బాలీవుడ్‌లోనూ శ్రీలీల పాగా

టాలీవుడ్ యంగ్ బ్యూటీ శ్రీలీల క్రేజ్ ప్రస్తుతం ఏ రేంజ్‌లో ఉందో అందరికీ తెలిసిందే. వరుసబెట్టి సినిమాలు చేస్తున్న ఈ బ్యూటీ చిన్నా, పెద్ద సినిమా తేడా లేకుండా సైన్ చేస్తోంది. ఇక కేవలం టాలీవుడ్‌లోనే కాకుండా బాలీవుడ్‌లోనూ పాగా వేసేందుకు ఈ అమ్మడు రెడీ అయింది. హీరో కార్తీక్ ఆర్యన్ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తూ బాలీవుడ్ గ్రాండ్ ఎంట్రీకి రెడీ అయింది. అయితే, శ్రీలీల పుష్ప2 సినిమా కిస్సిక్ ఐటెం సాంగ్‌లో కనిపించి అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఆ పాట ఎంతటి పాపులారిటీని సంపాదించిందో మనం చూశాం. ఇక ఆ పాట తర్వాత అమ్మడికి అలాంటి ఆఫర్స్ చాలానే వచ్చాయట. కానీ, శ్రీలీల తనకున్న సినిమాల కారణంగా వాటిని రిజెక్ట్ చేసింది. అయితే, ఇప్పుడు మరో క్రేజీ ప్రాజెక్ట్ కోసం శ్రీలీల మరోసారి స్పెషల్ సాంగ్‌లో చిందులేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అక్కినేని నాగచైతన్య, విరూపాక్ష ఫేమ్ దర్శకుడు కార్తీక్ దండు కాంబినేషన్‌లో ఓ మిస్టిక్ థ్రిల్లర్ చిత్రం తెరకెక్కుతోంది. అత్యంత భారీ బడ్జెట్తో రూపొందుతున్న ఈ పాన్ ఇండియా చిత్రంలో ఓ స్పెషల్ సాంగ్ ఉండనుందట. అయితే, ఈ సాంగ్‌లో చిందులేసేందుకు శ్రీలీలను చిత్ర యూనిట్ అప్రోచ్ అయినట్లు తెలుస్తోంది. మరి ఈ సినిమాలోని స్పెషల్ సాంగ్‌కు శ్రీలీల ఒకే చెబుతుందా లేదా అనేది వేచి చూడాలి.



# 'కూలీ' నుంచి అమీర్‌ఖాన్ ఫస్ట్ లుక్

సూపర్ స్టార్ రజనీకాంత్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ కూలీకి లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ (ఎల్‌సియు)తో తన విజయాలని కొనసాగిస్తున్నారు. ప్రతిష్టాత్మక సన్ పిక్చర్స్ బ్యానర్ నిర్మించిన కూలీలో రీసెంట్ కుబేరతో బ్లాక్ బస్టర్ అందుకున్న కింగ్ నాగార్జున పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. అలాగే బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్‌ఖాన్ మరో ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారు.మేకర్స్ అమీర్‌ఖాన్‌ని దహాగా పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. గోల్డెన్ వాచ్, గోల్డ్ ఫ్రేం వున్న గ్లాసెస్ ధరించి సిగార్ తాగుతూ అమీర్‌ఖాన్ ఇంటెన్స్ లుక్‌లో కనిపించిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. డి.సురేష్ బాబు, దిల్ రాజు, సునీల్ నారంగ్, భరత్ నారంగ్ యాజమాన్యంలోని ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఏషియన్ మల్టీప్లెక్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కూలీ మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకుంది. ఇది ప్రాజెక్ట్ చుట్టూ ఉన్న మ్యాసీవ్ హైప్‌ను సూచిస్తోంది. రజనీకాంత్, నాగార్జునలతో పాటు సత్యరాజ్, సౌబిన్ షాహిర్, ఉపేంద్ర, శ్రుతీ హాసన్, మహేంద్రన్ వంటి ప్రముఖులు కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ గ్రాండ్‌గా విడుదల చేయనుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్లు, టీజర్లు సినిమాపై భారీ క్రేజ్‌ను నెలకొల్పాయి. చికిటు సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. కలానిధి మారన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీమ్ పనిచేస్తోంది.



# '666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్' డాలీ ధనుంజయ్ లుక్ సూపర్

సప్త సాగరాలు దాటి సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు హేమంత్ రావు, తాజాగా 666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్ అనే టైటిల్‌తో ఒక సినిమాను తెరకెక్కిస్తున్నారు, ఈ చిత్రంలో పుష్ప చిత్రంలో అలరించిన నటుడు డాలీ ధనుంజయ నటిస్తుండగా, కన్నడ చక్రవర్తి శివరాజ్ కుమార్ కీలక పాత్రలో నటిస్తున్నారు. జె.ఫిల్మ్స్ పతాకంపై వైశాక్ గౌడ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది, శరవేగంగా షూటింగ్ జరుపుకుం టున్న ఈ సినిమా నుండి డాలీ ధనుంజయ్ న్యూ లుక్‌ను విడుదల చేసారు చిత్ర యూనిట్. డిఫరెంట్‌గా మ్యాన్ లీ లుక్‌లో ఉన్న ధనుంజయ్ లుక్‌కు మంచి రెస్పాన్స్ లభిస్తోంది. పుష్ప 1,2 చిత్రాలతో పాపులర్ అయిన డాలీ ధనుంజర్ 666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్ చిత్రంలో డిఫరెంట్ రోల్‌లో నటించారు.



# 'యువి క్రియేషన్స్ వాళ్లమని తప్పుడు ప్రచారం'

ఒక అనామక వ్యక్తి తాను యువి క్రియేషన్స్‌కు చెందినవాడినంటూ నటీమణులను, వారి ప్రతినిధులను తప్పుడు ఆఫర్లతో కలిసేందుకు ప్రయత్నిస్తున్నాడని మా దృష్టికి వచ్చింది. ఈ వ్యక్తితో మా సంస్థకు ఎలాంటి సంబంధం లేదు. యువి క్రియేషన్స్ తరఫున వచ్చే అన్ని అధికారిక సమాచారం, కాస్టింగ్ ప్రక్రియలు నమ్మదగిన, సరైన మార్గాల ద్వారా మాత్రమే జరుగుతాయి. ఈ విషయాన్ని పరిశ్రమలో ఉన్న ప్రతి ఒక్కరు జాగ్రత్తగా గమనించాలని, ఎవ్వరైనా ఈ తరహా అనామక ప్రతినిధులతో ముందుకు వెళ్లేముందు తప్పకుండా నిజం తెలుసుకోవాలని మనవి. మాకు ఏ అవసరాలు ఉన్నా లేదా కాస్టింగ్ కాల్స్ ఉన్నా, అవి అధికారికంగా, నమ్మదగిన వనరుల ద్వారా మాత్రమే తెలియజేస్తాం.

**- టీమ్ యువి క్రియేషన్స్**



పాయల్ రాజ్‌పుత్ న్యూ లుక్

5-7Pg5.qxd:5-7Pg5.qxd 01/01/01 6:55 AM Page 1



# చర్చలూ ఆగలేదు..యుద్ధమూ ఆపలేదు

## ట్రంప్-పుతిన్ మధ్య మరో దఫా చర్చలు

## కాల్పుల విరమణకు సుముఖంగాలేని పుతిన్



**వాషింగ్టన్, జూలై 4:** అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ అధికారం చేపట్టిన నాటి నుంచి రష్యాతో యుద్ధ విరమణ చేయించడానికి నానా తంటాలు పడుతున్నారు. ఈ క్రమంలో పుతిన్‌ను ఆకాశానికి ఎత్తేస్తున్నారు. కానీ, గతంలో గూఢచర్య సంస్థలో పనిచేసిన నేపథ్యం ఉన్న రష్యా అధినేత వద్ద ట్రంప్ ఎత్తులు పారడం లేదు. అమెరికా అధ్యక్షుడికి గౌరవం ఇస్తూనే ఉక్రెయిన్ విషయంలో పట్టువిడవడం లేదు. తాజాగా అలాంటి ఘటనే చోటుచేసుకుంది. రష్యా అధినేత పుతిన్ గురువారం ఏజెన్సీ ఫర్‌స్ట్రాటజిక్ ఇనీషియేటివ్స్ అనే సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే సమయంలో అమెరికా అధ్యక్షుడితో ఫోన్‌కాల్ మాట్లాడాలని షెడ్యూల్ ఫిక్స్ అయింది. ఈ క్రమంలో ఆయన సదస్సు మధ్యలోనే తాను అమెరికా అధ్యక్షుడితో మాట్లాడాల్సి ఉందంటూ అర్ధంతరంగా వేదికపై నుంచి లేచివెళ్లిపోయారు. 'దయచేసి మీరు కోప్పడొద్దు. మనం చాలా అంశాలపై మాట్లాడుకోవాలని నాకు తెలుసు. కానీ, ఆయన్ను వెయిట్ చేయించడం ఇబ్బందికరం. ఆయన బాధపడొచ్చు కూడా' అంటూ బహిరంగ వేదికపై మైకులో పుతిన్ చెప్పారు. ఇప్పుడు ఆ వీడియో ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారింది. ట్రంప్ అంటే విపరీతమైన గౌరవం ఉన్నట్లు ఈ సంఘటన కనిపిస్తుండగా వాస్తవానికి చర్చల్లో మాత్రం పుతిన్ ఒక్క అంగుళం కూడా వెనక్కి తగ్గలేదు. అమెరికా కాలమానం ప్రకారం గురువారం ఉదయం 10గంటలకు ఉక్రెయిన్ యుద్ధం తదితర అంశాలపై పుతిన్-ట్రంప్ సుమారు గంటసేపు చర్చలు జరిపారు. ఇంత చేసినా వారు ఏ నిర్ణయానికి రాలేదు. ఈ విషయాన్ని స్వయంగా ట్రంప్ ఆతర్వాత అంగీకరించారు. ఈ విషయమై జర్నలిస్టులతో ఆయన చెబుతూనే 'మేము ఈరోజు ఎటువంటి పురోగతి సాధించలేదు. ఫోన్‌కాల్‌లో సుదీర్ఘంగా మాట్లాడుకొన్నాం. ఇరాన్ విషయం సహా పలు అంశాలపై మాట్లాడుకొన్నాం. మీకు తెలుసు కదా ఉక్రెయిన్ అంశం చర్చకు వచ్చింది. ఆ విషయంలో నేను ఏమాత్రం సంతృప్తిగా లేను. ఏమాత్రం పురోగతి సాధించలేదు' అని ట్రంప్ నిరాశ వ్యక్తం చేశారు.

**రష్యా వెనక్కి తగ్గదు: క్రెమ్లిన్**

ఇక పుతిన్ సహాయకుడు యూరీ ఉష్కోవ్ మాట్లాడుతూ ఇరువురు నాయకులు సూటిగా చర్చించుకొన్నారు. తక్షణమే కాల్పుల విరమణ చేపట్టాలని ట్రంప్ సూచించినా పుతిన్ తిరస్కరించారు. ఈ యుద్ధానికి కారణమైన మూల సమస్యల విషయం రష్యా లక్ష్యాలను సాధించడానికి కట్టుబడి ఉన్నట్లు తేల్చిచెప్పారు. అదే సమయంలో దౌత్య మార్గంలో అంతిమంగా పరిష్కరించుకొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. యుద్ధవిరమణ కోసం ట్రంప్-పుతిన్ చర్చించుకోవడం ఇది ఆరోసారి.

**సమావేశం ముగిసింది.. దాడి మొదలైంది..**


ట్రంప్ బాధ పడతారు అంటూ పుతిన్ హడావుడిగా వెళ్లినా ఉక్రెయిన్‌పై కఠినవైఖరిలో ఏమాత్రం సడలింపు లేదు. అమెరికా అధ్యక్షుడితో సమావేశం ముగిసిన కొద్దిసేపటికే ఉక్రెయిన్ రాజధాని కీవ్‌సహా 13 ప్రదేశాలను లక్ష్యంగా చేసుకొని మాస్కో భారీగా క్షిపణులు, డ్రోన్లతో దాడి చేసింది. దీనిలో 14 మంది తీవ్రంగా గాయపడ్డారు. కింజాల్ హైపర్‌సోనిక్ క్షిపణులను రష్యా వాడినట్లు ఉక్రెయిన్ వాయుసేన పేర్కొంది. వీటితోపాటు బాలిస్టిక్ క్షిపణులు కూడా ప్రయోగించినట్లు వెల్లడించింది. మొత్తం రెండు విడతల్లో ఈ దాడి జరిగింది.



## నౌకాదళ ఏవియేషన్ పైలట్‌గా

## తొలి మహిళ ఆస్తాపూనియా

**న్యూఢిల్లీ, జూలై 4:** భారత నావికాదళంలోనికి మొట్టమొదటిసారిగా ఫైటర్ బృందంలోనికి శిక్షణ పొందిన సబ్ లెఫ్టినెంట్ ఆస్తా పూనియా నియమితులయ్యారు. భారత యుద్ధనౌకల ఏవియేషన్ విభాగంలోనికి మొట్టమొదటి మహిళా పైలట్‌గా ఆమెను నియమిస్తున్నట్లు నౌకాదళ చీఫ్‌ప్రకటించారు. అంతేకాకుండా పూనియాతో పాటే లెఫ్టినెట్ అతుల్‌కుమార్‌దుల్ ప్రతిష్టాత్మకమైన వింగ్స్ ఆఫ్ గోల్డ్ ధృవపత్రాన్ని అందుకున్నారు. నావికాదళ సిబ్బంది అసిస్టెంట్ చీఫ్‌నుంచి ఆమె ఈ పురస్కారం అందుకున్నారు. ఆస్తాపూనియా నియామకంతో భారత నౌకాదళం యుద్ధనౌకలపైకి కూడా మహిళా పైలట్లు తొలిసారిగా నియమితులయినట్లు అసిస్టెంట్ చీఫ్ జనక్ బేవ్లీ ప్రశంసించారు. పూనియా ఇటీవలే సెకండ్ బేసిక్ హాక్ కన్వర్షన్ కోర్టును విశాఖపట్టణంలోని ఐఎన్ఎస్ డేగాలో పూర్తిచేసారు. ఇప్పటికే మహిళలు నావికాదళం ఎయిర్‌ఫోర్స్ ఆపరేషన్లలోను, ఎంఆర్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు, హెలికాప్టర్లు వంటివాటిలో మహిళలను నియమించారు. ఆస్తాపూనియా ఫైటర్ ఫైలట్ బృందంలోకి రావడంతో నావికాదళ ఏవియేషన్ విభాగంలో నారిశక్తిని ప్రతిబింబిస్తోందని అంతేకాకుండా ఎలాంటి వివక్ష లేకుండా సమానత్వం, సంస్కృతి సాంప్రదాయాలు, మహిళలకు లభించే అవకాశాలను ప్రోత్సహిస్తున్నట్లు భారత నౌకాదళం ఒక ప్రకటన విడుదలచేసింది. 2016లోనే భారతీయ వైమానికశాఖ ముగ్గురు మహిళా అధికారులను నియమించింది. అవని చతుర్వేది, భావనా కాంత్, మోహనాసింగ్‌లు యుద్ధవిమానాల పైలట్లుగా నియమించింది. ఆ తర్వాత ఇపుడు నౌకాదళం ఎయిర్‌ఫోర్స్ ఆపరేషన్లలో కూడా నియమించిన తర్వాత యుద్ధనౌకల్లోకి ఫైటర్ పైలట్లుగా మహిళలు రావడం ఇదే తొలిసారి అని నౌకాదళ విభాగం ప్రకటించింది.



## దలైలామా ఎంపిక విషయంలోకి రాకండి

### భారత్‌కు చైనా హెచ్చరిక

**బీజింగ్, జూలై 4:** టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామా వారసుడి ఎంపికపై నిర్ణయం తీసుకునే హక్కు ఆయనకే ఉందని భారత్ ఇటీవల స్పష్టం చేసిన విషయం తెలిసిందే. తాజాగా దీనిపై స్పందించిన చైనా టిబెట్ విషయల్లో భారత్ జోక్యం చేసుకోవడంతగదని, ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతినకుండా చూసుకోవాలని పరోక్ష హెచ్చరికలు చేసింది. అంతకుముందు ఇదే అంశంపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ దలైలామా వారసుడిని నిర్ణయించే అధికారం, అందులో జోక్యం చేసుకొనే హక్కు ఎవరికీ లేదని లేదన్నారు. ఆ నిర్ణయం పూర్తిగా ఆయన చేతుల్లోనో లేదా ఆ సంస్థ పరిధిలోనో ఉందన్నారు. దీనిపై తాజాగా చైనా విదేశాంగ శాఖ స్పందిస్తూ అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవడానికి టిబెట్ అంశాన్ని వాడుకోవడం భారత్ ఆపివేయాలని ఆశిస్తున్నామని పేర్కొంది. దలైలామా వారసుడిని ఆమోదించే హక్కు తమకు వారసత్వంగా కొనసాగుతోందని తెలిపింది. మరోవైపు తన వారసత్వంపై లామా టెంజిన్ గ్యాట్సో (14వ దలైలామా) ఇటీవల స్పందిస్తూ తన మరణాంతరం ఇది కొనసాగుతుందని ప్రకటించారు. భవిష్యత్తు గురువును (పునర్జన్మ పొందిన బాలుడిని) గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్టు మాత్రమే గుర్తిస్తుందని, మరెవరికీ ఈ విషయంలో జోక్యం చేసుకునే అధికారం లేదని పరోక్షంగా చైనాకు తేల్చి చెప్పారు. అయినా చైనా మాత్రం తన మొండి వాదనను కొనసాగిస్తూనే ఉంది.

# దేవభూమిలో ప్రకృతి విలయం

## 69 మంది మృతి, రూ.400 కోట్ల నష్టం



**సిమ్లా, జూలై 4:** దేవభూమిగా పేరొందిన హిమాచల్‌ప్రదేశ్‌ను భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు అతలాకుతలం చేస్తున్నాయి గత రెండు వారాలుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వానలకు రాష్ట్రం చిగురుటాకులా వణికిపోతోంది. ఈ ప్రకృతి విపత్తు కారణంగా జూన్ 20 నుంచి జూలై 3 మధ్యకాలంలో సుమారు 69 మంది ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 400 కోట్లకు పైగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. వరదల తీవ్రతకు మండీ జిల్లా అత్యధికంగా ప్రభావితమైంది. ఇక్కడ ఆకస్మిక వరదలకు అనేక ఇళ్లు పేకమేడల్లా కూలిపోగా, వందలాది వాహనాలు నీటి ప్రవాహంలో కొట్టుకుపోయాయి. "క్లౌడ్ బర్స్ట్ (కుండపోత) తర్వాత సర్వం కోల్పోయామని ఓ స్థానికుడు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆర్మీ, స్థానిక పోలీసులు, విపత్తు ప్రతిస్పందన దళాలు సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ అథారిటీ ప్రత్యేక కార్యదర్శి డీసీ రాణా మాట్లాడుతూ, "ప్రస్తుతం మా ప్రధాన దృష్టి సహాయక చర్యలు, పునరుద్ధరణ పనులపైనే ఉంది. నష్టం అంచనాకు మరింత సమయం పడుతుందని తెలిపారు. మండీ జిల్లాలో కూలిపోయిన మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు సీనియర్ ఇంజనీర్లు, అధికారులను పంపినట్లు ఆయన వివరించారు. ఈ విపత్తుల వెనుక వాతావరణ మార్పుల ప్రభావం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. గ్లోబల్ వార్మింగ్, వాతావరణ మార్పుల పర్యవసానమే ఈ ఘటనలు. దీని ప్రభావం హిమాచల్‌పైనా పడిందని రాణా అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.400 కోట్లకు పైగా ఆస్తి నష్టం వాటిల్లినట్టు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ ప్రాథమికంగా అంచనా వేసింది. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తునాగ్ సబ్‌డివిజన్‌లో రోడ్లు కొట్టుకుపోయి రాకపోకలు పూర్తిగా నిలిచిపో యాయి. విద్యుత్, తాగునీటి సరఫరా వ్యవస్థలు దెబ్బతిన్నాయి. ఒక్క మండి జిల్లాలోనే సుమారు 40 మంది గల్లంతైనట్లు సమాచారం. అక్కడి ఒక గ్రామం పూర్తిగా నాశనమైందని అధికారులు తెలిపారు. బాధితుల కోసం సహాయక శిబిరాలను ఏర్పాటు చేసి, భారత వైమానిక దళం హెలికాప్టర్ల ద్వారా ఆహార ప్యాకెట్లను జారవిడుస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 250కి పైగా రోడ్లు మూసుకుపోగా, 500కు పైగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, సుమారు 700 తాగునీటి పథకాలు దెబ్బతిన్నాయి. మరోవైపు, సిమ్లాలోనూ వర్షాల కారణంగా తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. భారీగా వర్షం కురుస్తోంది. మా తరగతి గదుల్లోకి నీళ్లు వస్తున్నాయి. బట్టలు, పుస్తకాలు తడిసిపోతున్నాయి. ఇళ్ల దగ్గరే ఉండమని మా టీచర్లు చెబుతున్నారు. పాఠశాల చుట్టూ ఉన్న చెట్లు ఎప్పుడు కూలిపోతాయోనని భయంగా ఉందని సిమ్లాకు చెందిన తనుజా ఠాకూర్ అనే విద్యార్థిని తన ఆవేదనను వ్యక్తం చేసింది. రాష్ట్ర, కేంద్ర బలగాలు ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, పోలీసులు, హోంగార్డులు సమన్వయంతో సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. 7వ తేదీ వరకు రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించడంతో అధికారులు అప్రమత్తంగా ఉన్నారు.

## ముస్లింలను ఓటు బ్యాంకుగా చూస్తోన్న కాంగ్రెస్: కేంద్ర మంత్రి కిరణ్‌రిజిజు



**న్యూఢిల్లీ, జులై 4:** భారత్‌లో మైనారిటీలు అనుభవిస్తున్న వసతులు ప్రపంచంలో ఏ దేశ ప్రజలూ అనుభవించడం లేదని కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. గత 75 ఏళ్లుగా ముస్లిం సామాజిక వర్గానికి చెందిన ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఓ ఓటు బ్యాంకుగా చూస్తోందని విమర్శించారు. దీనివల్ల వారికి నష్టం చేకూరుతోందని కాంగ్రెస్ మాత్రం లబ్ధి కలుగుతోందని అన్నారు. శుక్రవారం ఆయన హజ్ యాత్రపై సమీక్ష నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ మైనారిటీల్లో చాలా మంది ఇప్పటికీ పేదవారిగానే ఉండిపోవడానికి కాంగ్రెస్ కారణమన్నారు. ఇందుకు స్వస్తి పలకాల్సిన అవసరముందని, ఇప్పటికైనా కాంగ్రెస్ తీరు మార్చుకోవాలని హితవు పలికారు. మరోవైపు బీహార్ ఎన్నికలపైనా రిజిజు స్పందించారు. ఎఐఎంఐఎం రాష్ట్ర అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమాన్ ఇటీవల ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌కు లేఖ రాసిన సంగతి తెలిసిందే. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎఐఎంఐఎంను మహాఘట్‌బంధన్‌లో చేర్చుకోవాలని ఆ లేఖ సారాంశం. దీనిపై రిజిజు మాట్లాడుతూ మేం లౌకికవాదులం. కులం, మతం ఆధారంగా రాజకీయాలు చేయం. అలాంటి పార్టీలు మతపరమైనవి. భారత్‌లో అన్ని మతాల ప్రజలు సురక్షితంగా, సమాన హక్కులతో జీవిస్తున్నారు. ఆ కూటమిలో ఎఐఎంఐఎం చేరినా పెద్ద ప్రభావం ఉండబోదు. కానీ మతాల ఆధారంగా రాజకీయాలు చేయడం సరికాదు అని అన్నారు.



## సిఎం కావాలన్న కోరిక అలాగే ఉంది

### కర్ణాటక ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్!

**బెంగళూరు, జులై 4:** కర్ణాటక రాజకీయాల్లో సిఎం మార్పుపై ఇటీవల తీవ్ర చర్చ జరిగింది. కాంగ్రెస్ అధిష్టానం బుజ్జగింపులతో డిప్యూటీ సిఎంగా ఉన్న డికె శివకుమార్ సర్దుకుపోవడంతో ప్రస్తుతానికి సమస్య తీరిపోయింది. అయితే సిఎం కావాలన్న తన కోరిక అలాగే ఉందనే అర్థంలో డికె తాజాగా వ్యాఖ్యలు చేశారు. తన రాజకీయ ఆకాంక్షలపై మీడియా అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. ప్రయత్నాలు ఫలించకపోయినా , నేను బలంగా కోరుకున్న దాని కోసం చేసిన ప్రార్థనలకు సమాధానం దొరక్కుండాపోదు. అయితే రాజకీయాల గురించి చర్చించే సందర్భం ఇది కాదు. రాష్ట్రానికి మంచి జరగాలి అంటూ తన ఆకాంక్షలను నేరుగా బయటపెట్టకుండా సమాధానం చెప్పారు. డికె. మల్లిఖార్జున ఖర్గే తమకు జాతీయ అధ్యక్షుడని, ఆయన సూచనల ప్రకారం పార్టీ కోసం పనిచేస్తామన్నారు. ఇటీవల కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇక్బాల్ హుసేన్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ మరో రెండు, మూడు నెలల్లో ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ కర్ణాటక ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించే అవకాశముందన్నారు. ఆ వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. అయితే అయిదేళ్లు తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని సిద్ధరామయ్య స్పష్టం చేయడంతో ఆ ఊహాగానాలకు చెక్ పడింది. ఆ సమయంలో డికె ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఆయనకు అండగా ఉండటం తప్ప నాకు ఇంకో ఆప్షన్ లేదు. నేను ఆయనకు మద్దతు ఇవ్వాలి. అధిష్టానం ఏది చెబితే అది చేయాలి అని మీడియాతో మాట్లాడిన సంగతి తెలిసిందే. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పదవిపై రాష్ట్ర కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది.

## తమిళనాడు సిఎం అభ్యర్థిగా టివికె విజయ్!



**చెన్నై,జూలై 4:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల కోసం తమిళగ వెత్రి కజగం (టీవీకే) పార్టీ ఇప్పటి నుంచే సమాయత్తం అవుతోంది. ఇందులో భాగంగా ఆ పార్టీ శుక్రవారం అధికారికంగా నటుడు, తమ పార్టీ వ్యవస్థాపకుడైన విజయ్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించింది. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ తమ పార్టీ ఎప్పుడూ బీజేపీతో పొత్తు పెట్టుకోదని స్పష్టం చేశారు. బహిరంగంగానే కాదు, లోపాయికరంగా కూడా కాషాయ పార్టీతో పొత్తు పెటుకోమని ఆయన తేల్చిచెప్పారు. బీజేపీని సైద్ధాంతిక శత్రువుగా అభివర్ణించిన విజయ్, వారితో ఎప్పటికీ చేతులు కలపనని పేర్కొన్నారు. బీజేపీ మరెక్కడైనా విష బీజాలు నాటవచ్చు. కానీ తమిళనాడులో కాదు. మీరు తమిళనాడులో అన్నాదురై, పెరియార్‌లను వ్యతిరేకించలేరు, అవమానించలేరు. అసలు మీరు తమిళనాడులో గెలవలేరు. బీజేపీతో కలవడానికి టీవీకే పార్టీ డీఎంకే, ఏఐఏడీఎంకే కాదని విజయ్ అన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు ముందు పొత్తులపై నిర్ణయం తీసుకునే పూర్తి అధికారం విజయ్‌కు అప్పగిస్తూ టీవీకే పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. అంతేకాదు టీవీకే పార్టీ సభ్యులను, సభ్యత్వాన్ని మరింత విస్తరించాలని నిర్ణయించింది. రాష్ట్రంలో ఏకంగా 2 కోట్ల మందిని తమ పార్టీలో చేర్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## ట్రంప్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లుకు ప్రతినిధుల సభ ఆమోదం




**వాషింగ్టన్,జూలై 4:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన రెండోసారి పదవీకాలంలో అత్యంత ప్రధాన రాజకీయ విజయాన్ని అందుకున్నారు. అమెరికా స్వాతంత్ర్య దినోత్సవానికి ఒక రోజు ముందు, ఆయన ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న పన్నులు, వ్యయాల బిల్లుకు కాంగ్రెస్‌లో స్వల్ప మెజారిటీతో ఆమోదం లభించింది. ప్రతినిధుల సభలో ఉత్కంఠభరిత ఓటింగ్‌లో ఈ బిగ్ బిల్లుకు అనుకూలంగా 218 ఓట్లు, వ్యతిరేకంగా 214 ఓట్లు పడ్డాయి. దీంతో ట్రంప్ తన అజెండాను ముందుకు తీసుకెళ్లేందుకు మార్గం సుగమమైంది. ఈ విజయంపై ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్ లో స్పందిస్తూ, ఇది అత్యంత ప్రభావవంతమైన బిల్లుల్లో ఒకటి. ప్రపంచంలోనే అమెరికా ఇప్పుడు హాటెస్ట్ దేశం అని వ్యాఖ్యానించారు. ఈ బిల్లుపై శుక్రవారం సాయంత్రం 5 గంటలకు అధ్యక్షుడు సంతకం చేస్తారని ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లెవిట్ తెలిపారు. బిల్లులోని ప్రధానాంశాల పరంగాచూస్తే ఈ బిల్లు ద్వారా ట్రంప్ తన ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చుకోనున్నారు.

సైనిక వ్యయాన్ని పెంచడం, వలసదారులను వెనక్కి పంపే కార్యక్రమానికి నిధులు సమకూర్చడం, పన్నుల ఉపశమనాన్ని పొడిగించేందుకు 4.5 ట్రిలియన్ డాలర్లు కేటాయించడం వంటివి ఇందులో ప్రధానాంశాలు. అయితే, ఈ బిల్లు వల్ల దేశ జాతీయ అప్పు మరో 3.4 ట్రిలియన్ డాలర్లు పెరుగుతుందని అంచనా. అదే సమయంలో పేదల కోసం ఉద్దేశించిన ఫుడ్ అసిస్టెన్స్ కార్యక్రమం, మెడికేర్‌ఆరోగ్య బీమా పథకాలకు భారీగా కోతలు విధించనున్నారు. దీనివల్ల సుమారు 17 మిలియన్ల మంది బీమా కవరేజీనికోల్పోవచ్చని నిపుణులు భావిస్తున్నారు. బిల్లు ఆమోదం పొందకుండా అడ్డుకునేందుకు డెమొక్రాటిక్ పార్టీ నేత హకీమ్ జెఫ్రీస్ దాదాపు తొమ్మిది గంటలపాటు ప్రసంగించి సభా కార్యక్రమాలను ఆలస్యం చేసే ప్రయత్నం చేశారు.

ఈ బిల్లు అమెరికా ప్రజల జీవితాలను నాశనం చేస్తుంది. ఇది ఒక అసహ్యకరమైన, ప్రమాదకరమైన బిల్లు అని ఆయన తీవ్రంగా విమర్శించారు. రిపబ్లికన్ పార్టీలోనూ కొంత వ్యతిరేకత వ్యక్తమైనప్పటికీ, స్పీకర్ మైక్ జాన్సన్ చివరి నిమిషంలో అసమ్మతి నేతలను ఒప్పించి బిల్లు నెగ్గేలా చేయడంలో సఫలమయ్యారు.

## సరిహద్దుల్లో ఒక్కరుకాదు ముగ్గురు శత్రువులు

### డిప్యూటీ ఆర్మీ చీఫ్ రాహుల్ ఆర్.సింగ్



**న్యూఢిల్లీ, జూలై 4:** భారత్‌కు ఒక సరిహద్దులో ఏకంగా ముగ్గురు విరోధులు ఉన్నారని డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీస్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్.సింగ్ అన్నారు. బోర్డర్‌లో ఎదురుగా పాకిస్థాన్ కనిపిస్తున్నప్పటికీ, దాని వెనుక చైనా ఉందన్నారు. శుక్రవారం దిల్లీలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ ) ఆధ్వర్యంలో న్యూ ఏజ్ మిలిటరీ టెక్నాలజీస్ అనే అంశంపై నిర్వహించిన సదస్సులో రాహుల్ ఆర్.సింగ్ ప్రసంగించారు. పాక్ వినియోగిస్తున్న సైనిక ఉత్పత్తుల్లో 81 శాతం చైనావే అని రాహుల్ ఆర్.సింగ్ అన్నారు. భారత్‌తో సైనిక ఘర్షణ జరిగినప్పుడల్లా పాక్‌కు చైనా నుంచి అన్ని రకాల సాయం, సైనిక టెక్నాలజీ అందుతోందన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ అలాగే జరిగిందని ఆయన గుర్తుచేశారు. ఓ వైపు భారత్, పాక్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ)లు చర్చలు జరుపుతుంటే, మరోవైపు భారత్ క్షిపణులు ప్రయోగిస్తున్న లొకేషన్ల సమాచారం చైనా నుంచి పాక్‌కు చేరిందన్నారు. చైనాకు లైవ్ ల్యాబ్‌లా మారిన పాక్ చైనా తయారు చేస్తున్న కొత్తకొత్త ఆయుధాలు, నిఘా వ్యవస్థలకు లైవ్ ల్యాబ్‌లాగా పాక్ మారిందని రాహుల్ ఆర్.సింగ్ చెప్పారు. తమ ఆయుధాలను పాక్ గడ్డపై చైనా టెస్ట్ చేయిస్తోందని, ఇతర దేశాల ఆయుధాలతో పోల్చి చూసుకుంటోందని తెలిపారు. ఇటీవలే భారత్‌తో సైనిక ఘర్షణ వేళ తుర్కియే నుంచి కూడా పాక్‌కు కీలకమైన సైనిక సహాయం లభించిందని ఆయన పేర్కొన్నారు. యుద్ధాన్ని మొదలుపెట్టడం సులభమేనని, కానీ దాన్ని కంట్రోల్ చేయడం మాత్రం కష్టతరమైన అంశమని రాహుల్ ఆర్.సింగ్ వ్యాఖ్యానించారు. భారత్ పాక్ యుద్ధాన్ని ఆపేందుకు చాలాపెద్ద మాస్టర్ స్ట్రోక్‌లా డీజీఎంఓల స్థాయి చర్చలు పనిచేశాయన్నారు. ఆపరేషన్ సిందూర్ నుంచి కొన్ని పాఠాలను నేర్చుకోవాల్సిన అవసరం ఉందని డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ రాహుల్ ఆర్.సింగ్ అన్నారు. ఆపరేషన్ వేళ దేశ అత్యున్నత నాయకత్వం నుంచి స్పష్టమైన, వ్యూహాత్మక సందేశం అందరికీ అందిందని ఆయన చెప్పారు. కొన్నేళ్ల క్రితం వరకు ఉగ్రదాడులు జరిగితే భారత్ ఓర్చుకునేదని, ఇప్పుడు ఎప్పటికప్పుడు బలమైన సమాధానాన్ని ఇస్తోందన్నారు. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్ పీవోకేలలోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ అత్యంత కచ్చితత్వంతో దాడి చేసిందని తెలిపారు. ఈ ఆపరేషన్ కోసం మొత్తం 21 శత్రు టార్గెట్లను ఎంపిక చేయగా, వాటిలో 9 టార్గెట్లను అప్పటికప్పుడు ఫైనలైజ్ చేసి దాడులు మొదలుపెట్టామన్నారు. శత్రు టార్గెట్ల ఎంపిక, దాడి ఒకేరోజు జరిగాయని రాహుల్ ఆర్.సింగ్ చెప్పారు. భారత్‌లో మరింత విస్తారంగా గగనతల రక్షణ వ్యవస్థలను మోహరించాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. ఈసారి ఆపరేషన్ సిందూర్ వేళ భారీ జనాభా ఉండే ప్రాంతాల్లో గగనతల రక్షణ వ్యవస్థలను అంతగా మోహరించలేకపోయామని, మరోసారి ఇలాంటి అంశంలో మనం సన్నద్ధంగా ఉండాలన్నారు.

## టెహ్రాన్‌లో దిగిన తొలి విదేశీ విమానం



**టెహ్రాన్, జూలై 4:** ఇరాన్, ఇజ్రాయెల్ పరస్పర దాడుల నేపథ్యంలో రణరంగంలా మారిన పశ్చిమాసియాలో పరిస్థితులు క్రమంగా సద్దుమణుగుతున్నాయి. టెలిఅవీవ్ దాడుల నేపథ్యంలో అంతర్జాతీయ వైమానిక సేవలను నిలిపివేసిన ఇరాన్ తాజాగా వాటిని పునరుద్ధరించింది. 20 రోజుల నిషేధం తర్వాత టెహ్రాన్‌లోని ఇమామ్ ఖొమేని అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలిసారిగా విదేశీ విమానం ల్యాండ్ అయ్యింది. ఈ మేరకు స్థానిక మీడియా వెల్లడించింది. అంతకుముందు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) నుంచి ఫ్లయింగ్ దుబాయ్ సంస్థకు చెందిన విమానం భారీ భద్రత నడుమ ల్యాండ్ అయినట్లు ఇరాన్ పౌర విమానయాన శాఖ వెల్లడించింది. ఇరాన్ వైమానిక రంగం స్థిరత్వం సాధించే దిశగా అడుగులు వేసేందుకు దోహదపడుతుందని పౌర విమానయాన శాఖ అధికార ప్రతినిధి మెహ్దీ రమేజానీ మీడియాకు వెల్లడించారు. అంతర్జాతీయ విమానాలు ఇరాన్‌లో సురక్షితంగా ల్యాండ్ అయ్యేలా అవసరమైన చర్యలు చేపడతామని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని క్రమంగా సర్వీసుల సంఖ్యను పెంచుతామని ఆయన తెలిపారు.

## విందు వినోదాల్లో మునిగిన మాల్యా, లలిత్‌మోడీ





**లండన్,జూలై 4:** భారత చట్టాల నుంచి తప్పించుకుని లండన్‌లో తలదాచుకుంటున్న వివాదాస్పద వ్యాపారవేత్తలు లలిత్ మోదీ, విజయ్ మాల్యా విందువినోదాలతో ఎంజాయ్ చేస్తున్నారు. తాజాగా లండన్‌లో జరిగిన ఓ విలాసవంతమైన పార్టీలో వీరంతా కలిసి పాటలు పాడుతూ ఎంజాయ్ చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. భారత్‌లో తీవ్రమైన ఆర్థిక నేరారోపణలు ఎదుర్కొంటున్న ఈ ఇద్దరూ ఇలా బహిరంగంగా సంబరాలు చేసుకోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఐపీఎల్ మాజీ కమిషనర్ లలిత్ మోదీ స్వయంగా ఏర్పాటు చేసిన ఈ పార్టీకి సుమారు 310 మందికి పైగా అతిథులు హాజరయ్యారు. ఈ వేడుకలో విజయ్ మాల్యాతో కలిసి లలిత్ మోదీ, ఫ్రాంక్ సినాత్రా పాడిన ప్రఖ్యాత ఖిఐ డిడ్ ఇట్ మై వేఖి (నేను నా పద్ధతిలోనే చేశాను) అనే పాటను ఆలపించారు. వెస్టిండీస్ మాజీ క్రికెటర్ క్రిస్ గేల్ కూడా ఈ పార్టీలో పాల్గొని లలిత్ మోదీ, మాల్యాతో దిగిన ఫోటోను సోషల్ మీడియాలో పంచుకున్నాడు. ఈ వీడియోను స్వయంగా లలిత్ మోదీనే తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేయడం గమనార్హం. ఈ వీడియో ఇంటర్నెట్‌ను బ్రేక్ చేయదని ఆశిస్తున్నా. కచ్చితంగా ఇది వివాదాస్పదమే. కానీ నేను చేసేది అదే" అంటూ ఆయన పెట్టిన క్యాప్షన్ వారి ధిక్కార వైఖరిని స్పష్టం చేస్తోంది. లలిత్ మోదీ మనీలాండరింగ్ సహా పలు ఆర్థిక అవకతవకల ఆరోపణలతో 2010 నుంచి లండన్‌లోనే ఉంటున్నారు. మరోవైపు, కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ అధినేత విజయ్ మాల్యా భారత బ్యాంకులకు సుమారు 9,000 కోట్ల రూపాయల రుణాలు ఎగ్గొట్టి లండన్‌కు పారిపోయారు. ఆయనపై కూడా మోసం, మనీలాండరింగ్ కేసులు ఉన్నాయి. వీరిని భారత్‌కు రప్పించేందుకు ప్రయత్నాలు జరుగుతుండగా, వారు మాత్రం ఇలా విలాసవంతమైన జీవితం గడుపుతూ కనిపించడం చర్చనీయాంశంగా మారింది.

05-07pg6exHMNWJQE.qxd:05-07pg6exHMNWJQE.qxd 01/01/01 8:41 AM Page 1



# ఘాట్‌లో భక్తులను భయపెడుతున్న ఏనుగులు!

## - తరచూ మొదటిఘాట్‌రోడ్డుపై సంచారం - ద్విచక్రవాహనాలపై వెళ్లవద్దని హెచ్చరిక

**తిరుమల,జూలై 4ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం రిజర్వుఅటవీప్రాంతంలో మొన్నటి వరకు చిరుతపులుల సంచారంతో భయపడిన భక్తులు ఇప్పుడు తాజాగా తిరుమల నుండి తిరుపతికెళ్ళే మొదటిఘాట్‌లో ఏనుగుల భయంతో వణికిపోతున్నారు. ఏనుగులు గుంపులుగా అటవీప్రాంతంలో రోడ్డును దాటుతుండటంతో ఎప్పుడు ఎలా వచ్చి దాడిచేస్తాయనే భయపడుతున్నారు. తాజాగా గురూవారం రాత్రి 9.30గంటల ప్రాంతంలో తిరుమల మొదటిఘాట్‌లో ఏనుగుల ఆర్చి సమీపంలో గుంపుగా ఏనుగులు రోడ్డుదాటుతుండటంతో అటుగా వచ్చిన ద్విచక్రవాహనదారులు, వాహనదారులు భయపడిపోయారు. గుంపునుండి ఓ ఏనుగు ఘాట్‌రోడ్డుమీదికి రావడంతో మరింత వణికిపోయారు. సమాచారాన్ని టిటిడి విజిలెన్స్‌కు, అటవీశాఖకు తెలియజేయడంతో ఏడవమైలు,మోకాళ్ళపర్వతం వద్దఉన్న సెక్యూరిటీ సిబ్బంది అక్కడకు చేరుకుని ఏనుగులను అడవిలోకి తరిమేందుకు వాహనాల హారన్లు, గట్టిగా కేకలు, వాహనాల హెడ్‌లైట్ల వెలుగును ప్రసరింపజేయడంతో అవి వెనక్కివెళ్ళాయి. అయితే తిరుమల ఘాట్‌లో ఇప్పటి వరకు ఏనుగులు యాత్రికులపై దాడిచేసిన సందర్భాలు లేవనే తెలుస్తుంది. తిరుమల-తిరుపతి ఘాట్‌రోడ్డులో ఏనుగులు సంచారం మొదలవడంతో టిటిడి అధికారులు కూడా వాహనదారులకు తగిన జాగ్రత్తలు తెలియజేస్తున్నారు. ఎవరూ కూడా వాహనాల్లో ఒకరుగా వెళ్ళొద్దని, గుంపులుగా వెళ్ళాలని హెచ్చరిస్తున్నారు. మొన్నటివరకు ఘాట్‌లో,కాలినడక మార్గాల్లో చిరుతల సంచారంతో బెంబేలెత్తిపోయిన భక్తులకు ఇప్పుడు ఏనుగులు రాకతో భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. వేసవిలో అడవిలో ఆహారం దొరకని సమయంలో ఏనుగులు దారిమళ్ళి ఇలా ఘాట్‌రోడ్డుపైకి వచ్చేస్తున్నాయనేది టిటిడి అటవీశాఖ వర్గాల సమాచారం. ఈ సమయంలో ఏనుగులను ఏమీ అనకపోతే వాటిదారిన అవి వెళ్ళిపోతాయని, ఏనుగులకు మనుషులు కూడా కనిపించరాదని చెబుతున్నారు. ఏనుగులు నాలుగైదుపైగా గుంపులుగా సంచరిస్తున్నట్లు తెలుస్తోంది. శేషాచలంలో మామండూరు నుండి పాపవినాశనం, శిలాతోరణం, శ్రీవారి పాదాలు, భాకరాపేట, చంద్రగిరి, రంగంపేట, బీమవరం, యర్రావారిపాళెం ప్రాంతాల్లోని అడవుల్లో ఏనుగులు సంచారం ఉంది. ఈ ఏనుగులు ఆహారం వెదుక్కుంటూ దారితప్పి ఇలా పంటపొలాలపై, నీటికోసం సమీపంలోని మడుగులు, చెరువుల వద్దకు వస్తున్నాయి. టిటిడి అటవీశాఖ, విజిలెన్స్ విభాగాలు ఘాట్‌రోడ్డులో పెట్రోలింగ్ నిర్వహిస్తూ భక్తులకు భద్రత కల్పించేలా చూస్తున్నారు. ఇదేగాక శేషాచలం అటవీప్రాంతంలో తిరుమలకొండకు ఉన్న కాలినడకమార్గాల్లో క్రూరమృగాల బారి నుండి భక్తులను కాపాడటానికి టిటిడి చర్యలు చేపట్టింది. ఘాట్‌లో ఏనుగులు, చిరుతలు సంచారం ఉన్నచోట్ల "ఫోకస్‌టలైట్లు "ఏర్పాటు చేస్తే వన్యప్రాణుల సంచారం తగ్గుముఖం పట్టే సూచనలు ఉన్నాయి. భక్తుల భద్రతకు అటవీశాఖ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నారు. తరచూ ఏటా మే,జూన్,జూలై నెలల్లో ఏనుగులు తిరుమలలోని పానవినాశనం, శ్రీవారి పాదాలు ప్రాంతాల్లో ఆహారం కోసం సంచారం ఉంటుంది. దారితప్పి ఇలా ఘాట్‌లో వచ్చేస్తుండటం జరుగుతుంది.



# ఘనంగా జెఎన్టీయూ 11వ స్నాతకోత్సవం

## : ముఖ్యఅతిథిగా పాల్గొన్న గవర్నర్ అబ్దుల్ నజీర్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 4(ప్రభాతవార్త):** కాకినాడ జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ పదకొండవ స్నాతకోత్సవనికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ విచ్చేశారు. కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్ హెలిపాడ్ వద్ద జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ బిందు మాధవ్, ఎంపీ సానా సతీష్ బాబు, శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు, పంతం నానాజీ పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం కాకినాడ జేఎన్టీయూకు చేరుకున్న గవర్నర్ పోలీసులు అతిథి గృహం వద్ద గౌరవ వందనం స్వీకరించారు. జేఎన్టీయూ పదకొండవ స్నాతకోత్సవం శుక్రవారం యూనివర్సిటీలోని అల్యూమినియం ఆడిటోరియంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ కులపతి ఎస్ అబ్దుల్ నజీర్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు అమెరికాలోని బోస్టన్ గ్రూపు ఛైర్మన్ కోట సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా విచ్చేయగా ఆయనకు గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేశారు. స్నాతకోత్సవంలో ఉప కులపతి సి ఎస్ఆర్ కే ప్రసాద్, రెక్టార్ కె.వి రమణ, ఇంచార్జ్ రిజిస్టర్ వి రవీంద్రనాథ్, ఓ ఎస్ డి కోటేశ్వరరావు, డైరెక్టర్లు కళాశాల ప్రిన్సిపాల్ లు వేదికపై ఆసీనులయ్యారు. పిహెచ్డీ అవార్డు గ్రహీతలు, బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను గవర్నర్ ప్రత్యేకంగా అభినందించారు. గవర్నర్ మాట్లాడుతూ యువత ధైర్యంగా విభిన్నంగా ఆలోచించాలని, సమస్యలను ఎదుర్కొని విజయ బావుటా ఎగురువేయాలన్నారు. ప్రస్తుతం విశ్వవిద్యాలయాలు క్వాంటమ్ కంప్యూటింగ్ టెక్నాలజీస్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, బయో టెక్నాలజీ, నానో టెక్నాలజీ ,అన్వేషణ ,పరిశోధన తాత్విక ఆలోచనలతో సాంకేతికతను ముందుకు తీసుకువెళ్లాలన్నారు. సరికొత్త బోధన పద్ధతులతో డిజిటల్ ప్లాట్ ఫామ్ ను ఏర్పరచవలసి ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. క్వాంటమ్ మిషన్ వలన 2026 కల్లా ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని , పరిశోధకులు మరిన్ని ఆవిష్కరణలు చేపట్టాలని గవర్నర్ సూచించారు. ఉప కులపతి సి ఎస్ ఆర్ కే ప్రసాద్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలను ప్రపంచవ్యాప్తంగా పోటీ తత్వంతో తీర్చిదిద్దాలని సాంకేతిక కార్యకలాపాలలో లోతైన పరివర్తనకు ధైర్యం అవసరమని పట్టభద్రులకు సూచించారు. అనంతరం ఉపకులపతి ప్రసాద్ గవర్నర్ను సాలువాతో సత్కరించి మెమెంటోను బహుకరించగా రెక్టార్ కె.వి రమణ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, రాజ్ భవన్ అధికారులు, జేఎన్టీయూకే పాలకమండలి సభ్యులు, మాజీ ఉప కులపతులు, కళాశాల ప్రిన్సిపాల్ ,వైస్ ప్రిన్సిపాల్, విద్యావేత్తలు జిల్లా ఉన్నతాధికారులు ,అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్ ,పీహెచ్ అవార్డు గ్రహీతలు ,విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ విధులు తీసివేయడంపై సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు: విఆర్ఒ అసోసియేషన్

**విజయవాడ, జూలై 4, ప్రభాతవార్త :** రెవెన్యూ అధికారులకు ప్రోటోకాల్ విధులు తీసివేస్తూ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఏపి గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు కృతజ్ఞతలు తెలిపారు. రేషనలైజేషన్లో విఆర్ఓలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశాలివ్వడంపై కూడా భూపతిరాజు హర్షం వ్యక్తం చేశారు. అలాగే విఆర్ఓల సమస్యలపట్ల సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్న రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర రెవెన్యూ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ, సిసిఎల్ఎ జి విజయలక్ష్మిలకు కూడా భూపతిరాజు కృతజ ్ఞతలు తెలిపారు. ఇకపై విఆర్ఓ లు అందరూ చిత్తశుద్ధితో రెవెన్యూ సమస్యలపై రైతులకు ప్రజలకు సేవలందించి ప్రభుత్వానికి మంచి పేరు తెస్తామని భూపతిరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు తెలిపారు.

# బిటిపి కాలువ పనులు పునఃప్రారంభం..

## ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**అనంతపురం, జులై 4 ప్రభాతవార్తబ్యూరో** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం ప్రాంత రైతులు, ప్రజల జీవనాడి బీటీపీ కాలువ పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలసి బ్రహ్మసముద్రం మండలం పొబ్బర్లపల్లి గ్రామ సమీపంలో శనివారం సాయంత్రం 4.00 గంటలకు పునఃప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తెలిపారు. భూములు ఇచ్చిన రైతులకు పరిహారం ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకారం తెలిపిందని, విడతల వారిగా నగదు రైతుల ఖాతలకు జమ అవుతాయన్నారు. రైతులు కాలువ తవ్వడానికి సంతోషంగా ఒప్పుకుంటున్నారని, కళ్యాణదుర్గం ప్రాంతంలో 90 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని, ఇక్కడ ఇంత మంది ఆధారపడి ఉన్నారని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళాం. వెంటనే ఆర్థిక శాఖ మంత్రికి చెప్పి పనులు ప్రారంభించాలని చెప్పారన్నారు. గత పాలకులు ఐదేళ్లు ఒక్క పైసా కూడా రైతులకు పరిహారం ఇవ్వకుండా, పనులు చేయకుండా నిర్వీర్యం



చేశారని, ఇప్పుడు తిరిగి బీటీపీ పథకాన్ని గాడిలో పెడుతున్నామని, వచ్చే 16 నుంచి 20 నెలల్లో కాలువ పూర్తి చేసి నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీళ్ల తీసుకువస్తామన్నారు. జగన్ మీద వచ్చిన వ్యతిరేకతతో ప్రజలు, మహిళలు స్వచ్ఛందంగా బయటకు వచ్చి పెద్ద విజయాన్ని అందించారు.

నేడు సుపరి పాలనలో తొలి ఏడాది పురస్కరించుకొని గ్రామాల్లోకి వెళ్తుంటే నేడు కూడా సంతోషంతో మహిళలు, ప్రజలు బ్రహ్మరథం పడుతు న్నారన్నారు. పీ4 విధానం ద్వారా నియోజకవర్గంలో 10 వేల కుటుంబాలను అధికారులు గుర్తించారని అందులో 1500 నుంచి 2000 కుటుంబాలను పూర్తి స్థాయిలో నిరుపేదలుగా గుర్తించామని వారిని పీ4 విధానంలో దాతలను తీసుకువచ్చి వారిని బంగారు కుటుంబంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.

# అర్జున తపస్సుకు తరలి వచ్చిన భక్త జనం - భక్తి పారవశ్యంతో పూజలు

**శ్రీకాళహస్తి, జూలై 4 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహించబడుతున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం అర్జునతపసు కన్నులపండువగా నిర్వహించారు. పట్టణంలో 12 రోజుల పాటు నిర్వహించే ఉత్సవాల్లో అర్జున తపస్సు నుంచి జనం కార్యక్రమాలుగా మారాయి. శుక్రవారం ఉదయం నుంచి ఆలయం వద్ద ఆదివారం అగ్నిగుండం ప్రవేశించే భక్తులు కంకణాలు ధరిస్తున్నారు.దాంతో పట్టణంలో ఎటు చూసినా పసుపు మయంగా మారింది.జయరామారావు కోనేరు వద్ద అప్పడే పసుపు బట్టలు ధరించి స్నానమాచరిస్తున్న భక్తుల సందడి చోటు చేసుకుంది.అయితే కోనేరులో నీరు లేకపోవటంతో దేవస్థానం ప్రత్యామ్నాయంగా ట్యాంకర్లకు కోళాయిలు ఏర్పాటు చేశారు. సాయంత్రం ఆలయం మైదానంలో నిర్వహించిన అర్జున తపస్సు ఉత్సవానికి తండోపతండాలుగా చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్త జనం తరలివచ్చారు.అంతేకాక పట్టణానికి చెందిన వారుకూడా తరలి రావటంతో తిరునాళ్ళ సందడి చోటు చేసుకుంది. అర్జున తపస్సు సందర్భంగా చల్లే నిమ్మకాయల కోసం భక్తులు ప్రతి ఏడాది తిప్పల పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం కూడా నిమ్మకాయల కోసం తిప్పలు [illegible] తోసులాడుకున్నారు.ఉదయం ఆలయం నుంచి అర్చకులు వైష్ణవ కోనేరు నుంచి కలశాన్ని తీసుకొచ్చారు. ముందు పోతు రాజు వెళుతుంటే పంబ వాయిద్యాలు,మేళ తాళాలతో ఈ కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.అనంతరం అర్జునుడు పట్టణంలో ఊరేగింపు జరిపారు.భారత పఠనంలో శుక్రవారం అర్జున తపస్సు ప్రధానాంశంగా వచ్చింది. ఈ అంశాన్ని భారతాన్ని సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో ఏర్పాట్లు చేశారు.ధర్మరాజుల ఆలయ ఆవరణలో అర్జున తపస్సు కార్యక్రమాల్ని ఏర్పాటు చేశారు అర్జునుని విగ్రహాన్ని చక్కగా అలంకరించి అర్జున తపస్సు వద్దకు తీసుకువచ్చారు. శివార్జునుల పోరాటాన్ని చక్కగా రంగస్థల కళాకారులు ప్రదర్శించారు. అర్జు ని పూర్వజన్మ వృత్తాంతాన్ని భక్తులకు అర్థమయ్యేరీతిలో ప్రదర్శించారు. శివార్జునుల పోరాటాన్ని ప్రదర్శించిన తరువాత అర్జునుడు తపస్సు కోసం తాటిమానుపై ఎక్కటం అక్కడ శివయ్య కోసం తపస్సు చేయటం జరిగింది. అక్కడ అర్జునుడు తపస్సు చేసిన నిమ్మకాయల్ని భక్తుల మీదకు విసరటం జరిగింది. వీటి కోసం భక్తులు తిప్పలు పడ్డారు.కొందరు గొడుగుల్ని పట్టారు. విభూదితో కలిపిన ఈ నిమ్మకాయల్ని తింటే దీర్ఘకాలంగా సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కల్గుతుందని నమ్మకం ఉంది. గతంలో వీటిని బ్లాక్‌లో కూడా విక్రయించే వారు. మారుతున్న కాలానుగుణంగా జనంలో మార్పు వచ్చింది.



.ధర్మరాజుల బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం అర్జున తపస్సు దృశ్యం

## అన్ని అడ్డంకులు దాటుకుని మెగా డిఎస్సీని సజావుగా నిర్వహించాం : మంత్రి లోకేష్



**విజయవాడ,జులై 4,ప్రభాత వార్త ప్రతినిధి:** అన్ని అడ్డంకులు దాటుకొని మెగా డిఎస్సీని 23 రోజుల్లో సజావుగా నిర్వహించామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. మెగా డిఎస్సీ నిర్వహించిన అధికారులందరికీ అభినందనలు తెలిపారు. ఇప్పటతికే డీఎస్సీ ప్రాథమిక 'కీ' విడుదల చేసామని,అభ్యర్థనలు పరిశీలించాక తుది 'కీ' విడుదల చేస్తామన్నారు. కోర్టు కేసులతో డీఎస్సీని అడ్డుకునేందుకు వైకాపా కుట్ర చేసిందని మండిపడ్డారు. కోర్టులో 31 కేసులు వేసిన్నప్పటికీ పరీక్షలు నిష్పాక్షికంగా పారదర్శకంగా జరిగాయన్నారు. ఎస్సీ ఉప వర్గీకరణ,స్పోర్ట్స్ కోటా వంటి నిబంధనలు పాటించామని తెలిపారు..ఏడు సంవత్సరాల తర్వాత, మెగా డీఎస్సీ 23 రోజుల్లో సజావుగా నిర్వహించి 16,347 మంది ఉపాధ్యాయులను నియమించిందని అన్నారు. 3.36 లక్షల మంది అభ్యర్థులు 5.77 లక్షల దరఖాస్తులను సమర్పించారని, 92.9శాతం మంది హాజరయ్యారని లోకేష్ వెల్లడించారు. ఇకపై ప్రతీ సంవత్సరం డీఎస్సీ నిర్వహించి టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని స్పష్టం చేశారు.

# తిరుపతి ఐఐటిలో సినర్జి ఆఫ్ మెటీరియల్స్ అండ్ స్ట్రక్చర్స్ సమావేశాలు

**శ్రీకాళహస్తి,జూలై 4 ప్రభాతవార్త** తిరుపతి ఐఐటిలో మూడు రోజుల సినర్జీ ఆఫ్ మెటీరియల్స్ అండ్ స్ట్రక్చర్స్ అనే ఇతివృత్తంతో కూడిన అంతర్జాతీయ నిర్మాణ సామగ్రి మరియు నిర్మాణాల సమావేశం ప్రారంభం అయ్యింది.శుక్రవారం జరిగిన సదస్సులో డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ అధ్యక్షత వహించగా నిర్వాహకులుగా ప్రొఫెసర్ బిజిలి బాలకృష్ణన్ పర్యవేక్షించారు. ప్రొఫెసర్ సురేష్‌జైన్ పోషకుడిగా వ్యవహారించారు.



తిరుపతి ఐఐటిలో నిర్వహిస్తున్న జాతీయ సదస్సులో మాట్లాడుతున్న డైరెక్టర్ సత్యనారాయణ

మొదటి సెషన్‌లో అంతర్జాతీయగా విశిష్ట పండితుల మూడు స్థాయిల్లో ప్లీనరీ ఉపన్యాసాలు అందించారు. ఆస్ట్రేలియాలోని సిడ్నీ విశ్వవిద్యాలయం నుంచి ప్రొఫెసర్ జియాన్కులకారాంజీ కాంక్రీట్ మరియు కాంపోజిట్ నిర్మాణాలలో సర్వీస్ బిలిటి డిజైన్ కోసం ఆధునాతన విశ్లేషణ పద్ధతులను వివరించారు. సంప్రదాయ మాడ్యూలస్ఆధారిత నమూనాల నుండి శుద్ధి చేయబడిన మెకానిక్స్ ఆధారిత విధానాలకు మారాలని సూచించారు. రాంజీ ప్రముఖ బ్రిడ్జి కేస్ స్టడీస్ ద్వారా వాస్తవ-ప్రపంచ అనువర్తానాలను ప్రదర్శించారు. ప్రయత్నించకపోవటం వల్ల కలిగే ఖర్చు ఏమిటి? అనే సభకు ఓ సవాలు విసిరారు. చెన్నై ఐఐటి విశిష్ట ప్రొఫెసర్ రవీంద్రగెట్టు మాట్లాడుతూ భారతీయ నిర్మాణంలో వినూత్న పదార్థాలను స్వీకరించటంలో కీలకమైన సవాళ్ళను ప్రస్తావించారు. జీరో-కార్బన్,జీరో-వేస్ట్ నిర్మాణ నమూనాల కోసం ఆయన చేసిన పిలుపు వ్యర్థ జలాలను తిరిగి ఉపయోగించడం,పాలిప్రొఫైలిన్ ఫైబర్‌ల ద్వారా పగుళ్ళను తగ్గించటం మరియు ఎనర్జీ ఇండెక్స్ ఆపాతి ఇండెక్క్స వంటి స్థిరత్వ కొలమానాలను డిజూన్ నిర్ణయం తీసుకోవంలో సమగ్రపరచటం యొక్క ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ఆచరనాణాత్మక క్షేత్ర సవాళ్ళను ప్రతిబింబిస్తూ ఉపరితల సమ్మతి కంటే నిర్మాణ నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన ప్రేక్షకులను కోరారు. 'మీరు మీ తప్పులను కప్పిపుచ్చుకుంటున్నారని' వివరించారు.యుయస్‌ఏలోని మిచిగాన్ స్టేట్ యూనివర్సిటి ప్రొఫేసర్ వెంకటేష్ కోడూర్ మాట్లాడుతూ'అధిక పని తీరు మరియు స్థిరమైన నిర్మాణ సామగ్రి యుగంలో అగ్నిభద్రతా సవాళ్లు అనే అంశంపై ఒకశక్తివంతమైన ప్రసంగాన్ని అందించారు.ఇది ఆధునిక సన్నని నిర్మాణాలు మరియు అల్ట్-హై-పెర్ఫార్మెన్స్ కాంక్రీటుల అగ్ని ప్రమాదలను ఎహైలెట్ చేసారు.

# పోలవరం బనకచర్ల పథకంపై లోతైన అధ్యయనం చేయండి

## - ప్రభుత్వానికి ఆలోచనపరుల వేదిక తరపున టి.లక్ష్మీనారాయణ విజ్ఞప్తి

**అనంతపురం, జులై 4 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని ప్రయత్నాలు చేస్తున్న పోలవరం బనకచర్ల పథకం విషయంలో నేను పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్న చందంగా వ్యవహరించకుండా విజ్ఞతతో పునరాలోచించి నీటిపారుదల రంగానికి చెందిన నిపుణులు, జలవనరుల అధ్యయనకారులతో లోతుగా చర్చించి తగు నిర్ణయం తీసుకోవాలని ఆలోచన పరుల వేదిక తరపున నీటిపారుదల నిపుణులు టి.లక్ష్మీనారాయణ ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేశారు. పోలవరం బనకచర్ల పథకంపై రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన ప్రీ ఫిజిబులిటీ రిపోర్ట్‌ను కేంద్ర పర్యావరణ అధ్యయన కమిటీ తిరుగుతపాలలో వెనక్కు పంపిన విషయాన్ని గుర్తు చేశారు.. కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని వెనక్కి పంపడం ద్వారా మాకు ఆశ్చర్యం కలిగించలేదని, అది అత్యంత లోపాఇష్టంగా ఉండడమే కారణమని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ ప్రస్తావించిన అంశాలను పరిశీలిస్తే.. గోదావరిలో వరద నీటి లభ్యతపై కేంద్ర జలవనరుల సంఘం అభిప్రాయాన్ని ముందుగా ఆంధ్రప్రదేశ్ తీసుకోవాలి, పోలవారం ప్రాజెక్టుకు 2005లో పర్యావరణ అనుమతులు మంజూరు చేశామని, ఒడిస్సా, చత్తీష్‌ఘడ్ రాష్ట్రాలు దాఖలు చేసిన వ్యాజ్యాలు న్యాస్థానంలో విచారణలో ఉన్నాయన్నారు. అంతరాష్ట్ర అంశాలు, గోదావరి ట్రిబ్యూనల్ తీర్పుతో కూడా ముడిపడి ఉన్నదన, పెద్ద ఎత్తున అటవీ భూముల సేకరణ, టైగర్ ఫారెస్ట్ అయిన నల్లమల అడవుల గుండా నిర్మించబడే పథకంగా రూపొందించబడిందన్నారు. ఈ పూర్వ రంగంలో పర్యావరణ అనుమతుల [illegible] వెల్లడించిందన్నారు. వాస్తవిక దృష్టితో పరిశీలిస్తే ఇవన్నీ సంక్లిష్టమైన సమస్యలే అని పేర్కొన్నారు. ఈ అంశాలను మేము గత మీడియా సమావేశంలోనే స్థూలంగా ప్రస్తావించినట్లు గుర్తు చేశారు. ఒడిస్సా, ఛత్తీష్‌ఘడ్ రాష్ట్రాల్లో బిజెపి, ఆంధ్రప్రదేశ్‌లో కూటమి, కేంద్రంలో మోడీ నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉన్నాయి. కావున పోలవరంపైన, వంశధార ట్రిబ్యూనల్ తీర్పుపైన సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్న వ్యాజ్యాలపై చర్చల ద్వారా పరిష్కరించుకోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవ తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. నేడు మళ్లీ ఇంకోసారి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. నదీ జలాల హక్కులపై మన రాష్ట్ర ముఖ్యమంత్రి.. తెలంగాణ నిర్మించుకుంటున్న ప్రాజెక్టులను నేనెప్పుడూ వ్యతిరేకించలేదని, గోదావరిలో 3వేల టీఎంసీలు సముద్రంలో కలిసిపోతున్నాయని, మేము ప్రాజెక్టును నిర్మించుకుంటాం, మీరు కూడా ప్రాజెక్టులు నిర్మించుకోండి అటూ చేసిన వ్యాఖ్యలపై గతంలోనే స్పందించి, సద్విమర్శ చేశామన్నారు. 1980లో గోదావరి ట్రిబ్యూనల్ ఇచ్చిన తీర్పుకు, ఆంధ్రప్రదేశ్ పునర్వవస్తీకరణ చట్టం-2014కు లోబడి మాత్రమే ప్రాజెక్టులను రెండు రాష్ట్రాలు నిర్మించుకోవాలని, అపెక్స్ కౌన్సిల్ ఆమోదం లేకుండా నిర్మిస్తున్న ప్రాజెక్టులను వ్యతిరేకించాలన్న అభిప్రాయాన్ని నాడు చెప్పామని.. నేడు పునరుద్ఘాటిస్తున్నామన్నారు. రాష్ట్ర విభజన తర్వాత రెండు రాష్ట్రాల మధ్య గోదావరి జలాల పంపిణీకి సంబంధించి అస్పష్టత కొనసాగుతోందని, రెండవ అపెక్స్ కౌన్సిల్ సమావేశం మినిట్స్‌లో కూడా రికార్డు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ పూర్వరంగంలో తెలంగాణ వాటా 968 టీఎంసీలంటూ ఓ కాకిలెక్క చెబుతూ వెయ్యి టీఎంసీలు తమకు కేటాయిస్తూ రాత పూర్వకంగా ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.



ఆంధ్రప్రదేశ్ 485 టీఎంసీలకు మించి వాడుకునే హక్కు లేదని జులై 1న తెలంగాణ శాసనసభ్యుల సమావేశంలో రాష్ట్ర జలవనరుల శాఖ ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి సమక్షంలోనే పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేస్తూ వ్యాఖ్యానించడం అత్యంత గర్హనీయం అన్నారు.

కృష్ణా నది జలాలపై మాట్లాడుతూ.. తెలంగాణలో 68శాతం కృష్ణా బేసిన్ ఉన్నదని, 555 టీఎంసీలు తెలంగాణకు కేటాయించాలని రేవంత్‌రెడ్డి డిమాండ్-చేసనట్తున్నారు.

# పేదరికంపై యుద్ధం చేయాలి... చరిత్ర సృష్టించాలి :సిఎం చంద్రబాబునాయుడు

**విజయవాడ. జులై 4,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం



వర్చువల్ సమావేశంలోసిఎం చంద్రబాబు

అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేస్తున్న పీ4 విధానంపై కీలక అడుగులు పడ్డాయి. స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ తొలి జనరల్ బాడీ సమావేశం శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరిగింది. రాష్ట్ర సచివాలయం నుంచి నిర్వహించిన ఈ జనరల్ బాడీ సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజా ప్రతినిధులు, జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. పీ4 పథకం సమర్ధవంతంగా అమలుకు రెండు కమిటీలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్ర స్థాయిలో ఎగ్జిక్యూటీవ్ కమిటీ, అడ్వైజరీ కమిటీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అలాగే జిల్లా, నియోజకవర్గం స్థాయిలో పీ4 ఛాప్టర్లు ఏర్పాటుకు జనరల్ బాడీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఆయా కమిటీల్లో స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ సహా ఇన్చార్జ్ మంత్రులు, ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి అధికారులు సభ్యులుగా ఉంటారు. పీ4 స్ఫూర్తిని చాటేలా రూపొందించిన లోగోను ముఖ్యమంత్రి ఖరారు చేశారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులకు, అధికారులకు చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. "పేదల బతుకుల్లో వెలుగును నింపేలా పీ4 విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. పీ4 స్ఫూర్తిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. పేదలు, ధనికుల మధ్య అంతరాలు తగ్గించేలా పీ4 విధానం అమలు చేస్తున్నాం. గతంలో జన్మభూమి అని పిలుపు ఇస్తే మంచి స్పందన వచ్చింది. ఇప్పుడు పీ4 అంటున్నాం.. మంచి స్పందన వస్తోంది. ఆగస్టు 15వ తేదీ నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను, లక్ష మంది మార్గదర్శులను గుర్తించేలా లక్ష్యంగా పెట్టుకుని పని చేయాలి. ఇక పీ4 బంగారు కుటుంబాలకు చేయూతనిచ్చే మార్గదర్శులు పాత్రపై మరింత క్లారిటీకి రావాలి. బంగారు కుటుంబాలు అన్ని అంశాల్లో సాధికారత సాధించేలా.. వారి కాళ్ల మీద వాళ్లు నిలబడేలా మార్గదర్శులు గైడ్ చేస్తూ ఉండాలి. అవసరమైన సమయంలో సాయంతోపాటు.. నిరంతర మార్గనిర్దేశనం చేసేలా మార్గదర్శులు ఉండాలి. కొందరు మార్గదర్శులు.. ఒక్కసారి ఆర్థిక సాయం చేస్తే సరిపోతుందేమోనని భావిస్తున్నారు. ఇలాంటి వారి సాయాన్ని పీ4 వేదికగా పేదలకు అందించేందుకు ప్రభుత్వం సిద్ధమే. కానీ దత్తత తీసుకున్న పేద కుటుంబాలకు నిరంతరం గైడెన్స్ ఇచ్చే మార్గదర్శులను గుర్తించండి. వివిధ నియోజకవర్గాల పరిధిలో ఉండే ఎన్ఆర్ఐలు.. వివిధ పరిశ్రమలు.. ధనవంతులు ఎవరో గమనించాలి. వివిధ రూపాల్లో పేదలకు సేవలు అందించే వారిని గుర్తించండి. ఇలాంటి వారిని పీ4 వేదిక మీదకు తీసుకురావాలి." అని ముఖ్యమంత్రి చెప్పారు.

# దుర్గమ్మ ఆలయంలో విఐపి దర్శనాలు రద్దు

**ఇంద్రకీలాద్రి, జూలై 4, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయానికి సోలార్ పవర్ పనుల్లో పురోగతి పై ఇఓ వికె శీనా నాయక్ చర్యలు చేపట్టారు. గత జూన్ 25న సోలార్‌ప్లాంట్‌ను సందర్శించి అక్కడ మిగులు విద్యుత్‌కు సంబంధించిన మీటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం నాడు రాష్ట్ర ఏపిసిపి డిసిఎల్ చైర్మన్ , ఎండి పొగాకు పుల్లారెడ్డి దుర్గమ్మవారి ఆలయానికి రాగా ఆయనకు వివరాలు తెలిపారు.

దీంతో ఆయన వెంటనే స్పందించి సోమవారం నెట్‌మీటర్ల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామని ఇఓకు హామీ ఇచ్చారు. చాలాకాలంగా ఈ విషయంలో జరుగుతున్న జాప్యానికి ఇఓ చర్యలతో ఫుల్‌స్టాప్ పడనుంది. దీంతో ఆలయానికి సోలార్ పవర్ ద్వారా ఆదాయం సమకూరే అవకాశముంది. ఈ సందర్భంగా పొగాకు పుల్లారెడ్డి దుర్గమ్మవారిని దర్శించుకున్నారు. ఆయనకు ఇఓ దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు.



సారె అందుకుని అనుగ్రహిస్తున్న దుర్గమ్మ

వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మ వారికి పలువురు భక్తబృందాల వారు పెద్ద ఎత్తున తరలివచ్చి శుక్రవారం ఆషాడం సారెను సమరి ్పంచారు. మేళతాళాలు, డప్పువాయిద్యాల నడుమ పలు ప్రాంతాలకు చెందిన బృందాలు తమ ఇంటి ఆడపడుచుగా భావించి దుర్గమ్మవారికి సారె సమర్పించారు. ఆషాడం సారె సమర్పించిన భక్తుల బృందాలకు దుర్గమ్మవారి దర్శనంఏర్పాటు చేసిన అధికారులు అన్నప్రసాదాలు అందించారు. శుక్రవారం మధ్యాహ్న సమయంలో విఐపి దర్శనాల రద్దు చేశారు. దుర్గమ్మవారిని శుక్రవారం నేషనల్ ట్రైబల్ వెల్ఫేర్ కు చెందిన కేంద్ర అధికారుల బృందం, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం ఎం నాయక్ దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసి శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం లో ఇఓ వికె శీనా నాయక్ పలు ప్రదేశాలను పరిశీలించారు.

భక్తులతో స్వయంగా ముచ్చటించి వారికందుతున్న సౌకర్యాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇఓ పొంగల్‌షెడ్డు, క్లోక్‌రూం, చెప్పులస్టాండ్, తాగునీటి సౌకర్యం పరిశీలించారు. మెరుగుఅయిన సౌకర్యాలపై భక్తులకు అధికారులకు సూచనలు, సలహాలు చేయడానికి వీలుగా ఏర్పాట్లు చేశారు.

# గ్రీవెన్స్‌డేలో అర్జీలు స్వీకరించిన సిఆర్డిఏ అడిషనల్ కమిషనర్

**తుళ్లూరు,జులై 4 ప్రభాతవార్త :** రాజధాని అమరావతిలో రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం తుళ్లూరులోని సిఆర్డిఏ కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించారు. గ్రామకంఠం సమస్యలు, రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు రిజిస్ట్రేషన్ తదితర సమస్యల గురించి పలువురు రాజధాని



ప్రాంతవాసులు తమ అర్జీలను "గ్రీవెన్స్ డే"లో అడిషనల్ కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ ఐఏఎస్ గారికి అందజేశారు. అర్జీదారులు అందజేసిన సమస్యలను ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరిస్తామని అదనపు కమిషనర్ గారు అర్జీదారులకు తెలియజేశారు. ఏపీ సిఆర్డీఏలోని వివిధ విభాగాల అధికారులు గ్రీవెన్స్ డేకు హాజరై అర్జీదారులు తెలియజేసిన ఫిర్యాదులలో అధిక శాతం అక్కడికక్కడే పరిష్కారం చూపారు. తక్కినవి వెంటనే పరిష్కరించాలని నోడల్ అధికారి గారు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. సమస్యలు పరిష్కరించటంలో అలసత్వం వద్దని సూచించారు. ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే గ్రీవెన్స్ డేను రైతులు వినియోగించుకోవాలని ఆమె కోరారు. గ్రీవెన్స్ డేలో 25 ఫిర్యాదులు వచ్చాయని ఆయన తెలిపారు.

గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులు ఇవి:



అమరావతిలో భూమి వ్యవహారాలు = 22,ప్లానింగ్ విభాగం = 1 ,ఎస్టేట్స్ = 1,సామాజిక సంక్షేమం = 1 గ్రీవెన్స్ డేలో గ్రీవెన్స్ రిడ్రెస్సల్ ,నోడల్ అధికారి పి.జయశ్రీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు బి. శ్రీనివాస నాయక్, ఎం.శేషిరెడ్డి, కే.ఎస్.భాగ్యరేఖ, పి. పద్మావతి, ఏ.జి.చిన్ని కృష్ణ, జి. రవీందర్, జి. భీమారావు, సిఆర్డీఏ సర్వే విభాగ అసిస్టెంట్ డైరెక్టర్ జి.పాండురంగ రావు రామకృష్ణన్, సామాజిక సంక్షేమ విభాగ గ్రూప్ డైరెక్టర్ డా. పి.కృష్ణమోహన్, బొర్రా శ్రీనివాసరావు, తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం కోసం పోరాడిన నాయకుడు వంగవీటి : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు క్రైమ్,జూలై 4 ప్రభాతవార్త:** సామాజిక న్యాయం కోసం పోరాడిన నాయకుడు వంగవీటి మోహనరంగా అని



గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు.శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 18వ డివిజన్ ఆర్ అగ్రహారం ఎత్తురోడ్డు సెంటర్‌లోని వంగవీటి మోహనరంగా విగ్రహం వద్ద ఆయన 78వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా వంగవీటి మోహనరంగ విగ్రహానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.వంగవీటి అంటేనే ఒక చరిత్ర అని ఎమ్మెల్యే మాధవి కొనియాడారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉల్లి గోపాల్,మేళం సైదయ్య,కార్పొరేటర్ నిమ్మల వెంకటరమణ,అడపా బాబు,అడపా శ్రీను,యిర్రి వాసు,శానం రమేష్,ముక్తం భాషా,చల్లా బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు

**గుంటూరు తూర్పు, జులై 4 (ప్రభాతవార్త) :** అల్లూరి స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి సదా స్మరణీయమని నగర కమీషనర్ పులి శ్రీనివాసులు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి అన్నారు. శుక్రవారం అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాటం చేసిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు త్యాగం నేటితరం తెలుసుకోవాలన్నారు. గిరిజన ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్షను పెంపొందించి వారితో కలిసి బ్రిటీష్ ప్రభుత్వాన్ని ఎదుర్కొన్న ధీరుడు అల్లూరి అన్నారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు, విభాగాధిపతులు, కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వారాహి విద్య ఉపాసనా విద్య

**గుంటూరు కల్చరల్.జూలై 4 ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికగా వారాహి వైభవం అనే అంశంపై సుందర సత్సంగ్ సభ్యులు,సుందర చైతన్యానంద స్వామి శిష్యులు పూజ్యశ్రీ కె.వి.కోటేశ్వరరావు ప్రవచనాన్ని ప్రారంభిస్తూ సనాతన ధర్మం మహా వాఙ్మయం కలిగిందన్నారు.వారాహిమాత కలికల్మష నాశిని,మంగళదాయని,నరక నివారిణి,వారాహి వ్యి ఉపాసనా విద్యాహానికి,పరానికి,పరమార్ధానికి ఉపయోగపడే విద య పరమ పావనమైన భక్తి,సత్కర్మలతో బ్రహ్మజ్ఞాన స్థితి లభిస్తుంది.వారాహి అమ్మవారిని ఉపాసిస్తే కలికల్మషాలు నశించి తరిస్తారు.ఎవరి రుణమైన తీర్చవచ్చుగాని మన మహారు ల రుణాన్ని తీర్చలేము,మనకు జీవిత పరమార్ధాన్ని తెలియజేసి సంస్కారాలను అందజేసిన వారు మన రుషులు,పంచభూతాలు పరమాత్మా స్వరూపమైనప్పుడు ప్రపంచంలోని ప్రతి వస్తువు పవిత్రమైనదే కదా.మన దృష్టి జ్ఞానమైనప్పుడు ప్రతి దానిలో పరమాత్మ సాక్షాత్కారం లభిస్తుందన్నార.కార్యక్రమాలను తొలుత ఆలయ పాలకమండలి ఉపాధ్యక్షులు లంకా విజయబాబు,ప్రధాన కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు,సహాయ కార్యదర్శి వూటుకూరి నాగేశ్వరరావు,సుందర సత్సంగ్ సభ్యులు మన్నవ రవిప్రసాద్,పి. శివారెడ్డి,ఏకాంబరేశ్వరరావు,బసవేశ్వరరావు,కాట్రగడ్డ శాంతి,వి.లక్ష్మి పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## ప్రభుత్వం రైతాంగానికి న్యాయం చేయాలి

**తెనాలి, జూలై 4 (ప్రభాతవార్త):** అగ్ని బాధిత పసుపు రైతుల పరిహారం కోసం మంత్రి నారా లోకేష్‌ని కలిసిన తరువాత రైతులకు న్యాయం జరగకపోతే ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని పసుపు రైతుల సంఘం ఏకగ్రీవంగా తీర్మానించింది. శుక్రవారం స్థానిక ఆర్టీసి బస్టాండ్ ఎదురుగా గల



ఎస్ డబ్ల్యూ ఎఫ్ కార్యాలయంలో కన్వీనర్ వేములపల్లి వెంకట్రామయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ పసుపు రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ జొన్న శివశంకరరావు మాట్లాడుతూ 2024జనవరి 19న దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాదం కారణంగా షుమారు లక్ష బస్తాలు కాలిపోవడంతో 100కోట్ల రూపాయల ఆస్థి నష్టం జరిగిందని ఆవేదన చెందారు.గత సంవత్సరం అచ్చం నాయుడు సమక్షంలో విజయవాడ మార్కెఫెడ్ ఆఫీసులో క్వింటాల్‌కి రూ.7000లు పరిహారం ఇవ్వాలని నిర్ణయం అమలు కాకపోవడం అన్నారు. తిరిగి జూన్ నెల 12న తేదీన గుంటూరు వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌రావు సమక్షంలో జూన్ నెలాఖరు లోపల రైతులకు స్లిప్పులు అందజేయటం జరుగుతుందని చెప్పిన హామీ కూడా అమలు కాలేదని ఆయన పేర్కొన్నారు. గతవారం రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చేసిన వాగ్దానం చేయాలని కోరుతూ తిరిగి ఆయనను కలసి ఆయన స్పందనను బట్టి రైతాంగం అభిప్రాయం మేరకు నిరాహార దీక్షలు చేయటం గాని లేదా ఓల్డ్ స్టోరేజీ ఆక్రమణకు విడిపోవడం జరుగుతుందని తెలిపారు. వేములపల్లి వెంకట్రామయ్య మాట్లాడుతూ అగ్ని ప్రమాదం జరిగిన ఈ 17నెలలు కాలవ్యవస్థలు ప్రజా ప్రతినిధులు అధికారులు చుట్టూ 13సార్లు రైతాంగం కలవడం జరిగిందని తెలిపారు. ప్రమాదం జరిగినప్పుడు క్వింటాల్ రూ.14000దర వున్నా కానీ కేవలం రూ.7000కి రైతులు ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం బాధ్యత రైతాంగానికి న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మరణం లేని విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు

**గుంటూరు కల్చరల్.జూలై 4,ప్రభాతవార్త :** అల్లూరి సీతారామరాజు మరణం లేని ఓ విప్లవవీరుడని, తెలుగుజాతికి, దేశానికి స్ఫూర్తిప్రధాత అడవిబిడ్డలకు ఆరాధ్యదైవమని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన అల్లూరి సీతారామరాజు జయంతి




కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.లక్ష్మణరావు తదితర ప్రముఖులు నివాళులర్పించారు.స్థానిక నాజ్ సెంటర్‌లోని అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద జరిగిన జయంతి కార్యక్రమానికి అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి అధ్యక్షత వహించారు.ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.లక్ష్మణరావు ప్రసంగిస్తూ భారతస్వాతంత్రోద్యమ చరిత్రలో తెల్లదొరలకు సింహస్వప్నంలా నిలిచిన పోరాట యోధుల్లో అల్లూరి సీతారామరాజు ఒకరన్నారు.యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్ మాట్లాడుతూ నిరుపేదలు,అమాయకులైన తన అనుచరులతో చాలా పరిమిత వనరులతో కేవలం 27ఏళ్ళ వయస్సులోనే బ్రిటీషు సామ్రాజ్యమనే మహాశక్తిని ఢీ కొన్నాడన్నారు.కార్యక్రమంలో విద్యావేత్త ఇ.చంద్రయ్య,విశ్లేషకులు ఆర్.వి.సింగరయ్య, ఎన్.సదాశివం, రాఘవరావు,సుబ్బారావు,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## హత్యా రాజకీయాలకు పొన్నూరులో తావులేదు

**-శవ రాజకీయాలకు ఆద్యులు వైకాపా వాళ్ళే -నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు ఎద్దు సోంబాబు**

**పొన్నూరు, జూలై 4,ప్రభాతవార్త:** యాదృచ్చికంగా ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన దాడికి రాజకీయ రంగు పులిమి శవరాజకీయాలు చేస్తున్న వైకాపా నాయకులు వాస్తవాలు తెలుసుకుంటే మంచిదని నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎద్దు సోంబాబు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాటాడారు. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో మొట్టమొదటి రాజకీయ దాడి జరిగింది మన్నవ గ్రామంలోనేని అన్నారు. టిడిపి నాయకుడు, ఎఎంసి వైస్ ఛైర్మన్, ప్రస్తుత ఎస్సీ కార్పోరేషన్ డైరెక్టర్ బండ్లమూడి బాబూరావుని వైకాపా గూండాలు మూడు బృందాలుగా ఏర్పడి బాధ్యత వహిస్తూ నిందితులగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని పోలీసులకు సరెండ్ చేయడం జరిగిందన్నారు. ఇది టిడిపి చిత్తశుద్దికి నిదర్శనమన్నారు. వ్యవసాయ పనులు ప్రారంభమైన నేపథ్యంలో మెకానిక్ షెడ్ వద్ద ట్రాక్టర్ పనులు చేయించుకుంటున్న మన్నవ నివాసులను అక్కడే ఉన్న వైకాపా నాయకుడు నాగమల్లేశ్వరరావు, అతని అనుచరులు రెచ్చగొట్టే విధంగా దుర్భాషలాడడమే కాకుండా దాడికి ప్రేరేపించేవిధంగా వ్యవహరించడంతోనే యాదృచ్చికంగా ఈ దాడి జరిగిందే కానీ ప్రణాళికాబద్ధంగా కాదన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ఈ దాడిలో సంబంధం లేని వ్యక్తులపై పోలీసులు



పొలం వెళ్ళి వస్తున్న బాబూరావుపై దాడి చేసి హతమార్చేందుకు చూసింది వాస్తవం కాదా..?అని ప్రశ్నించారు. దేవుని దయతో బాబూరావు ప్రాణాలతో బయటపడ్డారన్నారు. అప్పట్లో వైకాపా మారణకాండపై ఫిర్యాదు చేస్తే బాధితులను ముద్దాయిగా చూపి జైలు పాలు చేసిన ఘనత వైకాపా నాయకులదేనన్నారు. అప్పట్లో టిడిపి ఎన్నో ఉద్యమాలు, నిరసనలు తెలిపితే నెలన్నర తర్వాత మొక్కుబడిగా వైకాపా నాయకులకు అరెస్టు చూపారన్నారు. కానీ నిన్నటి దాడికి కేసులు నమోదు చేయడం సరైన విధానం కాదన్నారు.మా నాయకుడు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్‌పై అసత్య నేరారోపణలు చేస్తే సహించేదిలేదన్నారు. సమావేశంలో పొన్నూరు మండల, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు తోటకూర నరేష్, బెనర్జీ, సముద్రాల ఆశీర్వాదం, మధు, తమనం రవి, గుంపుల విజేంద్రరావు, సొపాటి వెంకట్రావు, నిమ్మగడ్డ ధర్మారావు, రాజు, చిల్కా రవి, సుబ్బారావు, సుశీలరావు తదితరులున్నారు.

## సహకార రంగంపై అవగాహన సదస్సు

నరసరావుపేట, జూన్ 4 ప్రభాతవార్త : విద్యార్థి దశ నుండే సహకార వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ రిజిస్ట్రార్ కె.తిరుపతయ్య అన్నారు. 103వ అంతర్జాతీయ సహకార దినోత్సవ కార్యక్రమం నాల్గవ రోజు సందర్భంగా శంకరభారతీపురం జెడ్పీ పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్య క్రమంలో వక్తలు మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి ప్రకటించిన విషయాలను తెలియజేశారు. ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే అవకాశాలు సహకార రంగంలో ఉన్నాయన్నారు. గత ఏడాది ఏపిలో 121 జన ఔషది కేంద్రాలను ప్రారంభించామన్నారు. కోల్డ్ స్టోరేజ్‌లు, గ్యాస్ ఫిల్లింగ్ కేంద్రాలు సైతం ఏర్పాటు అవుతున్నట్లు తెలియజేశారు. రైతులకు సహకార వ్యవస్థ చేసే మేలును వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్ స్వర్ణ చిన్నరామిరెడ్డి, మహిపతి రామాంజనేయులు, డి.రవికుమార్, కంటు శ్రీనివాసరావు, పమ్మి వెంకటరెడ్డి, డాక్టర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంది : చీఫ్‌విఫ్ ఆంజనేయులు

**గుంటూరు తూర్పు, జులై 4 (ప్రభాతవార్త) :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని రాష్ట్ర శాసనసభ చీఫ్‌విఫ్ ఆంజనేయులు తెలపారు. శుక్రవారం జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో జరిగిన ఉమ్మడి గుంటూరు ఇల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జిల్లా ప్రజా పరిషత్ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అధ్యక్షతన జరిగింది. సమావేశంలో శాసనసభ చీఫ్ విఫ్ జి.వి.ఆంజనేయులు, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, నర్సరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయులు, శాసన మండలి సభ్యులు చంద్రగిరి ఏసురత్నం, మర్రి రాజశేఖర్, ఆలపాటి రాజేంద్రప్రసాద్, శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ, దూళిపాళ్ళ నరేంద్ర, జూలకంటి బ్రహ్మారెడ్డి, నక్కా ఆనందబాబు, బాష్యం ప్రవీణ్, జీడీసీఎంఎస్ ఛైర్మన్ మక్కెన మల్లిఖార్జునరావు, డీసీఎంఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు తదితరులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సమావేశంలో జలవనరుల శాఖ, వ్యవసాయం, అనుబంధ శాఖలు, వైద్యారోగ్యశాఖ తదితర ఏజెండా అంవాలపై జరిగిన చర్చ సందర్భంగా రాష్ట్ర శాసనసభ చీఫ్ విఫ్ జి.వి.ఆంజనేయులు మాట్లాడుతూ పంటలకు సాగునీరు అందించే ఎత్తిపోతల పథకాన్ని నిర్వహపై రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్ళి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్నందున నకిలీ విత్తనాలు, నాణ్యత లేని ఎరువులు, పురుగు మందులు అమ్మకాలు లేకుండా వ్యవసాయ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. బహుళార్ధకసార్ధక ప్రాజెక్టు అయిన బసకచర్ల ప్రాజెక్టు నిర్మాణం వలన భూములు కోల్పోతున్న ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మెరుగైన పునరావాస పథకం అందించి వారికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు సంవత్సర కాలంలోనే పెన్షన్ పెంపుదల, సంవత్సరానికి ఉచితంగా మూడు సిలెండర్లు, కుటుంబంలోని పిల్లందరికి తల్లికి వందనం పథకాలను అమలు చేయటం జరుగుతుందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్‌తో కలిపి జులై నెలఖారులో మొదటి విడత రాష్ట్ర ప్రభుత్వ పవాటాను రైతులకు జమ చేయటం జరుగుతుందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్టు కారణంగా మిరప ధరల్లో ఇబ్బందులు ఉన్నాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ప్రధాని దృష్టికి తీసుకువెళ్ళి మిర్చి రైతులకు ఉత్తమ ధర అందించేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. అమరావతి మండలంలో డ్వాక్రా సంఘం నిధుల దుర్వినియోగం పాల్పడిన వారిపై విచారణ



చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. నర్సరావుపేట పార్లమెంట్ సభ్యులు శ్రీకృష్ణ దేవరాయులు మాట్లాడుతూ వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత ఇచ్చి కేంద్ర ప్రభుత్వ పథకాలతో అనుసంధానం చేసి నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎత్తిపోతల పథకాలు సక్రమంగా నిర్వహణకు సంబంధించి ఇరిగేషన్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో చర్చించి తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందించాలన్నారు. భూసార పరీక్షలు సక్రమంగా నిర్వహించేందుకు పీపీపీ విధానంలో మినీ భూసార పరీక్ష కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఏర్పాటుకు మినీ భూసారా పరీక్ష కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా పీఎం కిసాన్ నిధులు రూ.6వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.14,000 మొత్తం రూ.20,000వేలు మూడ విడతల్లో అందించటం జరుగుతుందన్నారు. మొదటి విడత జులై నెలాఖరులో అందిస్తారన్నారు. పల్నాడు జిల్లా పరిధిలో 90చెరవుల ఆధునీకరణకు ఆర్ఆర్ఆర్ స్కీం ఆ్వరా కే ంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో ఆధునీకరణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సహకార శాఖ కమిటీల ద్వారా ఎరువులు, పురుగు మందులు పంపిణీకి చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు తక్కువ పెట్టుబడితో అత్యధిక ఆదాయం అందించే పంటలు సాగు చేసేలా వ్యయసాయశాఖ అధికారులు రైతులకు అవగహన కల్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న వైద్యులు పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఇతర రాష్ట్రాలలో సైతం వైద్య సేవలు ఉచితంగా పొందే వీలున్న ఆయుష్మాన్ భారత్ పథకంపై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరిని ఆయుష్మాన్ భారత్ పథకంలో వైద్యశాల అధికారులు నమోదు చేయాలన్నారు. పెదకూరపాడు మండలంలో గారాపాడు చెరువు పూడ్చివేసి అక్రమించటంపై గారాపాడు పంచాయితీలో నిధుల దుర్వినియోగంపై జిల్లా పంచాయితీ అధికారి విచారణ చేసి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మాట్లాడుతూ కౌలు రైతులందరికీ బ్యాంకులు ద్వారా రుణాలు మంజూరుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నల్లబర్లి పొగాకు కొనుగోలు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డులు నిర్ధేశించిన లక్ష్యాల మేరకు పంపిణీ జరిగేలా వైద్యారోగ్యశాఖ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. శాసన మండలి సభ్యులు ఆలపాటి





రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కౌలు రైతులందరికి బ్యాంకులు పంట రుణాలు అందించాలన్నారు. శాసన మండలి సభ్యులు చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయులు కృషి ఫలితంగా వరికపూడెశెలకు అటవీ అనుమతులు సైతం వచ్చాయని, ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. కల్తీ విత్తనాలు విక్రయాలు అరికట్టేందుకు వ్యవసాయశాఖ అధికారు నిరంతర పర్యవేక్షణతో పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ పంటలకు సాగునీరు అందించే ఎత్తిపోతల పథకాలకు మరమ్మత్తులకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా నిధులు మంజూరు చేస్తే నిర్వహణలో ఇబ్బందులు ఉండవన్నారు. మిరప, పత్తి, పంటలలో గులాబి తెలుగు నివారణకు వ్యవసాయశాఖ చర్యలు తీసుకోవాలన్నారు. వ్యాపారులకు ఉన్న అర్డర్ల మేరకు రైతుల నుంచి పొగాకు కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు మాట్లాడుతూ జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లోని అనాధికార లే అవుట్లపై చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయితీ అధికారికి స్పష్టమైన ఆదేశాలు అందించామన్నారు. మాచర్ల శాసన సభ్యులు బ్రహ్మారెడ్డి, కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్‌లు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా రైతులు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఏపీఎస్ఐడీసీ స్కీంలో పంటలకు సాగునీరు అందించే ఎత్తిపోతల పథకాలు సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో బాపట్ల డిఆర్‌పి గంగాధర్‌గౌడ్, జిల్లా పరిషత్ సీఈవో జ్యోతిబసు, సిపిఓ శేషశ్రీ, జిల్లా ఉపాధి కల్పనాధికారి, దుర్గారబాబు, పీడీ, డీఆర్టీఏ విజయలక్ష్మీ, జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా.శ్రావణ్‌బాబు, ఏడి మైనింగ్ చంద్రశేఖర్, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఉమ్మడి గుంటూరు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా నాయకుడు వంగవీటి రంగా : ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు తూర్పు, జులై 4 (ప్రభాతవార్త) :** వంగవీటి మోహనరంగా ప్రజానయకుడని, ఆయన సేవలను ఎప్పటికీ మరిచిపోలేమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన వంగవీటి రంగా జయంతి వేడుకలకు ఎమ్మెల్యే నసీర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేసిన నాయకుడు రంగా అని కొనియాడారు. యువత రాజకీయాల వైపు అడుగులు వేయడంతో రంగా పోరాటం దారి చూపిందని తెలిపారు. కాపు సామాజికవర్గ అభ్యున్నతి రంగా చేసిన సేవలు చిరస్మరణీయమని చెప్పారు. రాష్ట్ర రాజకీయాల్లో రంగా ప్రస్థానం ఒక గొప్ప అధ్యాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రంగా అభిమానులు పాల్గొన్నారు.



## డ్రైన్లు, రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి : నగర కమిషనర్

**గుంటూరు తూర్పు, జులై 4 (ప్రభాతవార్త) :** నగరపాలక సంస్థ పరిధిలో నూతనంగా నిర్మాణం చేసే డ్రైన్లు, రోడ్ల నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని నగర కమీషనర్ పులి



శ్రీనివాసులు ఆదేశించారు. శుక్రవారం కమీషనర్ బృందావన్ గార్డెన్స్, పండరీపురం, విద్యానగర్, అమరావతి రోడ్డు, తదితర ప్రాంతాల్లో పర్యటించి అభివృద్ధి, పారిశుద్ధ్య పనులను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నగరంలో వార్డ్‌ల వారీగా పలు అభివృద్ధి పనులకు అనుమతులు ఇచ్చామని, వాటిలో ప్రధానంగా డ్రైన్లు, లెవల్స్ ఉండేలా నిర్మాణం సమయంలోనే ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. డ్రైన్ల నిర్మాణం లేకుండా రోడ్ల ప్రతిపాదనలు చేయవద్దని స్పష్టం చేశారు. ప్రతి ప్రాంతంలో సిసి రోడ్లు కాకుండా అక్కడి అవసరాలకు అనుగుణంగా తబిటి, లేదా జిఎస్బీ రోడ్లు నిర్మాణం చేయడంపై దృష్టి సారించారన్నారు. పనులు జరిగే సమయంలోనే థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ ఏజన్సీల ద్వారా నాణ్యత పరీక్షలు చేయించాలని డిఈఈలకు స్పష్టం చేశారు. అనంతరం పారిశుద్ధ్య పనులపై ప్రజారోగ్య అధికారులతో మాట్లాడుతూ ప్రజలు రోడ్ల మీద వ్యర్థాలు వేయకుండా ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో బహుళ అంతస్తు లేదా ఇతర భవనాలు, డ్రైన్లను కవర్ చేస్తూ రోడ్ల మీదకు ర్యాంప్‌లు నిర్మాణం చేయకుండా పట్టణ ప్రణాళిక కార్యదర్శులు, అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పర్యటనలో ఏసిపి రెహ్మాన్, డిఈఈ రమేష్‌బాబు, ఎస్ఎస్ ప్రసాద్, ఇంజనీరింగ్, ప్రజారోగ్య, పట్టణ, ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎంపిలావు ను కలిసిన రామకృష్ణ ఓరియంటల్ హైస్కూల్ కమిటీ సభ్యులు

**నరసరావుపేట, జూన్ 4 ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీరామకృష్ణ ఓరియంటల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల కమిటీ సభ్యులు శుక్రవారం ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలును



మర్యాదపూర్వకంగా కలిశారు. ఉన్నత పాఠశాల డైమండ్ జూబ్లీకి ఆయనను ఆహ్వానించారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఉత్సవాలకు హాజరు కావాలని వారు కోరారు. 1961లో స్థాపించిన పాఠశాలలో చదుకున్న విద్యార్థులు ఎంతో మంది ఉన్నత స్థానాలలో ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బి.సత్యనారాయణసింగ్, వి.వి.అంజనీకుమార్, జూలకంటి సీతా రామాంజనేయులు, ఘట్టా శ్రీనివాసరావు, ఎస్.కె.జిలానీమాలిక్ తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**నరసరావుపేట టౌన్, జూన్ 4 ప్రభాతవార్త :** నరసరావుపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. మండల అధ్యక్షురాలు మూరబోయిన సుబ్బాయమ్మ అధ్యక్షత వహించారు. ఎంపిడివో టి.వి.కృష్ణకుమారి, డిప్యూటీ ఎంపిడివో పి.నాగానంద్, ఐసిడిఎస్, అగ్రికల్చర్ అధికారులతో పాటు మండల కోఆర్డినేటర్ అయ్యప్పరెడ్డి, పంచాయితీ కార్యదర్శులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత మన్నెంవీరుడు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



అదే విధంగా మండలంలో వివిధశాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలను ఈ సందర్భంగా తెలియజేశారు.

## ముగిసిన తిరుమల తిరుపతి దేవస్థానం ధార్మిక కార్యక్రమం


**పెదనందిపాడు జులై 4. (ప్రభాతవార్త)** పెదనందిపాడు సాయి మందిర్ లో గత నాలుగు రోజుల నుండి జరుగుతున్న తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ గుంటూరు జిల్లా శాఖ ధార్మిక కార్యక్రమం శుక్రవారంతో ముగిశాయి. మొదటి రోజు శ్రీమద్రామాయణం. రెండవ రోజు శ్రీ మహాభారతం.



మూడవరోజు శ్రీమద్ భగవద్గీత. నాలుగో రోజు శుక్రవారం కుంకుమ పూజ. వారాహి మాత . దేవిఖడ్గమాలా. లలిత దేవి. త్రిశతి పూజల ను. ఉపన్యాసకురాలు నందిపాటి తులసి. శ్రీ సత్య సాయి భజన మండలి బి. ఎస్. ఆర్ ఆంజనేయులు సహకారంతోనూ. షిరిడి సాయి మందిర్ నిర్వాహకుల సహకారంతోనూ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అరవపల్లి రామసుబ్బారావు ఉదయలక్ష్మి దంపతులు. సురేష్ బాబు. వీరేంద్ర గుప్త. అర్జున్ రావు. ఆంజనేయులు మాస్టర్. ధనలక్ష్మి .పార్వతి .పద్మ .నాగలక్ష్మి. రమాదేవి.వెంకాయమ్మ. విజయలక్ష్మి.పలు భజన సమాజంలవారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నపూర్ణాలయం అన్నదాన నిర్వహణకు 1,50,000 విరాళం అందజేత

**పెదనందిపాడు జులై 4. (ప్రభాతవార్త)** పెదనందిపాడు లోని శ్రీసాయి మందిర్ కు చెందిన అన్నపూర్ణాలయంలో ప్రతి గురువారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమ నిర్వహణకు. పెదనందిపాడుకు చెందిన అరవపల్లి రామ సుబ్బారావు ఉదయలక్ష్మి. లీలా కృష్ణ. జ్యోతి శ్రీలు 50,000 విరాళంగా సాయి మందిర్ నిర్వహణ కమిటీ సభ్యులు. కొల్లా సాంబశివరావు. యలవర్తిపాటిపాపాచారి. కొత్త శేషగిరిరావులకు అందజేశారు. పారిశ్రామికవేత్త ముద్దన రాఘవయ్య నగరాజకుమారి



దంపతులు లక్ష రూపాయలు విరాళంగా సాయి మందిర్ గౌరవాధ్యక్షులు దాసరి శేషగిరిరావు. ఉపాధ్యక్షులు తడవర్తి సురేష్ . ఇంటూరి వెంకటేశ్వర్లుకు అందజేశారు .ఈ సందర్భంగా దాతలను సాయి మందిర్ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

# మళ్లీ టి20 ఛాంపియన్స్ లీగ్

## • టైటిల్ విన్నర్స్ జట్ల మధ్య బిగ్ ఫైట్ • రాయల్ ఛాలెంజర్స్‌కు మరో ఛాన్స్





**న్యూఢిల్లీ:** ఐపిఎల్ సక్సెస్ తరువాత దాదాపు ప్రతి దేశం ఈ లీగ్స్‌ని జరుపుతున్నాయి. ప్రస్తుతం ఇంటర్నేషనల్ లీగ్స్ ఏకంగా 25పైనే ఉన్నాయి. అయితే ఒక్కప్పుడు టి20 ఛాంపియన్స్ లీగ్ ఉండేది. అది కేవలం ఐపిఎల్, బిగ్‌బాష్ లీగ్, ఇంగ్లాండ్ కౌంటీల్లో టాప్ 2 టీమ్స్ అంటే విన్నర్, రన్నర్స్ మాత్రమే ఆడేవి. ఇలా టి20 లీగుల్లో టాప్ 2 టీమ్స్ ఆడేవి. మొదట 2009లో ప్రారంభమైన చాంపియన్స్ లీగ్, 2014 వరకు నడిచింది. అయితే 2015లో టెలివిజన్ రేటింగులు తక్కువగా ఉండటం, స్పాన్సర్‌షిప్ స్ట్రగుల్స్ కారణంగా ఈ లీగ్‌ను రద్దు చేశారు. ఇక ఈ లీగ్‌లో చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ రెండు టైటిళ్లతో అత్యంత విజయవంతమైన జట్లుగాకూడా నిలిచాయి. ఆ తర్వాత ఈలీగ్‌ను నిర్వహించటం ఆపేశారు. చివరగా ఈ లీగ్ 2014లో జరిగింది. అయితే ఇప్పుడు ఇదే లీగ్ మళ్లీ నిర్వహించటానికి ప్లాన్ చేస్తున్నారు. వరల్డ్ క్లబ్ టి20 ఛాంపియన్‌షిప్ పేరిట ఒకలీగ్‌ను 2026 నుంచి నిర్వహించబో తున్నారు. ఇందులో ఐపిఎల్, బిగ్ బాష్ లీగ్, పాకిస్థాన్ సూపర్ లీగ్, ది హండ్రెడ్, ఎస్ఎ టి20 లీగ్స్‌లో ఛాంపియన్స్‌గా నిలిచినజట్లు తలపడతాయి. ఇలా ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాప్ 20 లీగ్స్ నుంచి టైటిల్ విన్నర్ జట్లను తీసుకుంటారు. వారందరూ ఇక్కడ మరోసారి తలపడతారు. ఇంగ్లాండ్ ఇకపై హండ్రెడ్ లీగ్‌లో విన్నర్‌గా నిలిచిన జట్టునే పంపనుంది. అంతకు ముందు ఛాంపియన్స్‌లీగ్ ట్రైంలో టి20 బ్లాస్ట్ టైటిల్ విన్నర్ జట్టునే పంపేవారు. అయితే ఇప్పుడు ఆ జట్లను కాకుండా హండ్రెడ్ లీగ్ టైటిల్ విజేతను పంపనున్నట్లు తెలుస్తోంది. ఈ టోర్నీ ఖాయమైతే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు-పాకిస్థాన్ సూపర్ లీగ్ (పిఎస్ఎల్) విజేత లాహోర్ ఖలందర్స్ తలపడే ఛాన్స్ ఉంటుంది. ఐపిఎల్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టు మొదటిసారిగా ఛాంపియన్స్‌గా అవతరించగా, పిఎస్ఎల్ 2025 విజేతగా లాహోర్ ఖలందర్స్ నిలిచింది. ఈ క్రమంలో ఈ మ్యాచ్ సైతం భారత్ పాకిస్థాన్ లెవెల్‌లో క్రేజ్ సాధించే ఛాన్స్ ఉంది. రాయల్‌ఛాలెంజర్స్ నుంచి విరాట్ కోహ్లి, పెషావర్ నుంచి అజాం బాబర్ మధ్య తగ్గ పోటీ ఖాయం. ఈ మ్యాచ్‌తో టోర్నమెంట్ క్రేజ్, రెవెన్యూ, స్పాన్సర్లు కూడా అమాతం పెరుగుతారు. మొత్తం టోర్నీలోనే అత్యధిక రెవెన్యూ జనరేట్ చేసే మ్యాచ్ ఇదే అవుతుందనడంలో సందేహం లేదు.




## సూపర్ యునైటెడ్ రాపిడ్ బ్లిట్జ్‌లో..
# గుకేష్ సంచలన విజయం
### వరల్డ్ నెంబర్ 1 కార్ల్‌సెన్ ఓటమి

**న్యూఢిల్లీ:** సూపర్ యునైటెడ్ రాపిడ్ బ్లిట్జ్-2025 టోర్నమెంట్‌లో భారత్ గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేష్ ప్రపంచ నెంబర్ 1ను ఓడించి సంచలన విజయం సాధించాడు. రెండు రోజుల రాపిడ్ తర్వాత గుకేష్ వరుసగా ఐదు విజయాలు నమోదు చేసి పోటీలో ముందంజ వేశాడు. ఈ చెస్ టోర్నమెంట్ ఆరో రౌండ్‌లో ప్రపంచ ఛాంపియన్ గుకేష్ తన ప్రత్యర్థి ప్రపంచ నంబర్ 1 మరియు ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్ మాగ్నస్ కార్ల్‌సెన్‌పై ఘన విజయం సాధించాడు. ఈ సంవత్సరం ప్రారంభంలో నార్వే చెస్‌లో క్లాసికల్ విజయం తర్వాత మాగ్నస్‌పై గుకేష్ సాధించిన రెండవ వరుస విజయం ఇది. ఈ విజయం ఆరు రాపిడ్ రౌండ్ల తర్వాత 10 పాయింట్లతో లీడర్‌బోర్డ్‌లో అగ్రస్థానానికి చేరుకుంది. ఈ ఈవెంట్‌లో గుకేష్ వరుసగా ఐదు మ్యాచ్‌ల విజయాల పరంపరను కొనసాగిస్తున్నాడు. రెండవ రోజు త్రీ ఫర్ త్రీ తో సహా, ఇది మూడు చివరి రౌండ్లతో ర్యాపిడ్ సెగ్మెంట్‌ను గెలుచుకునేందుకు తన స్థానాన్ని బలపరుస్తుంది. గుకేష్ తదుపరి చివరి మూడు రాపిడ్ మ్యాచ్‌లలో నెదర్లాండ్స్‌కు చెందిన అనిష్ గిరి, క్రొయేషియాకు చెందిన ఇవాన్ సారిక్, ఆపై అమెరికాకుచెందిన వెస్లీ సోతో తలపడతాడు. లీడర్ బోర్డ్‌లో తన 2 పాయింట్ల ఆధిక్యాన్ని కొనసాగించాలనే లక్ష్యంతో గుకేష్ వ్యూహాత్మకంగా ప్రత్యర్థులను ఇరుకున పెట్టాలని భావిస్తున్నాడు. మరోవైపు ఆర్ ప్రజ్ఞానంద డ్రా ల పరంపర కొనసాగుతోంది. ఆరు రౌండ్లలో ఐదు డ్రాలతో, ఐదవ రౌండ్‌లో మాగ్నస్ కార్ల్‌సెన్‌తో జరిగిన మ్యాచ్‌తో సహా, 5 పాయింట్లతో అతను ఏడవ స్థానంలోనిలిచాడు. అతను ఇంకా ఈటోర్నమెంట్‌లో తన తొలివిజయాన్ని నమోదు చేసుకోలేదు.

## ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో..
# మెక్సికో విజయం
### 1-0 తేడాతో హోండురాస్ ఓటమి

**న్యూఢిల్లీ:** ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో మెక్సికో సూపర్ విజయంసాధించింది. రౌల్ జిమెనెజ్ 50వ నిమిషంలో 16ఏళ్ల గిల్బర్టో మోరా సహాయంతో గోల్‌చేశాడు. దీంతో మెక్సికో శుక్రవారం హోండురాస్‌పై 1-0 తేడాతో విజయం సాధించి 12వ గోల్డ్ కప్ ఫైనల్‌కు చేరుకుంది. రెండవ అర్ధభాగం ప్రారంభంలో అలెక్సిస్‌వేగా బాక్స్ పైభాగంలో మోరాకు పాస్ ఇవ్వడంద్వారా ప్రారంభించిన ఆటతో మెక్సికో విజయం సాధించింది. అతను తన కెరీర్‌లో ఎడ్రిక్ మెంజివర్‌ను ఓడించి తన 42వ అంతర్జాతీయ గోల్‌ను నమోదు చేశాడు. కొన్ని నిమిషాల తర్వాత 17వ ర్యాంక్‌లో ఉన్నమెక్సికో ఆధిక్యాన్ని పెంచుకుంది, ఎడ్సన్ అల్వారెజ్ సెట్‌పీస్‌లో గోల్ కొట్టాడు, కానీ వీడియో రివ్యూలో అతను ఆఫ్‌సైడ్ అని తేలిన తర్వాత అది తిరస్కరించబడింది. గత రెండు ఆటల్లో గోల్ వైపు ఎటువంటి షాట్‌లను ఎదుర్కోకపోవడంతో, మెక్సికన్ గోలీ లూయిస్ మలగాన్ బాక్స్ వెలుపల నుండి డిక్సన్ రామిరెజ్ కొట్టినషాట్‌నుసులభంగా సేవ్‌చేశాడు. ఆట చివరిలో ఎల్ ట్రైస్‌కు రెండు మంచి ఛాన్స్ దక్కాయి.

## వెస్టిండీస్ రెండో టెస్టులో..
# ఆస్ట్రేలియా 286 రన్స్‌కు ఆలౌట్



**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో ప్రారంభమైన రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 286 పరుగులకు ఆలౌట్ అయింది. గ్రెనడాలోని నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగిన రెండో టెస్ట్‌లో మొదటిరోజు ఆస్ట్రేలియన్ టాప్‌ఆర్డర్‌ను వెస్టిండీస్ పేసర్లు చిత్తు చేశారు, కానీ లోయర్ ఆర్డర్ సహకారం పాట్ కమ్మిన్స్ జట్టును 286 పరుగులకు ఆలౌట్ చేయడంలో సహాయపడింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఉన్న ఆస్ట్రేలియా, టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్లు సామ్ కాన్స్టాస్ మరియు ఉస్మాన్ ఖవాజా మొదటి 11 ఓవర్లలో 47 పరుగులు జోడించారు, కానీ వెస్టిండీస్ తిరిగి పుంజుకుని పర్యాటక జట్టును 50/3కి తగ్గించింది. ట్రావిస్ హెడ్ మరియు కామెరాన్ గ్రీన్ కలిసి జట్టును ఎదురుదాడి చేసి 61 బంతుల్లో 43 పరుగులు జోడించారు. అయితే, లంచ్ సమయానికి ట్రావిస్ హెడ్ 37బంతుల్లో 26 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. మొదటి సెషన్‌లో ఆస్ట్రేలియా నాలుగు కంటే ఎక్కువ పరుగుల రేటుతో స్కోరు చేసింది, కానీ నాలుగు వికెట్లు కూడా కోల్పోయింది. ఆస్ట్రేలియా జట్టులో 110 పరుగులకే కోల్పోయిన తర్వాత బ్యూ వెబ్‌స్టర్ మరియు అలెక్స్ కారీ 150 బంతుల్లో 112 పరుగుల కీలకమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ భాగస్వామ్యం కేవలం 150 బంతుల్లోనే 112 పరుగులు చేసింది. జస్టిన్ గ్రీవ్స్ కేవలం 81 బంతుల్లో 10 ఫోర్లు మరియు ఒకే ఒక సిక్సర్‌తో 63 పరుగులు చేశాడు. దీనితర్వాత, పాట్ కమ్మిన్స్ 20బంతుల్లో 17 పరుగులు చేసి వెస్టిండీస్ బౌలర్లను నిరాశపరిచాడు. విండీస్ ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌ను త్వరగా ముగించాలని చూస్తుండగా, మిచెల్ స్టార్క్ ఆరు పరుగులు చేసి నిష్క్రమించాడు. వెబ్‌స్టర్ 115 బంతుల్లో 60 పరుగులు చేసి ఘన విజయం సాధించి దురదృష్టవశాత్తు రనౌట్ అయ్యాడు. నాథన్ లియాన్ మరియు జోష్ హేజిల్‌వుడ్ మధ్య చివరి వికెట్ భాగస్వామ్యం 16 బంతుల్లో 19 పరుగులు జోడించింది, చివరికి ఆస్ట్రేలియా 66.5ఓవర్లలో 286 పరుగులకు ఆలౌట్ అయింది. వెస్టిండీస్ బౌలర్లలో అల్జారి జోసెఫ్ నాలుగు వికెట్లు పడగొట్టాడు.

# వింబుల్డన్ టోర్నీలో పావోలిని ఓటమి



**న్యూఢిల్లీ:** ఇప్పటికే రెండో సీడ్ కోకో గాఫ్, మూడో సెజ్సికా పెగూలా, ఐదో సీడ్ కిన్‌వెన్ జెంగ్, తొమ్మిదో సీడ్ పౌలా బదోసా తొలి రౌండ్‌లోనే నిష్క్రమించగా, తాజాగా వీరి సరసన గత ఏడాది రన్నరప్, నాలుగో సీడ్ జాస్మిన్ పావోలిని చేరింది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో రష్యాకు చెందిన ప్రపంచ 80వ ర్యాంకర్, అన్‌సీడెడ్ కామిలా రఖీమోవా అద్భుత ఆటతో పావోలిని ఆటకట్టించి మూడో రౌండ్‌లోకి దూసుకెళ్లింది. కామిలా రఖిమోవా 4-6, 6-4, 6-4 తేడాతో ప్రపంచ ఐదో ర్యాంకర్, నాలుగో సీడ్ పావోలినిపై సంచలన విజయం సాధించింది. తద్వారా తన కెరీర్‌లో మూడోసారి ఓ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో మూడో రౌండ్‌కు చేరుకుంది. గత ఏడాది ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్లో స్వియాటెక్ చేతిలో వింబుల్డన్ టోర్నీ ఫైనల్లో క్రెజికోవా చేతిలో ఓడిపోయి రన్నరప్‌గా నిలిచిన పావోలిని ఈ ఏడాది మాత్రం ఆవించిన స్థాయిలో రాణించలేకపోయింది. రఖిమోవాతో జరిగిన పోరులో తొలి సెట్‌ను నెగ్గిన పావోలిని ఆ తర్వాత తడబడింది. 2 గంటల 19 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో పావోలిని 40 అనవసర తప్పిదాలు చేసి, 23 విన్నర్స్ కొట్టింది. తన సర్వీస్‌ను మూడుసార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను రెండుసార్లు బ్రేక్ చేసింది. రఖిమోవా 26 విన్నర్స్ కొట్టింది. నెట్ వద్దకు 12 సార్లు దూసుకొచ్చి ఎనిమిదిసార్లు పాయింట్లు గెలిచింది. మరోవైపు డిఫెండింగ్ ఛాంపియన్ చెక్ రిపబ్లిక్‌కు చెందిన క్రెజికోవా మాజీ నంబర్ వన్, జపాన్‌కు చెందిన నయోమి ఒసాకా, ఏడో సీడ్, రష్యాన్యకు చెందిన మిరా అంద్రీవా, ఎనిమిదో సీడ్, పోలెండ్‌కు చెందిన ఇగా స్వియాటెక్, మాజీ ఛాంపియన్, కజకిస్తాన్‌కు చెందిన రిబాకినా, పదో సీడ్, అమెరికాకు చెందిన ఎమ్మా నవారో మూడో రౌండ్‌లోకి అడుగు పెట్టారు.

# యుఎస్ సంస్థ జేన్‌స్ట్రీట్‌పై సెబి మార్కెట్ బ్యాన్!

### రూ.4844 కోట్లకు లెక్కలు చెప్పాలని ఉత్తర్వులు

**ముంబై,జూలై 4:** అమెరికా ట్రేడింగ్ సంస్థ జేన్‌స్ట్రీట్‌ను మార్కెట్లలో పాల్గొనేందుకు సెబి నిషేధం విధించింది. అమెరికా ట్రేడింగ్ సంస్థ అయిన జేన్‌స్ట్రీట్ అత్యాధునిక విశ్లేషణలు తీసుకుని దేశీయ సెక్యూరిటీ మార్కెట్లను తన పరిధిలోకి తీసుకుని మార్కెట్లలో అవకతవకలకు పాల్పడుతున్నట్లు గుర్తించిన సెబి తాత్కాలికంగా నిషేధించాలని ఆదేశాలు జారీచేసింది. చట్టవ్యతిరేకంగా 4844 కోట్ల మేర నిధులు దుర్వినియోగం చేసిందని సెబి ప్రకటించింది. అక్రమంగా సంపాదించినట్లుగా నిర్ధారణ అయిన ఈ సొమ్ముకు ఆధారాలు చూపించేంతవరకూ జేన్‌స్ట్రీట్‌పై నిషేధం కొనసాగుతుందని సెబీ ప్రకటించింది. ఇకపై స్టాక్ మార్కెట్లు కూడా జెఎస్‌గ్రూప్ లావాదేవీలు కార్యకలాపాలను నిశితంగా గమనించాలని ఉత్తర్వులు జారీచేసింది. ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ ఎలాంటి మార్కెట్ లావాదేవీల్లో జెఎస్‌గ్రూప్ పాల్గొనేందుకు వీలులేదని సెబి తన 105 పేజీల ఉత్తర్వుల్లో వెల్లడించింది. సెబి పూర్తికాలపు సభ్యులు అనంత్‌నారాయణ్ ఈ ఉత్తర్వులు జారీచేసారు. జెఎస్‌గ్రూప్ ఆప్షన్స్ విభాగంలో భారీ పొజిషన్లు తీసుకుంటున్నది. తర్వాత స్టాక్ మార్కెట్లను ప్రభావితంచేసేవిధంగా ఈ పొజిషన్లు తీసుకుంటున్నట్లు తేలింది. వారం సూచీ ఆప్షన్, పరిమితి ముగుసునతన్న రోజులను చూసి నగదు, ఫ్యూచర్ మార్కెట్లలో చెప్పుకోదగిన సంఖ్యలో ప్రభావితంచేసేవిధంగా లావాదేవీలున్నట్లు సెబి గుర్తించింది. స్టాక్‌సూచీల స్థాయిలను తారుమారు చేయడం ద్వారా భారీ లాభాలను ఆర్జించినట్లు సెబి తన విచారణ నివేదికలో పేర్కొంది. 12 బ్యాంకు నిఫ్టీ స్టాక్స్‌కొనుగోలు ద్వారా ఈ లావాదేవీలునిర్వహించింది. భారీ కొనుగోళ్లుచేసి ఈ స్టాక్‌పై ప్రభావం చూపించింది. తద్వారా ఇతర ట్రేడర్లు కూడా భారీ కొనుగోళ్లు చేయడంద్వారా లాభాలను ఆర్జించినట్లు తెలుస్తోంది. జేన్‌స్ట్రీట్‌గ్రూప్ నిబంధనలకు విరుద్ధంగా అత్యధికసంఖ్యలో కొనుగోలు ఆర్డర్లు ఇచ్చింది. బ్యాంకు నిఫ్టీ సంబంధిత స్టాక్స్‌లోనగదు, ఫ్యూచర్ సెగ్మెంట్లలో కూడా ఇదేవిధంగా ఆర్డర్లు ఇచ్చినట్లు సెబి తన నివేదికలో వెల్లడించింది. దీనివల్ల స్టాక్‌ధరలు గణనీయంగా పెరిగిపోతాయన్నారు. పిఎఫ్‌యుటిపి నిబంధనలను ఉల్లంఘించి ట్రేడింగ్‌లో అవకతవకలకు పాల్పడిందని సెబి తన నివేదికలోప ఒందుపరిచింది. జనవరి 2023 నుంచి 2025 మార్చి మధ్యకాలంలోజేన్‌స్ట్రీట్ సుమారు 44,358 కోట్లు ఆర్జించింది. స్టాక్ ఫ్యూచర్స్‌లో 7208కోట్లు నష్టపోయింది. 191కోట్లుసూచీ ఫ్యూచర్స్‌లోను నగదు విభాగంలో 288 కోట్లు నష్టపోయి నట్లు తేలింది. మొత్తంగాచూస్తే 36,671 కోట్లు లాభపడిందని, ఇదంతా కూడా తన వద్ద ఉన్న అధునాతన టెక్నాలజీని ఉపయోగించి సూచీలను తన అధీనంలోకి తీసుకోవడం ద్వారా నియమవిరుద్ధంగా లావాదేవీలు సాగించి అనుచిత లబ్ధిని పొందిందని సెబి ప్రస్తావించింది.





## నిధుల సమీకరణలో ఫిన్‌టెక్ స్టార్టప్‌లు టాప్!

**ముంబై, జూలై 4:** భారత్ ఆర్థికరంగంలో ఫిన్‌టెక్ స్టార్టప్ నిధులసమీకరణ ప్రపంచంలోనే మూడోస్థానంలో నిలిచింది. 2025 మొదటి ఆరునెలల్లో అమెరికా, బ్రిటన్‌ల తర్వాత భారత్ ఫిన్‌టెక్ స్టార్టప్‌లు భారీ నిధులు సమీకరించాయి. మొత్తం 889 మిలియన్ డాలర్ల నిధులు సమీకరించినట్లు ట్రాక్షన్ జియో సెమీ యాన్యువల్ ఇండియా ఫిన్‌టెక్ రిపోర్టు ప్రస్తావించింది. అయితే 2024 రెండో అర్ధభాగంలో 1.2 బిలియన్ డాలర్లతో పోలిస్తే 26శాతం క్షీణించింది. గత ఏడాది ఆరునెలల కాలంతో చూసినా ఐదుశాతం తగ్గినట్లు సర్వేలో తేలింది. ఇతర దేశాల్లో కూడా అదే స్థాయిలో నిధుల సమీకరణ ఉండటంతో 2025 మొదటి అర్థభాగంలో భారత్ మూడో స్థానంలో నిలిచింది. 2024 రెండో అర్థభాగంలో 10శాతంపెరిగి 361 మిలియన్ డాలర్లకు చేరింది. అలాగే గత ఏడాది మొదటి అర్థభాగంతో పోలిస్తే 9శాతం పెరుగుదల నమోదు చేసినట్లు ట్రాక్షన్ జియో సర్వేలో తేలింది. సీడ్‌స్టేజ్ పెట్టుబడులపరంగా చూస్తే మందగించాయి. 91.2 మిలియన్ డాలర్లు మాత్రమే ఉన్నట్లు తేలింది. గత ఏడాది అర్థభాగంతోపోలిస్తే 27శాతం మందగించినట్లు తేలింది. ట్రాక్షన్ జియో సహవ్యవస్థాపకులు నేహా సింగ్ మాట్లాడుతూ ఇన్వెస్టర్ల సెంటిమెంట్ మాత్రం బలంగా ఉందని కొత్తకొత్త సృజనాత్మక ఆవిష్కరణలవైపు ఇన్వెస్టర్లు ఫోకస్ పెడుతున్నట్లు తేల్చారు. ఇక విలీనాలు, కొనుగోళ్ల (ఎంఅండ్ఎ) పరంగాచూస్తే మొదటి అర్థసంవత్సరంలో 16 డీల్స్ జరిగాయి. 2025 మొదటి ఆరునెలల్లో గత ఏడాదితోపోలిస్తే 45శాతం పెరిగాయి. కీలక లావాదేవీలు పరంగాచూస్తే గ్రోసంస్థ 150 మిలియన్ డాలర్ల ఫిన్‌డమ్, ఇన్‌క్రెడ్‌మనీ సంస్థలను 35 మిలియన్ డాలర్లతో స్టాకో డీల్ వంటివి ముఖ్యంగా చెప్పుకోవచ్చు. మొదటి అర్థభాగంలో కేవలం ఒకే ఒక్కయూనికార్న్ వచ్చింది. ఇక రెండో అర్ధభాగంలో గత ఏడాది ఒక్క యూనికార్న్ కూడా నిధుల సమీకరణలో అంచనాలను అధిగమించలేకపోయింది.



## ఎన్ఎస్ఇ ఐపిఒ వస్తే దమానీకి రికార్డులే!

**ముంబై, జులై 4:** నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ (ఎన్ఎస్ఈ) పబ్లిక్ ఇష్యూకు వస్తే.. ప్రముఖ మదుపరి, డీమార్ట్ అధినేత రాధా కిషన్ దమానీకి లాభాలపంటే!. ఎందుకంటే ఎన్ఎస్ఈలో దమానీకి 1.58శాతం (3.91 కోట్ల షేర్లు) వాటా ఉంది. 2020 జనవరి మార్చిలో విదేశీ పెట్టుబడిదారు నార్వెస్ట్ వెంచర్ పార్ట్‌నర్స్ నుంచి ఈ వాటాను దమానీ కొనుగోలు చేశారు. ఎన్ఎస్ఈ షేర్ల విలువ ఎం? ఎన్ఎస్ఈ షేరు ఎక్స్ఛేంజీల్లో నమోదు కాలేదు. అయితే అన్‌లిస్టెడ్ షేరు ధర ఒక్కోటి రూ.2,389 పలుకుతోంది. ఫలితంగా దమానీ దగ్గర ఉన్న ఎన్ఎస్ఈ షేర్ల నికర విలువే రూ.9,341 కోట్లు అవుతుంది. కాగా.. ఎంతో కాలంగా ఐపీఓకు వచ్చేందుకు, సెబీ అనుమతుల కోసం ఎన్ఎస్ఈ వేచిచూస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఈ కల నెరవేరుతుందని భావిస్తున్నారు. దమానీ వాటా విక్రయిస్తారా? సాధారణంగా పెద్ద సంస్థలు ఐపీఓ ద్వారా నిధులు సమీకరించేప్పుడు, ఆఫర్ ఫర్ సేల్ కింద ప్రమోటర్లు - ప్రస్తుత వాటాదార్లు కొంత వాటాలు విక్రయించి, ప్రయోజనం పొందుతారు. ఎన్ఎస్ఈ ఐపీఓలో దమానీ తన వాటా షేర్లను విక్రయిస్తారా? లేదంటే కొనసాగిస్తారా? అనే దానిపై స్పష్టత లేదు. విక్రయిస్తే మాత్రం, ఆయన తన పెట్టుబడిపై గణనీయ ప్రతిఫలాన్ని పొందుతారనేది మార్కెట్ వర్గాల విశ్లేషణ. పెద్ద కంపెనీలు ఐపీఓ సమయంలో ద్వారా ప్రమోటర్లు, వృద్ధి చెందిన వాటాదారులు షేర్లు విక్రయిస్తారు.




# భారత్‌లో తొలి యుపిఐ బ్యాంకు

# వాణిజ్యం

**ముంబై, జులై 4:** ఈ రోజుల్లో టెక్నాలజీ పెరిగిపోయింది. ఒకప్పుడు బ్యాంకులకు వెళ్లి పనులు చేసుకునే వారు నేడు ఇంట్లోనే ఉండి అన్ని పనులు చేసుకునే టెక్నాలజీ వచ్చేసింది. ఇక ప్రస్తుతం ఆన్‌లైన్ చెల్లింపుల పద్ధతుల్లో సులభమైన మార్గాలు వచ్చాయి. దేశంలో యూపీఐ వ్యవస్థ ఎంతగానో విస్తరించింది. ప్రతి రోజు కోట్లాది రూపాయలు యూపీఐ లావాదేవీలు జరుగుతున్నాయి. దేశంలో యూపీఐ సేవలు వచ్చిన తర్వాత మరింత సులభం అయిపోయింది. ఇక దేశంలోని ప్రతి ఒక్కరికీ బ్యాంకింగ్ సేవలను అందించాలనే ఉద్దేశంతో స్లైస్ బ్యాంక్ యుపిఐ ఆధారిత క్రెడిట్ కార్డును విడుదల చేసింది. దీని ద్వారా భారతదేశంలో బ్యాంకింగ్ విధానాన్ని మార్చాలని భావిస్తోంది. భారతదేశంలోనే మొట్టమొదటి యూపీఐతో పనిచేసే భౌతిక బ్యాంక్ శాఖను, ఎటిఎంను ప్రారంభించింది. వేగంగా బ్యాంకింగ్ సేవలు అందించడమే లక్ష్యంగా పెట్టుఉంది. స్లైస్ సూపర్ కార్డ్ పేరుతో విడుదల చేసిన ఈ యూపీఐ క్రెడిట్ కార్డు ద్వారా వినియోగదారులు సులభంగా క్రెడిట్ పొందవచ్చు. ఈ కంపెనీ ఇటీవలే ఎన్ఇఎస్ఎఫ్‌బితో విలీనం అయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బ్యాంకింగ్ సేవలను మరింత విస్తరించడంతో పాటు టెక్నాలజీ వినియోగాన్ని పెంచాలని భావిస్తోంది. ఈ స్లైస్ బ్యాంక్ బెంగళూరులోని కోరమంగళలో సరికొత్త యూపీఐ ఆధారిత బ్యాంక్ శాఖను ప్రారంభించింది. ఇది బ్యాంకింగ్ అనుభవాన్ని మరింత సులభతరం చేస్తుంది. వినియోగదారులు ఇప్పుడు డిజిటల్ బ్యాంక్ శాఖకు వెళ్లి, వేగవంతమైన సేవలను పొందవచ్చని స్లైస్ బ్యాంక్ తెలిపింది. ద్వారా డబ్బులు తీసుకోవచ్చు. డిపాజిట్ కూడా చేయవచ్చు. అంతే కాదండోయ్ దీని ద్వారా బ్యాంకు అకౌంట్ ఓపెన్ చేయడం, ఇతర బ్యాంకింగ్ సేవలను కూడా ఈ యూపీఐ ఆధారిత బ్రాంచులో పొందే అవకాశం ఉందని బ్యాంకు తెలిపింది.




# ఈ బ్యాంకుల్లో మినిమమ్ బ్యాలెన్స్ ఛార్జీల్లేవ్!

**న్యూఢిల్లీ, జులై 4:** దేశంలోని కోట్లాది మంది బ్యాంకు ఖాతాదారులకు పలు ప్రభుత్వ రంగ బ్యాంకులు భారీ ఊరట అందించాయి. పొదుపు ఖాతాల్లో కనీస సగటు నిల్వ (మినిమమ్ బ్యాలెన్స్) లేకపోతే విధించే అపరాధ రుసుమును (పెనాల్టీ) రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నాయి. పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ), బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా బ్యాంక్‌తో పాటు తాజాగా ఇండియన్ బ్యాంక్ కూడా ఈ జాబితాలో చేరింది. తమ బ్యాంకు పరిధిలోని అన్ని సేవింగ్స్ ఖాతాలపై మినిమమ్ బ్యాలెన్స్ ఛార్జీలను ఎత్తివేస్తున్నట్లు పంజాబ్ నేషనల్ బ్యాంక్ ప్రకటించింది. ఈ నిర్ణయం జులై 1 నుంచే అమల్లోకి వచ్చిందని, ముఖ్యంగా మహిళలు, రైతులు, అల్పాదాయ వర్గాలకు మద్దతుగా ఈ చర్య తీసుకున్నామని బ్యాంకు ఎండీ, సీఈఓ అశోక్ చంద్ర తెలిపారు. ఇదే బాటలో కెనరా బ్యాంక్ కూడా మే నెలలోనే నిర్ణయం తీసుకోగా, జులై 1 నుంచి ఆ నిబంధనను అమలు చేస్తోంది. మరోవైపు బ్యాంక్ ఆఫ్ బరోడా కూడా తమ ఖాతాదారులకు ఊరట కల్పించింది. ఈ జాబితాలో తాజాగా ఇండియన్ బ్యాంక్ చేరింది. జులై 7వ తేదీ నుంచి అన్ని రకాల పొదుపు ఖాతాలపై ఈ ఛార్జీలను మినహాయిస్తున్నట్లు స్పష్టం చేసింది. దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఇప్పటికే ఈ సౌకర్యాన్ని తన ఖాతాదారులకు అందిస్తోంది. 2020లోనే ఎస్‌బీఐ తమ పొదుపు ఖాతాలపై మినిమమ్ బ్యాలెన్స్ ఛార్జీలను పూర్తిగా రద్దు చేసింది. ఇప్పుడు ఇతర ప్రభుత్వ బ్యాంకులు కూడా అదే మార్గాన్ని అనుసరించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.




## ట్రేడ్ డీల్‌పై ఇన్వెస్టర్ల ఫోకస్.. సూచీలకు స్వల్ప లాభాలే..

**ముంబై, జులై 4:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈ వారాంతాన్ని స్వల్ప లాభాలతో ముగించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు ఉన్నప్పటికీ.. భారత్-అమెరికా ట్రేడ్ డీల్ వార్తలపై దృష్టిపెట్టిన ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. దీంతో ట్రేడింగ్‌లో తీవ్ర ఊగిసలాటకు గురైన సూచీలు చివరకు స్వల్ప లాభాలను దక్కించుకున్నాయి. సెన్సెక్స్ దాదాపు 200 పాయింట్లు పెరగ్గా.. నిఫ్టీ 25,450 మార్క్ దాటింది. ఉదయం 83,306.81 పాయింట్ల వద్ద లాభాలతో ప్రారంభమైన సెన్సెక్స్.. కాసేపటికే ఒత్తిడికి గురైంది. ఒక దశలో 83,015.83 వద్ద ఇంట్రాడే కనిష్ఠానికి పడిపోయిన సూచీ చివర్లో కాస్త కోలుకుంది. మార్కెట్ ముగిసే సమయానికి 193.42 పాయింట్లు లాభపడి 83,432.89 వద్ద స్థిరపడింది. అటు నిఫ్టీ కూడా 25,331.65 25,470.25 మధ్య కదలాడింది. చివరకు 55.70 పాయింట్లు పెరిగి 25,461 వద్ద ముగిసింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 17 పైసలు బలపడి 85.38గా స్థిరపడింది. ఆటో మొబైల్, టెలికాం, లోహ రంగాలు మినహా మిగతా అన్ని రంగాల సూచీలు లాభపడ్డాయి. బ్యాంకింగ్, ఫార్మా, చమురు, ఐటీ, రియల్టీ, మీడియా రంగ సూచీలు 0.4 నుంచి 1 శాతం మేర పెరిగాయి. నిఫ్టీలో బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్, రెడ్డీస్ ల్యాబ్స్, ఐసీఐసీఐ బ్యాంక్, హిందుస్థాన్ యునిలివర్ షేర్లు రాణించగా, ట్రెంట్, టాటా స్టీల్, ఐషర్ మోటార్స్, టెక్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లు స్వల్పంగా పెరిగాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14